




పల్లె ప్రగతికి పట్టణ ప్రజల ఆదరణ

వివరాలు 7లో...

ఈనాడు వరంగల్

రూరల్

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు



నోటీసులు వస్తున్నాయ్!

జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయని వ్యాపారులకు పంపడానికి ఏర్పాట్లు

ఈనాడు, వరంగల్

జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయని వ్యాపారులకు త్వరలో నోటీసులు అందనున్నాయి. ఈ మేరకు వాణిజ్య పన్నుల శాఖ సిద్ధమవుతోంది. వరంగల్, బీట్‌బజార్, రామన్నపేట, ఫోర్ట్‌రోడ్ , నర్సంపేట, జనగామ, మహబూబాబాద్ సర్కిళ్ల పరిధిలో 18000 మంది వరకు వ్యాపారులు ఉన్నారు. గత ఏడాది జులై 1 నుంచి వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమలవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పన్ను చెల్లించే వారు ఎప్పటికప్పుడు రిటర్నులు దాఖలు చేయాలి. కొత్త విధానమైనందున వ్యాపారులకు అవగాహన ఉండదని ప్రభుత్వం రిటర్నులు దాఖలు చేయడానికి గడువులు పెంచుతూ వస్తోంది. ఇప్పటికే ఆరు నెలలు గడుస్తున్నందున ఇక ఎలాంటి అవకాశాలు ఉండవని అధికారులు చెబుతున్నారు.

లెక్క తేలనుంది

మరో మూడు రోజుల్లో వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నోటీసులు పంపడానికి వాణిజ్య పన్నుల శాఖ రంగం సిద్ధం చేసింది. అనంతరం 15 రోజులు గడువు ఇవ్వనుంది. అయినా రిటర్నులు ఫైల్ చేయని వారికి జరిమానా విధిస్తామని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అంటున్నారు. జీఎస్టీ పరిధిలో కొచ్చే వ్యాపారులంతా రిటర్నులు దాఖలు చేస్తే ఉమ్మడి జిల్లాలో అందరి వివరాలు తమ వద్ద నమోదు అవుతాయని చెబుతున్నారు. ఇప్పటి వరకు జీరో దందా చేస్తున్న వారు ఇకపై తప్పించుకునే పరిస్థితి లేదంటున్నారు.

కాసుల కోసం కాలయముళ్లై..!

వివరాలు 13లో..



శివనగర్, న్యూస్‌టుడే

హన్మకొండలోని సెంట్రల్ డ్రగ్స్‌స్టోర్స్‌నుంచి ప్రైవేటు వాహనంలో మందులను తీసుకెళ్తున్న దృశ్యం

ఎప్పుడొస్తాయో?

వరంగల్ ఉమ్మడి జిల్లాలో..

- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: 69
- ఆరోగ్య ఉప కేంద్రాలు: 590
- సామాజిక ఆరోగ్య కేంద్రాలు: 10
- ఏరియా ఆసుపత్రులు: 4
- 24 గంటల దవాఖానాలు: 36

రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఎంఐడీసీ) హన్మకొండలోని సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ నుంచి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు మందులను సరఫరా చేస్తోంది. ఇందుకు ఒకే వాహనాన్ని ఉపయోగిస్తోంది. అన్ని ప్రాంతాలకు ఇదే పెద్ద దిక్కు కావడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మారుమూల ప్రాంతాలకు సకాలంలో వెళ్లడం లేదు. ఫలితంగా రోగులు అవస్థలు పడుతున్నారు. చేసేదిలేక ఫార్మసిస్టులు ప్రైవేటు వాహనాలపై ఆధారపడుతున్నారు.

- ఆసుపత్రులకు ఆలస్యంగా మందుల సరఫరా
- ఉమ్మడి జిల్లాకు ఒకే వాహనం
- ఇబ్బందులు పడుతున్న రోగులు

విధానం మారినా...: 2015 ఆగస్టు 29న ప్రభుత్వం తపాలా మెయిల్ సర్వీసు ద్వారా కేంద్ర ఔషధ గిడ్డంగి నుంచి సర్కారీ వైద్యశాలలకు మందుల సరఫరా చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇందుకోసం తపాలా శాఖతో ఒప్పందం కుదుర్చుకొంది. దీని ప్రకారం వైద్యాధికారి, ఫార్మసిస్టు ఆన్‌లైన్ ద్వారా తమకు కావాల్సిన మందులను అంతర్జాలంలో ఇండెంట్ పెడితే ఆయా ఆసుపత్రుల బడ్జెట్ నిల్వను బట్టి తపాలా మెయిల్ సర్వీసు వాహనంలో పంపిస్తున్నారు. ఇందులో సర్జికల్, క్లాత్ మెటీరియల్‌నూ సరఫరా చేస్తున్నారు. వాహనాల కొరత ఉండడంతో ఒకే రూట్‌లో ఉన్న దవాఖానాలకు ఒకేసారి పంపించే విధానం అమలు చేస్తున్నారు. దీనివల్ల చాలా సమస్యలు వస్తున్నాయి.

ఆ ప్రాంతాల్లో ఇబ్బందులు..: జయశంకర్ జిల్లాలోని ఏటూరునాగారం, చుంచుపల్లి, మంగపేట , కాటారం, ములుగు, **మిగతా 2లో...**

వాహనాల సంఖ్యను పెంచాలి..

ఈ కష్టాలను అధిగమించాలంటే ప్రస్తుతం ఉన్న ఒక వాహనానికి అదనంగా మరిన్ని ఏర్పాటు చేస్తే కొంత వరకు అవస్థలు తప్పుతాయని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంటున్నారు. ఇటీవల మరమ్మతుల కారణంగా వారం రోజుల పాటు వాహనం అందుబాటులో లేక మందుల సరఫరా నిలిచిపోయినట్లు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రత్యామ్నాయం ఉంటే సరఫరాలో ఆటంకాలు ఉండేవి కావని వివరిస్తున్నారు.

ముగ్గురు కలెక్టర్ల బదిలీ

యాదాద్రి భువనగిరి, ఖమ్మం, మంచిర్యాల పాలనాధికారులకు పూర్తి అదనపు బాధ్యతలు

వెళ్తున్నారు...



ప్రీతీమీన, మహబూబాబాద్ జిల్లా



మురళి, జయశంకర్ జిల్లా



శ్రీదేవసేన, జనగామ జిల్లా

వస్తున్నారు..



లోకేశ్



కర్ణన్



అనితా రామచంద్రన్

ఈనాడు, వరంగల్

జనగామ, జయశంకర్, మహబూబాబాద్ జిల్లాల పాలనాధికారులు శ్రీ దేవసేన, మురళి, ప్రీతిమీన మంగళవారం బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీ దేవసేనను పెద్దపల్లి పాలనాధికారిగా, మురళిని రాష్ట్ర పురావస్తు సంచాలకుడిగా, ప్రీతి మీనను ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంచాలకురాలిగా నియమించింది. యాదాద్రి భువనగిరి పాలనాధికారి అనితా రామచంద్రన్‌కు జనగామ, ఖమ్మం కలెక్టర్ లోకేశ్‌కుమార్‌కు మహబూబాబాద్, మంచిర్యాల పాలనాధికారి కర్ణన్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. తాజా బదిలీల్లో రూరల్ జిల్లాకు పాలనాధికారిని నియమించకపోవడం గమనార్హం.

అందుకేనా బదిలీ?

వివరాలు 2లో..

మేడారం మహాజాతరకు ముందు!

వివరాలు 2లో..



రూ. 8.68 కోట్ల మద్యం తాగేశారు!

కొత్త సంవత్సరం వేళ జోరుగా విక్రయాలు

ఈనాడు, నర్సంపేట

వరంగల్ అర్బన్, రూరల్ జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలు ధూం ధాంగా జరిగాయి.. మద్యం బాబులు తెగ తాగేశారు..సాధారణంగా రాత్రి 11 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేస్తారు. నయా సాల్‌ను పురస్కరించుకొని డిసెంబరు 31న రాత్రి ఒంటి గంట వరకు అమ్మకాలు జరపడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఫలితంగా విక్రయాలు బాగా పెరిగాయి. గతేడాది ఇదే రోజు రూ.7.88 కోట్ల వ్యాపారం జరిగింది. ఈసారి రూ. 8. 68 కోట్ల విలువ చేసే మద్యాన్ని అమ్మారని ఎక్సైజ్ అధికారులు చెప్పారు. ఎక్కువగా బీర్లను కొనుగోలు చేశారన్నారు.

మేడారం మహాజాతరకు ముందు!

● మురళి బదిలీపై సర్వత్రా ఆశ్చర్యం ● గిరిజన ప్రాంతాల్లో కలియ తిరిగిన కలెక్టర్

ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి: జయశంకర్ జిల్లా పాలనాధికారి ఆకునూరి మురళి బదిలీ కావడంపై ఆశ్యర్యం వ్యక్తమవుతోంది. 2016 ఆక్టోబరు 11న ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. తన దైనశైలిలో పాలనను కొనసాగించారు. ఈ నెలాఖరు నుంచి మేడారం మహాజాతర జరగనుంది. పనులపై ఆరు నెలల నుంచి సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లపై శ్రద్ధ తీసుకుంటున్నారు. మంగళవారం మేడారంలో జిల్లాస్థాయి అధికారులతో సమీక్షను నిర్వహించి పనులను వేగిరం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలిచ్చారు. ఆ తర్వాత కొన్ని గంటలకే బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వినూత్న ఆలోచనలతో ముందుకు..

వినూత్న ఆలోచనతో జిల్లాను ప్రగతి పథంలో నడిపించడంలో కృషిచేశారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా రెండుపడక గదుల ఇళ్ల నిర్మాణాలు ప్రగతి పథంలో నడిచాయి. ఇళ్ల నిర్మాణాల కోసం గుత్తేదారులు ముందుకు రాకున్నా లబ్ధిదారులతో కమిటీలను నియమించి పూర్తిచేసేవిధంగా కృషి చేశారు. ఇలా 1500 ఇళ్లకంటే ఎక్కువగానే కట్టించారు. మరో 4500 ఇళ్లను ఇదే తరహాలో నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నారు. పది ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్పొరేట్‌స్థాయి వసతులు కల్పించారు.

గిరిజన గ్రామాల్లో..

జిల్లాలో ఎక్కువగా గిరిజనులు ఉండటంతో వారిని వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. పలెమెల, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్, ఏటూరునాగారం, తదితర మారుమూల ప్రాంతాల్లో కాలినడకన , సైకిల్‌పై వెళ్లి కలియతిరిగారు. స్థానికంగా బస చేశారు. కష్ట సుఖాలను తెలుసుకున్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలనకు ప్రత్యేకంగా 80 గ్రామాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పన, ఇతర పథకాల అమలుకు కృషి చేస్తున్నారు.

అందుకేనా బదిలీ?

ఈనాడు, వరంగల్

జనగామ, జయశంకర్, మహబూబాబాద్... జిల్లాల కలెక్టర్ల బదిలీ వెనకాల వారి వివాదాలే కారణమమై ఉంటాయనే చర్చ తెరపైకి వస్తోంది. వీటిని సాధారణ బదిలీలుగా కాకుండా, పలు రాజకీయ సమీకరణాల్లో భాగంగా జరిపిన స్థాన చలనాలుగా విశ్లేషిస్తున్నారు. ఈ ముగ్గురు పలు వివాదాల్లో చిక్కుకున్నారు. జయశంకర్ పాలనాధికారి ఆకునూరి మురళి గతంలో ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడుతూ... అడవి పంది మాంసం కాయకష్టం చేసే వారు తినాలంటూ, బ్రాహ్మణిజంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఎంపీడీవోపై వేటు వేయడం, ఉద్యోగుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత రావడంతో సస్పెన్షన్‌ను ఎత్తి వేయడం చర్చనీయాంశమైంది.

ఎమ్మెల్యేలతో వివాదం

జనగామ కలెక్టర్ దేవసేనకు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి బతుకమ్మ కుంట విషయంలో వివాదం చెలరేగింది. ముత్తిరెడ్డి కుంటను ఆక్రమించారని ఆమె ఆధారాలతో సహా వెల్లడించి బహిరంగంగా మీడియాతో మాట్లాడడం సంచలనం కలిగించింది. ఆక్రమణ నిజమేనని ప్రభుత్వమూ అంగీకరించింది. ఈ నేపథ్యంలో ప్రాధాన్యం లేని చోట పోస్టింగు ఇస్తే ప్రజల్లోకి మరోలా సంకేతాలు పోతాయని మళ్లీ పాలనాధికారిగానే బదిలీచేసినట్టు అంతా భావిస్తున్నారు. ఇక మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతిమీనకు స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ మధ్య వివాదం తారస్థాయికి చేరింది. హరితహారం కార్యక్రమంలో శంకర్‌నాయక్ తనపై అసభ్యకరంగా ప్రవర్తించారని ఆమె ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేయడం తీవ్ర సంచలనంగా మారింది. ఈ విషయంలో కొందరు ప్రజాప్రతినిధులు కలగజేసుకొని వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. అయినా ఆమె శంకర్‌నాయక్‌పై ఫిర్యాదు చేయడం సబబు కాదనే భావనను కొందరు ప్రజాప్రతినిధులు వెలిబుచ్చారు. చాలా రోజులుగా జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తారనే ఊహాగానాలు వినిపించాయి. ఎట్టకేలకు అవి ఇప్పుడు నిజమయ్యాయి.

రూరల్ మతలబేంటి?

వరంగల్ రూరల్ జిల్లాకు తాజా బదిలీల్లో పాలనాధికారిని నియమించకపోవడం వెనకాల మతలబేంటో అంతుపట్టకుండా ఉంది. ఇటీవల వరంగల్ రూరల్ జిల్లాను అర్బన్‌లో విలీనం చేస్తారనే చర్చ కొనసాగుతోంది. కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌ను ఆసిఫాబాద్‌కు బదిలీచేస్తూ అర్బన్ కలెక్టర్‌కు రూరల్ బాధ్యతలు అప్పగించడం, తాజాగా కొత్త కలెక్టర్‌ను కేటాయించకపోవడం దీనికి ఆజ్యం పోస్తోంది. మరో వారంలో పలువురు అధికారులకు కన్‌ఫర్డ్ ఐఏఎస్‌లుగా పదోన్నతులు కల్పించి వారిలో ఒకరిని రూరల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తారనేది సమాచారం.

ఎప్పుడొస్తాయో?

(మొదటిపేజీ తరువాయి)

వెంకటాపురం, గోవిందరావుపేట, తాడ్వాయిలోని ఆరోగ్య కేంద్రాల్లో రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అందుకు తగ్గట్టుగా మందులు అవసరమవుతాయి. వాటిని పంపించాలంటే ఆ రూట్‌లో మందులు అడిగిన ఆసుపత్రులుండాలని షరతు పెట్టడం వల్ల తీవ్ర కొరత నెలకొంటోంది. ఇదే పరిస్థితి జనగామ, మహబూబాబాద్ , వరంగల్ రూరల్ జిల్లాలలోనూ నెలకొంది. అత్యవసరమైతే వైద్యాధికారులు ప్రైవేటు వాహనాల్లో తెప్పించుకుంటున్నారు. ఒకసారి ఏటూరునాగారం నుంచి వరంగల్‌కు వచ్చి మందులు తీసుకెళ్లడానికి ప్రైవేటు వాహనదారులకు రూ.3 వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు. నెలలో మూడుసార్లు వస్తే సుమారు రూ.10 వేల వరకు వెచ్చిస్తున్నారు.

ప్రైవేటు వాహనాల్లో మందులు తెచ్చుకుంటున్నాం

– సమ్మలు, ఫార్మసిస్టు, ములుగు ఏరియా ఆసుపత్రి

తపాలా మెయిల్ సర్వీసు ద్వారా మందుల సరఫరాతో ఇబ్బందులు వస్తున్నాయి. మాకు కావాల్సిన అత్యవసర మందులు సకాలంలో రావడం లేదు. ప్రైవేటు వాహనాల్లో తెచ్చుకుంటున్నాం. ఇందు కోసం ప్రతిసారి రూ.3 వేలు ఖర్చుచేయాల్సి వస్తోంది.

ఒకటే ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి

– వెంకటస్వామి, సెంట్రల్ స్టోర్ ఫార్మసిస్టు

అన్ని ఆసుపత్రులకు ఒకే వాహనం ద్వారా మందుల సరఫరా చేయడం వల్ల కొంత వరకు ఇబ్బందులు వస్తున్నాయి. మరిన్ని ఏర్పాటు చేస్తే మంచిది. మాకూ అవస్థలు తగ్గుతాయి.

పత్తి రైతు ఆత్మహత్య

నల్లబెల్లి, న్యూస్‌టుడే: వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేటకు చెందిన పల్నాటి నారాయణ(38) అనే పత్తి రైతు పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. నారాయణ తనకున్న రెండెకరాల చేలో పత్తి పంట, ఎకరం పొలంలో వరి పంట సాగు చేశాడు. గులాబీ రంగు పురుగు సోకి పత్తి పంట పూర్తి స్థాయిలో దెబ్బతింది. వరిలో ఆశించిన దిగుబడి రాలేదు. గతంలోని అప్పు, వడ్డీలు కలుపుకుని రూ.4 లక్షల వరకు చేరింది. ఈ ఏడాదీ పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో మంగళవారం గ్రామ సమీపంలో ఉన్న బోడు(గుట్ట) వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి కూతురు శ్వేత, కుమారుడు సుమంత్ ఉన్నారు.

14మంది ఉపాధి సిబ్బందిపై వేటు


మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నిర్లక్ష్యం చేస్తున్న 14మంది సిబ్బందిపై సస్పెండ్ చేసినట్లు డీఆర్డీవో వైవీ గణేశ్ తెలిపారు. ఉపాధి సిబ్బందికి పెండింగ్ బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేశారని, కూలీల ఆధార్ సీడింగ్ సరిగా చేయలేదని పేర్కొన్నారు. నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు, పది మంది క్షేత్రసహాయకులను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

మార్కెట్ ధరలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెట్‌లో మంగళవారం వివిధ సరకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు (క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. ధాన్యం 1001: 1550-1350, మక్కలు: 1238-1028, పల్లికాయ: 4790-4300, కందులు: 4016-4016, పెసర్లు: 4890-4890, మినుములు: 4221-4221, అలుచందలు నల్లవి: 4949-4949, పత్తి: 5030-4650, మిర్చి తేజ: 8400-5000, తాలు: 3000-1500.

చిన్నారి వైద్యానికి కేటీఆర్ చేయూత

పర్వతగిరి, న్యూస్‌టుడే: తీవ్ర అస్వస్థతో జన్మించిన చిన్నారి వైద్య పరీక్షలకు సహకారం అందజేస్తామని రాష్ట్రమంత్రి కేటీఆర్ బాధిత కుటుంబానికి మంగళవారం అభయమిచ్చారు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన రాజు(రమేశ్)- ఇల్లందల స్రవంతి దంపతులు. రాజు కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆరు రోజుల క్రితం స్రవంతి వరంగల్ సీకేఎం ఆసుపత్రిలో బాబుకు జన్మనిచ్చింది. చిన్నారి తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. తన స్తోమతకు మించి ఇప్పటికే సుమారుగా రూ.1.50 లక్షలు ఖర్చు చేశారు. చివరికి హన్మకొండలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లిగా, బాబుకు పచ్చ కామెర్లు సోకినట్లు, పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు తెలిపారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో రాజు యాజమాని వినాయకరావు బాబు పరిస్థితులు, ఇప్పటికే వైద్య చికిత్సకు చేసిన ఖర్చు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు ట్వీట్టర్‌లో సందేశం పంపారు. ఆ సందేశాన్ని అందుకున్న కేటీఆర్ వెంటనే స్పందించారు. తప్పక సహాయం అందజేస్తామని, తక్షణమే తమ కార్యాలయంలో సంప్రదించాలని తిరిగి సందేశం పంపారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' రాజుతో మాట్లాడగా ఈ విషయాన్ని ధ్రువీకరించారు.



మంత్రి కేటీఆర్ పంపిన సందేశం

ప్రశాంత్ పాటిల్‌కు ఆత్మీయ వీడ్కోలు


రూరల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : వరంగల్ గ్రామీణ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించి కుమ్రభీం అసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు మంగళవారం వరంగల్ అర్బన్ జిల్లా నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ పాటిల్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో సుమారుగా మూడేళ్లపాటు పని చేశానని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంయుక్త కలెక్టర్‌గా, కొత్త జిల్లాలు ఏర్పడ్డ తర్వాత గ్రామీణ జిల్లా కలెక్టర్‌గా పని చేశానన్నారు. వరంగల్ జిల్లాలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలు కోసం అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. గ్రామీణ జిల్లా ఇన్‌ఛార్జి, అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో బదిలీ కావడం సహజమే కానీ ప్రశాంత్‌పాటిల్ తనకు మంచి స్నేహితుడని చెప్పారు. తాను అర్బన్ కలెక్టర్‌గా వచ్చిన కొత్తలో జిల్లా గురించి ఏ సమాచారం కావాలన్నా అడిగి తెలుసుకున్నానని వివరించారు. ఉద్యోగ సంఘాల ఐకాస ఛైర్మన్ పరిటాల సుబ్బారావు, రూరల్ జిల్లా సంయుక్త కలెక్టర్ హరిత, డీఆర్వో హరిసింగ్, ఆర్డీవో మహేందర్‌జీ, అర్బన్ డీఆర్ఓ శోభ, వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు, జడ్పీ సీఈవో విజయ్‌గోపాల్, రూరల్ జిల్లా శిక్షణ కలెక్టర్ సంతోష్, తదితర శాఖల ఉన్నతాధికారులు మాట్లాడారు. ప్రశాంతతకు, ఓపికకు మారు పేరు ప్రశాంత్ జీవన్ పాటిల్ అని కొనియాడారు. ఆయనతో కలిసి పని చేయడం గొప్ప అనుభూతిని మిగిల్చిందన్నారు. అనంతరం పలు ఉద్యోగ, రెవెన్యూ సంఘాల నేతలు, ఉన్నతాధికారులు ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను గజమాలలతో పాటు శాలువాలు కప్పి జ్ఞాపికలు బహూకరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పలువురు ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.



ప్రశాంత్‌జీవన్ పాటిల్‌ను సన్మానిస్తున్న దృశ్యం



పాల్గొన్న అధికారులు



వేతన వెతలు

- జీవితాన్ని నెట్టుకొస్తున్న ఒప్పంద అధ్యాపకులు
- ఈ ఏడాదైనా ఎదురు చూపులకు తెరపడేనా?

– న్యూస్‌టుడే– విద్యారణ్యపురి

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల్లో భారీగా ఖాళీగా ఉన్న అధ్యాపక ఉద్యోగాల భర్తీకి మోక్షం లభించకపోవడంతో విద్యా బోధనకు ఒప్పంద, తాత్కాలిక, అతిథి అధ్యాపకుల సేవలు అనివార్యమవుతున్నాయి. ఈ కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకుల కంటే వీరే అధికంగా ఉన్నారు. ఇందులో ఒప్పంద అధ్యాపకుల సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా బోధనా విధులు నిర్వహిస్తున్న వీరిపై ప్రభుత్వం కరుణ చూపడంలేదు. కనీసం వేతనాలనైనా క్రమం తప్పకుండా చెల్లించకపోవడంతో ప్రతి నెల వాటి కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. కొత్త సంవత్సరంలోనైనా తమ వెతలు తీరుతాయని వారు ఆశిస్తున్నారు. వీరి వేతనాలపై "న్యూస్‌టుడే" అందిస్తున్న ప్రత్యేక కథనం.

ఏటా అంతే..

వీరికి వేతనాలు ఆకర్షణీయంగానే ఉన్నా చెల్లింపులో మాత్రం శ్రద్ధ చూపడం లేదు. విద్యాసంవత్సరంలో కేవలం 10 నెలలు మాత్రమే చెల్లిస్తున్నారు. వీరిని జూన్‌లో విధుల్లో తీసుకొని మార్చిలో ఉద్యోగాల నుంచి తొలగిస్తారు. తిరిగి కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే మళ్లీ నియమిస్తారు. దీంతో ప్రారంభంలో మూడు నెలలు వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారు. ప్రతి ఏటా ఇదే విధానాన్ని అమలు చేయడంతో వేతనాల కోసం ఎదురుచూడడం తప్పడంలేదు. గత నాలుగేళ్ల నుంచి వీరి సర్వీస్‌లను క్రమబద్ధీకరిస్తామని హామీలు ఇస్తున్నా ఇప్పటి వరకు అవి ఆచరణ రూపం దాల్చలేదు. క్రమబద్ధీకరణ మాట ఎలా ఉన్నా కనీసం వేతనాలను సకాలంలో క్రమం తప్పకుండా చెల్లించాల్సిన ఆవశ్యకత ఉందని అధ్యాపక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధ్యాపకుల వివరాలు..

కళాశాలలు	సంఖ్య	రెగ్యులర్	ఒప్పంద	తాత్కాలిక
ప్రభుత్వ జూనియర్	4	120	302	-
కేయూ పీజీ	16	178	204	190
ప్రభుత్వ డిగ్రీ	13	200	62	-

ఇలా చేస్తే మేలు..


- 10 నెలలకు బదులుగా 12 నెలలకు వేతనాలను చెల్లించాలి.
- దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుమేరకు సమానపనికి సమాన వేతనాల చెల్లింపు విధానాన్ని అమలు చేయాలి.
- క్రమం తప్పకుండా ప్రతి నెల వేతనాలను చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రాంభంలోనే బడ్జెట్‌ను విడుదల చేయాలి.
- రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను కేటాయించాలి. వాటిని సకాలంలో విడుదల చేయాలి.
- విశ్వవిద్యాలయంలో విద్యాసంవత్సరం ప్రారంభంలోనే డీసీలను నిర్వహించి నియామక ఉత్తర్వులు ఇవ్వాలి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాల్సిన ఆవశ్యకత ఉందని అధ్యాపకవర్గాలు, అధ్యాపక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఇందుకు కొత్త సంవత్సరం నాంది కావాలని కాంక్షిస్తున్నాయి.

నాలుగు నెలలుగా...

2017-2018 విద్యాసంవత్సరం కోసం వీరిని కళాశాలల్లో చేర్చుకున్న సంబంధిత అధికారులు వేతనాల చెల్లింపులో మాత్రం వారిపై దయచూపడంలేదు. విద్యాసేవలను ఉపయోగించుకుంటున్న అధికారులు ప్రభుత్వంతో చర్చించి వేతనాలను సకాలంలో అందేలా చూడడంపైన దృష్టిపెట్టడడంలేదని అధ్యాపకులు వాపోతున్నారు. ఈ సంవత్సరం ముగింపు దశకు వస్తున్నా ఇప్పటి వరకు జూనియర్ కళాశాలల్లో జూన్ నుంచి ఆగస్టు వరకు మాత్రమే చెల్లించారు. అంటే వీరికి 4 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక డిగ్రీ కళాశాలల్లోని వారికి సెప్టెంబరు వరకు చెల్లించగా, మరో మూడు నెలల వేతనాలను చెల్లించాల్సి ఉంది. ఇక కేయూ విషయానికి వస్తే తాత్కాలిక అధ్యాపకులకు విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు వేతనాలు చెల్లించలేదు. ఒకటి రెండు విభాగాల్లో మాత్రమే రెగ్యులర్ చెల్లిస్తున్నారు. కొత్తగూడెం ఇంజినీరింగ్ కళాశాల వారికి 6 నెలల నుంచి వేతనాలు అందడంలేదు. మిగతా కళాశాలల్లో కూడా విద్యాసంవత్సరం మొదలైనా నాలుగు నెలల వరకు వేతనాలు ఇవ్వడంలేదు. తాత్కాలిక అధ్యాపకులకు ప్రతి ఏటా డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశాలు నిర్వహించిన తరువాతనే నియామక ఉత్తర్వులు ఇస్తారు. ఈ ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం బిల్లులు పెట్టుకోవల్సి వస్తుంది.

మొదటి రోజు 12.93 మి.యూ వినియోగం

24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా తీరిది



వడ్డేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాలో భాగంగా మొదటి రోజు వరంగల్ సర్కిల్‌లో 12.93 మిలియన్ యూనిట్లు వినియోగం నమోదైంది. గతేడాది నవంబరు 6 నుంచి 20 తేదీలలో ప్రయోగాత్మకంగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేయగా సగటున 10 నుంచి 12 మి.యూ నమోదైంది. దీంతో లోడ్ ఎంతవరకు పెరుగుతుందో అధికారులు అంచనాలు రూపొందించుకొని అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టారు. తాజాగా ప్రభుత్వ ఆదేశానుసారం డిసెంబరు అర్ధరాత్రి నుంచి నిరంతర కరెంటను అందిస్తున్నారు.

అర్ధరాత్రి 12 గంటలకు నమోదు..: ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 671 ఫీడర్ల పరిధిలో ప్రతి రోజు ఎంత విద్యుత్తు వినియోగమైందో అర్ధరాత్రి 12 గంటలకు రికార్డు అవుతుంది. 2017 జనవరి 1న రైతులకు తొమ్మిది గంటలు కరెంటు సరఫరా చేసినప్పుడు 9.45 మి.యూ వాడకం కాగా 2018 జనవరి 1న 12.93 మి.యూ విద్యుత్ వాడకం నమోదైంది. గత ఏడాదితో పోల్చితే సుమారు 25 శాతం కంటే అధికంగా విద్యుత్తు వాడకం నమోదైంది. రబీ సీజన్‌లో పనులు ముమ్మరం కావడంతోపాటు ఎండ తీవ్రత పెరిగితే విద్యుత్తు వాడకం 16 మి.యూ వరకు నమోదయ్యే అవకాశాలున్నట్లు ఉన్నతాధికారులు అంచనాలు వేస్తున్నారు. కరెంటు వాడకం పెరిగినప్పటికీ అందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయడానికి అధికారులు ముందస్తు ఏర్పాట్లు తీసుకుంటున్నారు. త్వరలో నెల్లికుదురులో 133 కేవీ సబ్‌స్టేషన్ అందుబాటులో రానుంది. దీంతోపాటు ఎలకుర్తి నుంచి మరికొన్ని విద్యుత్ ఫీడర్ల లోడ్‌ను వేరు చేయనున్నారు. దీంతో విద్యుత్ వినియోగం ఎంత పెరిగినా సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థుల ఆందోళన

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రథమ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ కేయూ క్యాంపస్‌లో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కేయూ పరిపాలనా భవనంలో బైఠాయించారు. పరీక్షలను వాయిదా వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నేతలు మొగిలి వెంకటరెడ్డి, సూత్రపు అనిల్ ప్రసంగిస్తూ.. కేయూ పీజీ కోర్సుల్లో కనీసం 50 శాతం సిలబస్ కూడా పూర్తి కాలేదని అన్నారు. కొన్ని కళాశాలల్లో అంతర్గత పరీక్షలు జరగలేదని చెప్పారు. అధికారులు ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని ఈనెల 5వ తేదీ నుంచి జరిగే పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పరీక్షలను బహిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.పురుషోత్తం, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య టి.రవీందర్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.మహేందర్‌రెడ్డిలు విద్యార్థులతో చర్చించారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ అధ్యక్ష కార్యదర్శులు సంపత్, ఉపేందర్, నేతలు సౌజన్య, రంజిత్, సాయి, కృష్ణమూర్తి, పీజీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



వీసీ కార్యాలయంలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

పీజీ పరీక్షలు వాయిదా

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం పీజీ, పీజీ డిప్లొమా ప్రథమ సెమిస్టర్ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈనెల 5వ తేదీ నుంచి జరగాల్సిన ఈ పరీక్షలను విద్యార్థుల కోరిక మేరకు ఈనెల 17 నుంచి నిర్వహిస్తారు. ఈ పరీక్షలు జరిగే తేదీలను కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.మహేందర్‌రెడ్డి, అదనపు అధికారి ఆచార్య వి.రామచంద్రంలో మంగళవారం సాయంత్రం వెల్లడించారు. ఈనెల 17, 19, 22, 24, 27, 29 తేదీల్లో పరీక్షలు ఉంటాయని వివరించారు. కేయూ పరిధిలోని పీజీ కళాశాలల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు వివరించారు.

సుబ్రహ్మణ్యశర్మకు మొదటిసారి ఐసెట్ బాధ్యతలు

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏలలో 2018 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష (ఐసెట్-2018) కన్వీనర్‌గా కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్రం సీనియర్ ఆచార్యులు ఎం.సుబ్రహ్మణ్య శర్మ నియామకమయ్యారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి వారు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఇప్పటి వరకు కేయూ వాణిజ్యశాస్త్రం శాఖాధిపతిగా, పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్‌గా బాధ్యతలను నిర్వహించారు. ఐసెట్ నిర్వహణ బాధ్యతలను కేయూకు ఆరోసారి అప్పగించారు.



ఆచార్య సుబ్రహ్మణ్యశర్మ

పరకాల

ఆసుపత్రి సమాచారం

పరకాల, న్యూస్‌టుడే: పరకాల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ ఉంటుంది. డ్యూటీ డాక్టర్‌గా గౌతమ్ వ్యవహరించనున్నారు. అందుబాటులో ఉండే మిగిలిన డాక్టర్లు: ఎ.రాజేందర్‌రెడ్డి,(పిల్లల డాక్టర్), రాధిక, అన్నపూర్ణ, సంధ్య, ఆశాదేవి(స్త్రీల వైద్య నిపుణులు), కె.జగన్నాథరావు(దంత వైద్య నిపుణులు), పీపీ యూనిట్ డాక్టర్లు: బి.ప్రభుదాస్, ఎల్.గోపి, అనూష, ధీరజ్(మత్తు డాక్టర్లు), ప్రసన్నకుమార్(పిల్లల వైద్య నిపుణులు) ఉంటారు.

గ్యాస్ సరఫరా

పరకాల, న్యూస్‌టుడే: పరకాల పట్టణంలోని ఆర్‌ఆర్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం 12 గ్రామాల్లో గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయనున్నారు. ఈ నెల 1వ తేదీలోపు బుకింగ్ చేసుకున్న గ్రామాల వినియోగదారులకు చేరవేస్తామని ఏజెన్సీ సూపర్‌వైజర్ తెలిపారు.

తెరపై ఈనాడు

పరకాల, న్యూస్‌టుడే: కాకతీయ: **2 కంట్రీస్**

జయ డీలక్స్: **MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్**

మొక్కజొన్నపైనే రైతుల ఆశలు

న్యూస్‌టుడే, గీసుకొండ

గీసుకొండ మండలంలో రైతులు రబీ సీజన్‌లో మొక్కజొన్న సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. మునుపెన్నడు లేని విధంగా ఈ ఏడాది రైతులు పత్తి పంటలో తీవ్రంగా నష్టాలపాలయ్యారు. పత్తి పంట చివరి దశలో గులాబీ రంగు పురుగు ఉద్ధృతితోపాటు అధిక వర్షాలు కురవడంతో దిగుబడులు సగానికి సగం పడిపోయాయి. దీంతో రైతులు పత్తి చేలను పీకి రబీలో మొక్కజొన్న పంటలను వేస్తున్నారు. రబీలో రైతులు మొక్కజొన్నతోపాటు వేరుసెనగ, సెనగ, కూరగాయల పంటలను సాగు చేస్తుంటారు. గీసుకొండ మండలంలో రబీ మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 1200 హెక్టార్లుకాగా ఇప్పటికే రైతులు 1500 హెక్టార్లు సాగు చేసినట్లు మండల వ్యవసాయ విస్తరణాధికారి స్రవంతి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మరో 500 హెక్టార్ల వరకు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు సుమారుగా రూ. 1300 ధర పలుకుతుండడంతో రైతులు రబీ మొక్కజొన్న వైపు దృష్టి పెట్టారు. రబీలో ఎకరం మొక్కజొన్న సాగు చేస్తే సుమారుగా 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఎకరం మొక్కజొన్నకు సుమారుగా రూ. 15 నుంచి 17 వేల వరకు పెట్టుబడి అవుతుంది. ఎకరం మొక్కజొన్న సాగు చేస్తే సుమారు రూ. 40 వేలు వస్తాయని రైతులు అంచనా వేస్తున్నారు. పెట్టుబడిపోను రూ. 20 వేలు మిగులుతాయని రైతులు భావిస్తున్నారు. మొక్కజొన్న పంటకు రెండేళ్లుగా వైరస్ సోకి దిగుబడి బాగా తగ్గిపోతోందని రైతులు చెప్పారు. వైరస్ సోకకుంటే మిగతా పంటల కంటే మొక్కజొన్న ఆశాజనకంగానే ఉంటుందని వారు తెలిపారు.

రబీలో 80 శాతం సాగు

సాధారణంగా ఈ ప్రాంత రైతులు రబీ సీజన్‌లో మొక్కజొన్నతోపాటు వేరుసెనగ, సెనగ, కూరగాయల పంటలైన టమాటా, బెండకాయ, దొండకాయ, దోస, కీరదోస, పుచ్చ, కర్బూజ సాగు చేస్తుంటారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులు 80 శాతం మొక్కజొన్న పంట వేయగా మిగతా 20 శాతం ఇతర పంటలు సాగు చేస్తున్నారు. నెల రోజుల క్రితం వేసిన మొక్కజొన్న చేలు ప్రస్తుతం ఏపుగా పెరిగాయి.



గీసుకొండ మండలం మనుగొండలో ఏపుగా పెరుగుతున్న రబీ మొక్కజొన్న

నాలుగు ఎకరాల్లో సాగు చేశా

దాడు అనిల్, గీసుకొండ



గతేడాది నాలుగు ఎకరాల్లో పత్తి పంట వేయగా దారుణంగా దెబ్బతిన్నాం. గులాబీ రంగు పురుగుతోపాటు వర్షాల వల్ల పంటల దిగుబడి బాగా తగ్గిపోయింది. ఎకరానికి సుమారుగా 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశిస్తే నాలుగు క్వింటాళ్ల దిగుబడి కూడా చేతికి రాలేదు. ఎకరానికి సుమారుగా రూ. 15వేలపైనే నష్టపోయాం. పత్తి చేలను పీకి రబీలో 15 రోజుల క్రితం మొక్కజొన్న వేశాం. ఖరీఫ్ పత్తి ముంచినా రబీ మొక్కజొన్న ఆదుకుంటుందని నమ్మకంతో ఉన్నాం.

జనవరి మొదటి వారం వరకు సాగు చేయవచ్చు

స్రవంతి, వ్యవసాయ విస్తరణాధికారి

రబీ సీజన్‌లో మొక్కజొన్న పంట సాగుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. సాధారణ విస్తీర్ణం కంటే ఈ సారి రెండితల సాగవుతోంది. పత్తి పంటలో తీవ్రంగా నష్టాలు రావడంతోపాటు మొక్కజొన్నలకు మార్కెట్‌లో మంచి ధర పలుకుతుండడతో రైతులు రబీలో అత్యధికంగా మొక్కజొన్న సాగు చేస్తున్నారు. జనవరి మొదటి వారం వరకు మొక్కజొన్నలను రైతులు సాగు చేసుకోవచ్చు. ఇంకా ఆలస్యం అయితే పంట చివరలో వడగళ్ల వానలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పుడు మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు 90 రోజుల పంటలను సాగు చేస్తేనే మంచిది.

మద్యం అక్రమ అమ్మకాలపై దాడులు

పరకాల, న్యూస్‌టుడే: శాయంపేట మండలం మైలారం గ్రామంలో అక్రమ మద్యం అమ్మకం కేంద్రాలపై మంగళవారం దాడులు చేసినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ కె.జగన్నాథరావు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన నూనె సదానందం, దూదిపాల సదాశివారెడ్డి ఇళ్లల్లో కొంతమేర మద్యాని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పులిగిల్ల గ్రామానికి చెందిన పాత ముద్దాయిలు వింజపురి రాజమౌళి, అల్లె ఉప్పలమ్మను ముందస్తుగా అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. పలు గ్రామాల్లో గుడుంబా తయారీ, అమ్మకాలపై కౌన్సెలింగ్ నిర్వహించామని, వాటి అమ్మకాలకు పాల్పడితే పీడీ యాక్టు ప్రవేశపెడతామని హెచ్చరించినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై టి.రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

12 కిలోల ఎండు గంజాయి పట్టివేత

దామెర(శాయంపేట), న్యూస్‌టుడే: అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన ఎండు గంజాయిని పట్టుకుని భార్యాభర్తలపై మంగళవారం కేసునమోదు చేసినట్లు దామెర ఎస్సై మోహన్‌బాబు తెలిపారు. ఆయన కథనం ప్రకారం... దామెర మండలం పసరగొండకు చెందిన గజ్జి ప్రకాశం తనకున్న భూమిలో అంతరపంటగా గంజాయిని సాగు చేశాడు. గంజాయిని శుద్ధి చేసి అమ్మడానికి ఇంట్లో భద్రపర్చగా ఆత్మకూరు ఎస్సై రాజ్యలక్ష్మికి సమాచారం వచ్చింది. సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దామెర తహసీల్దార్ సరిత ముందు పంచనామా నిర్వహించి కేసును అప్పగించినట్లు తెలిపారు. 12 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని భర్త ప్రకాశం, భార్య జయలపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

ఆత్మకూరు(శాయంపేట), న్యూస్‌టుడే: పురుగుల మందు తాగిన ఓ వివాహిత ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందినట్లు ఎస్సై రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె కథనం ప్రకారం... ఆత్మకూరుకు చెందిన మాదం రమ(35) భర్తతో గొడవ పడి.. పుట్టింటికి వచ్చింది గత నెల 20న ఇంటి వద్ద పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతురాలి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు భర్త రవిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం గొలుసు దుకాణ నిర్వాహకుడి అరెస్టు

పరకాల, న్యూస్‌టుడే: చర్లపల్లిలో అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహించిన కేసులో శీలం మల్లయ్యను మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. పది రోజుల కిందట చేసిన దాడిలో రూ.2,500 విలువైన మద్యం పట్టుబడిందన్నారు. ఆ కేసులో పరారీలో ఉన్న మల్లయ్యను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన చెప్పారు.

వాగ్దేవిలో జాతీయ స్థాయి సదస్సు

బొల్లికుంట (సంగెం), న్యూస్‌టుడే: బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ విద్యా సంస్థల్లో ఐఈఈఈ, కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో విద్యార్థి సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ హైదరాబాద్ విభాగం ఛైర్మన్ పి. బాలప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'డిమిస్టిఫైయింగ్ ఏఐ, బ్లాక్‌చైన్' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, పరిశోధనలు, నైపుణ్యాల అభివృద్ధి తదితర విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సంస్థ జాతీయ ఛైర్మన్ కె.మోహన్ రాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



పరకాలలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

పరకాల, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ప్రకటించడాన్ని పురస్కరించుకుని మంగళవారం పరకాలలో ఆ శాఖ ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సబ్‌స్టేషన్ వద్ద టీఆర్‌వీకేఎస్ హెచ్-58 యనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏడీఈ జగదీశ్వర్, యూనియన్ అధ్యక్షుడు ఎ. హరిప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా ఇవ్వడానికి ఉద్యోగులు చేసిన శ్రమను సీఎం గుర్తించారన్నారు. అందుకే ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చారంటూ ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకంచేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవికుమార్, ఏఏవో రమేశ్, ఫోర్‌మెన్ వి.పాపయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ కె.లింగయ్య, ఉద్యోగులు రాధాకృష్ణ, యాదగిరి, రాజిరెడ్డి, రమేశ్, రాజబోస్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



పరకాల అమరధామం వద్ద క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పరకాల, న్యూస్‌టుడే: పరకాల అమరధామం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు 2018 క్యాలెండర్లను ఆవిష్కరించారు. యూనియన్ మండల అధ్యక్షుడు పలీత శ్రీహరి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ, విద్యారంగం సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందు వరసలో ఉంటుందన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఏకీకృత సర్వీసును త్వరగా అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మోడెం రాజేంద్రబాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.తిరుపతిరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు లింగమూర్తి, నాయకులు రవికిషన్, రాజేందర్, కుమారస్వామి, లక్ష్మణ్, సంతోశం పాల్గొన్నారు.

మొగిలిచెర్ల(గీసుకొండ), న్యూస్‌టుడే: గీసుకొండ మండలం రెండో డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో మంగళవారం కెత్తె వీరేందర్ ఆధ్వర్యంలో వివేకభేరి అనే క్యాలెండర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ సుమాదేవి ఆవిష్కరించారు. క్యాలెండర్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఆడెపు శ్రీధర్, మాజీ సర్పంచి దొంగల రమేష్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆడెపు రమేష్, వికలాంగుల పరకాల డివిజన్ అధ్యక్షుడు ముక్కెర సతీష్, పూర్ణచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న భక్తులు

గీసుకొండ, న్యూస్‌టుడే: గీసుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం భక్తులు గుట్టపైకి ఎక్కి దేవున్ని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ధ్వజారోహణం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పూజారులు నరసింహాచార్యులు, వేదాంతం మురళీకృష్ణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వటుకుల చంద్రారెడ్డి, కోశాధికారి కోట ప్రమోద్, కోల ప్రవీణ్ భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను సమకూర్చారు.

వార్షికోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

కమలాపూర్, న్యూస్‌టుడే: కమలాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లి మున్నూరుకాపు సంఘం అయిదో వార్షికోత్సవానికి పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డిని ఆ సంఘ నాయకులు మంగళవారం ఆహ్వానించారు. ఈనెల 8న నిర్వహించనున్న మున్నూరు కాపు సంఘం 5వ వార్షికోత్సవ సభకు హాజరు కావాలని కోరినట్లు సంఘ అధ్యక్షుడు మందోటి మహేందర్, నాయకులు రాజు, రాంబాబు, విజేందర్, రాజు, వేణు తెలిపారు.

కార్మిక సంఘం అధ్యక్షుడిగా నవీన్‌రాజ్



పరకాల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల కార్మిక సంఘం పరకాల మండల అధ్యక్షుడిగా వరికోల్‌కు చెందిన దొగ్గెల నవీన్‌రాజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పి.మొగిలి మంగళవారం పరకాలలో ప్రకటించారు. అధ్యక్షుడిగా నవీన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లె సూరమ్మ, కోశాధికారి తాళ్లపెల్లి ప్రశాంత్, సలహాదారుడిగా బోళ్ల సాంబయ్య ఎన్నికయ్యారు.

మహిళ ఆత్మహత్య

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: కుటుంబ భారం భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ చల్లా రాజు కథనం ప్రకారం.. చిట్యాల మండలానికి చెందిన శ్రీరాం వనిత(33)తో మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన పైడికి 11 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. ఇద్దరు కుమారులు. కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏడాదిగా పనులు దొరక్కపోవడంతో ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. కుటుంబాన్ని పోషించలేక వనిత సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరకాల

6న పరకాల మండల సభ

పరకాల, న్యూస్‌టుడే: పరకాల మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఆ సభకు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తీగరాజుపల్లి(సంగెం), న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన ఇటుకాల భీమ్‌రావు ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. బాధితుడి కుటుంబ సభ్యులను తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు గన్నోజు శ్రీనివాస్ మంగళవారం కలిసి పరామర్శించారు. భీమ్‌రావు మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు. వారివెంట తెదేపా మండల అధ్యక్షుడు కోడూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అచ్చ నాగరాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో ముందడుగు వేయాలి

పరకాల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతలో ముందడుగువేయాలని నగర పంచాయతీ ఛైర్మన్ ఎం.రాజభద్రయ్య పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పరకాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. 'స్వచ్ఛతలో మనం ఒక అడుగు ముందుకు' అనే నినాదంతో ఈ ర్యాలీని చేపట్టామన్నారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆరోగ్య ప్రపంచానికి నాంది పలకాలని, స్వచ్ఛతలో ముందడుగు వేద్దాం, అనారోగ్యాలను పారదోలుదాం అనే నినాదాలతో విద్యార్థులు, నగర పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది ప్రధాన రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జోనా, కౌన్సిలర్లు పి.జయమ్మ, మడికొండ సంపత్‌కుమార్, సీహెచ్.దేవేందర్, జూనియర్ అసిస్టెంట్లు వెంకట్‌రెడ్డి, లక్ష్మి, మెప్మా సిబ్బంది రమాదేవి, ప్రేమలత, ఉమ, జయప్రద, రుక్మిణి, జవాన్లు సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఛైర్మన్ రాజభద్రయ్య

ఈ పాస్ యంత్రాలతోనే ఎరువులు విక్రయించాలి

ఊకల్‌హవేలీ(గీసుకొండ, న్యూస్‌టుడే): ఈ పాస్ యంత్రాల సహాయంతోనే ఇక నుంచి రైతులకు ఎరువులు విక్రయించాలని గీసుకొండ మండల వ్యవసాయాధికారి ఎస్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గీసుకొండ, ఊకల్, కొమ్మాల రైతు సేవాసహకార సంఘం కార్యాలయాల్లో మంగళవారం ఈ పాస్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఇక నుంచి రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్‌కార్డుతో రావాలని ఈ పాస్ యంత్రంలో వేలి ముద్రలు వేసిన తరువాతనే ఎరువులు విక్రయాలుంటాయన్నారు. ఎవరైనా ఈ పాస్ యంత్రాలతో ఎరువులు అమ్మకుంటే వారి దుకాణాలను సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ, ఊకల్ రైతు సేవాసహకార సంఘం ఛైర్మన్‌లు కోల రమేష్, కక్కెర్ల శ్రీనివాస్, ఎఈవోలు విజయ్, అబిద్‌హుస్సైన్, కిరణ్, సొసైటీ సిబ్బంది కోల ప్రదీప్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు డ్రమ్ముల ఏర్పాటు



పోలీసులు ఏర్పాటుచేసిన డ్రమ్ములివే

పరకాల, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా మంగళవారం పరకాల పోలీసులు కామారెడ్డిపల్లి శివారులో ట్రాఫిక్ డ్రమ్ములను ఏర్పాటుచేశారు. గ్రామ శివారులో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. జాతీయ రహదారి కావడంతో ప్రస్తుతం ఆ రోడ్డులో ఇసుక లారీలేగాక ఇతర వాహనాలు భారీగా వెళ్తున్నాయి. పట్టణ శివారులోని చలివాగు వద్ద కూడా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో డ్రమ్ములకు రంగులు వేసి గో స్లో, పరకాల పోలీసు అంటూ రేడియం స్టిక్కర్లతో రాశారు. తొలి విడతగా మంగళవారం కామారెడ్డిపల్లి శివారులో వీటిని ఏర్పాటుచేయగా ఏసీపీ సుధీంద్ర, సీఐ నర్సింహులు, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. మరో విడతలో పరకాల చలివాగు వద్ద, రోడ్డు ప్రమాదాలకు అవకాశం కలిగిన ఇతర ప్రదేశాల్లో డ్రమ్ములను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

కొనసాగుతున్న కొత్త సంవత్సర వేడుకలు

పరకాల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మంగళవారం కూడా కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. పరకాల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేకును కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ రాజభద్రయ్య, ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ సభ్యురాలు కల్పనాదేవి, కౌన్సిలర్ జయమ్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.సంజీవయ్య, పలువురు డాక్టర్లు, ఆసుపత్రి ఉద్యోగులు, సిబ్బంది, తెరాస నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మరో కార్యక్రమంలో ఎంపీపీ ఎన్.సులోచన కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకును కోశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కల్పనాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోఆర్‌డీ కృపాకర్, ఈజీఎస్ ఏపీవో సునీత, కార్యాలయ సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో..

గీసుకొండ, న్యూస్‌టుడే: గీసుకొండలోని మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ ముంత కళావతి కేక్ కోసి పంపిణీ చేశారు. ఎంపీడీవో వి సాయిచరణ్ మాట్లాడుతూ గతేడాది వరంగల్ గ్రామీణ జిల్లాలో గీసుకొండ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో దూసుకెళ్లిందన్నారు. ఎలుకుర్తిహవేలీలోని స్వామిశరణం అయ్యప్ప మహిళా సంఘం, కోనాయమాకుల గ్రామాలు జాతీయ ఉత్తమ గ్రామాలుగా ఎంపికై మండలానికి ఎంతో పేరు తెచ్చాయన్నారు. రాబోయే సంవత్సరంలో కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కామని భాస్కర్, ఈవోపీఆర్‌డీ బి రవీందరెడ్డి, ఐకేపీ ఎపీఎం సురేష్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో మోహన్‌రావు, సాక్షరభారత్ మండల సమన్వయకర్త వేల్పుల సురేష్, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, తెరాస మండల నాయకుడు ముంత రాజయ్య, పలువురు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి'

తీగరాజుపల్లి(సంగెం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి పోరాడాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం తీగరాజుపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశానికి అన్నంపెట్టే రైతును విస్మరిస్తున్నాయని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగాలను భర్తీ చేయకుండా తాత్సారం చేస్తున్నాయని అన్నారు. వెంటనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న గీసుకొండలో నిర్వహించనున్న ఏఐఎఫ్‌డీవై వరంగల్ రూరల్ జిల్లా ప్రథమ మహా సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీవై మండల కార్యదర్శి వి.దయాకర్, రామారావు, మల్లేష్, ఈశ్వర్, వెంకటేశ్వర్లు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌కు పంచాయతీ పన్నులకు లింక్

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఆసరా పింఛన్‌లకు ఇంటి, నల్లా పన్నులకు లింక్ పెడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం వసూళ్లు చేపట్టారు. గత రెండు రోజులుగా శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో డిసెంబరులో ఇవ్వాల్సిన ఆసరా పింఛన్లు ఇస్తున్నారు. పన్నులు పేరుకుపోవడంతో సిబ్బంది పింఛన్‌దారుల నుంచి వసూళ్లు మొదలు పెట్టారు. పోస్టాఫీసుకు చెందిన సిబ్బంది.. పింఛన్ ఇవ్వగానే పక్కనే కూర్చున్న పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ ఇంటి, నల్లా పన్నుల బిల్లులకు సంబంధించి రశీదులు చేతులో పెడుతున్నారు. దీంతో పింఛన్‌దారులు ఇదేక్కడి న్యాయమంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేయాల్సిన సిబ్బంది పింఛన్‌ల నుంచి కోత విధించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కార్యదర్శి మధుసూదన్‌ను వివరణ కోరగా.. పన్నులు పేరుకుపోవడంతో పింఛన్‌దారులను అడిగి రూ.200 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నామన్నారు

నేడు స్పీకర్ రాక

రేగొండ, న్యూస్‌టుడే: రేగొండ మండలానికి బుధవారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి వస్తున్నట్లు తెరాస మండల అధ్యక్షులు మోడెం ఉమేశ్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ప్రమాద బాధితుడు జగదీశ్వర్ కుటుంబ సభ్యులకు రూ.1.25లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన తన నివాసంలో అందజేశారు. గట్ల జగదీశ్వర్ వారం రోజుల క్రితం ములుగు మండలం పత్తిపల్లి క్రాస్ వద్ద ప్రమాదానికి గురయ్యాడు. కుడికాలు, చెయ్యి, విరగడంతోపాటు తలకు తీవ్రగాయమై మెదడులో రక్తం గడ్డ కట్టింది. హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితుడి కుటుంబాన్ని నాలుగు రోజుల్లో రూ.నాలుగు లక్షలు చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచి కందగట్ల నరహరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి వెంటనే ఆసుపత్రి యాజమాన్యానికి ఫోన్ చేసి బాధితుడికి వైద్య సేవలు కొనసాగించాలని కోరారు. రెండు రోజుల్లోనే రూ.1,25,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులు అందించారు. ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, బాధితుడి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఉండీల మల్లికార్జున్, ఆగపాటి రాజ్ కుమార్, గుంగుల వేణు, ఆగపాటి రాజు, మధుకర్, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధికి అధికారుల పరిశీలన



ఎల్గూర్ చెరువును చిత్రీకరిస్తున్న అధికారులు

ఎల్గూర్ రంగంపేట(సంగెం), న్యూస్‌టుడే: మిషన్ కాకతీయ నాలుగో విడుతలో భాగంగా ఎల్గూర్ రంగంపేట చెరువు అభివృద్ధి పనులను చేపట్టేందుకు నీటి పారుదల శాఖ అధికారులు వర్ధన్నపేట డీఈఈ పల్లం రాజు, ఏఈ అమర్‌నాథ్ మంగళవారం పరిశీలించారు. చెరువు కట్ట, మత్తడి, తూములు, పంటకాలువలను చిత్రీకరించారు. మిషన్ కాకతీయ నాలుగో విడతలో చేపట్టనున్న ఎల్గూర్ రంగంపేట చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా 8 మీటర్ల వెడల్పుతో కట్ట విస్తరణ, చెట్లను తొలగించడం, తూముల నిర్మాణం, మత్తడి నిర్మాణం, నాలుగు పంట కాలువల నిర్మాణం, చెరువు పూటిక తీయడం వంటి పనులను చేయడం కోసం రూ. 11.04 కోట్లతో అంచనాలను రూపొందించి అందించామన్నారు. చెరువు అభివృద్ధికి నిధులను మంజూరు చేయించేందుకుగాను స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావును కలవనున్న నేపథ్యంలో చెరువు అభివృద్ధికి చేపట్టనున్న పనులను వివరించేందుకు వీడియో తీసి అందించాల్సిందిగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదేశించారని తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ భానుప్రకాష్, చెరువు మాజీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

'రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుందని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలే బావుల్లో నీళ్లు లేవు, ఈ తరుణంలో 24 గంటల విద్యుత్తు ఇచ్చి ఉపయోగం ఏమిటన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించకుండా కరెంటు పేరుతో కుట్రలు పన్నుతున్నారన్నారు. గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సిన స్పీకర్ పల్లె నిద్రల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోల్నేని రాజేశ్వర్‌రావు, నాయకులు శివాజీ, గోపాల్‌రావు, ముడుపు రవి, దేవునూరి కుమారస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO

CLASSIFIEDS

GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

BUSINESS OFFER

జిల్లాల వారిగా "Clean x" కంప్రెస్డ్ నాప్కిన్స్ (Napkins) శాంపిల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం. ఇంట్రెస్టెడ్ పార్టీస్ Call: 8099089989/ 8008686993

BEAUTY PERSONAL CARE

BEAUTY PARLOUR

HNK, నయీంనగర్ ఫిగరిన్ బ్యూటీపార్లర్‌లో Job చేయుటకు బ్యూటీషియన్ కావలెను. సంప్ర: 9866767852.

PERSONAL CLASSIFIEDS

PROMOTION GREETINGS



PERSONAL INT. COURSES

TAILORING

బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45 సం॥ లోపు మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ సంప్ర॥ 8297263586, 7981498911.

REAL ESTATE

HOUSE FOR SALE

భీమారం బస్టాండ్ దగ్గర ఆనంద్‌నగర్ కాలనీ-I మేన్‌రోడ్ దగ్గర కొత్తగా నిర్మించిన (G+2) భవనం అమ్మకానికి కలదు. (నో/బ్రోకర్స్). Ph: 9849386178, 8309746379.

గవిచర్ల క్రాస్‌రోడ్, వరంగల్ RTA ఆఫీస్ దగ్గర, శేషాద్రి హిల్స్‌లో 3 Bed Room Duplex House అమ్మకం. సంప్ర: 9912193191, 8074062463.

బిల్డింగ్ For Sale గ్రౌండ్, 1st, 2nd Floor, 4500 Sft. కమర్షియల్ కాంప్లెక్స్ అమ్మబడును. NGOs కాలనీ, బాలయ్య జంక్షన్ North East 7569959595.

PLOT FOR SALE

గ్రేటర్ WGL మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడ ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లుకై సంప్ర॥ 9032111600.

గ్రేటర్ Wgl మున్సిపల్ పరిధిలో 'కుడా' అప్రువుడ్ లేఔట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్డు ఆనుకొని అన్ని అభివృద్ధులతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్‌లోన్ సౌకర్యం. శంకర్ Ph: 7075542277.

వరంగల్ హైవే ఫేసింగ్ LP.No: 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు సంప్ర॥ 7702113618.

గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో Kuda అప్రువల్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర: K.M.Reddy. 8897731314.

గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో KUDA అప్రువల్ అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర: శంకర్ Cell: 7075542277.

TO-LET

మిషన్ హాస్పిటల్ దగ్గర కొత్తూరు జెండా నందు పాశికంటి సుధాకర్ కిరాణం షాపు ప్రక్కన షట్టర్ కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9949808750.

హన్మకొండ Zakriya కాంప్లెక్స్‌లో 2 షట్టర్స్ 500 SFT గలవి కమర్షయల్ షాప్‌కి కిరాయికి ఇవ్వబడును. Cont: 9866314012.

WGL, HNK, KZPT, ఏరియాలలో మంచి వసతులతో కలిగిన రూమ్స్ చూపించబడును. any రూమ్స్ బ్యాచిలర్- M/F ఫ్యామిలీ, షట్టర్ చూపించబడును. సంప్ర: 8142487177, 8142487277.

JOBS

Wanted Experienced (Seeds) Candidates to Market Seeds in Telangana Central & North Dists. Ph: 9398881713. Apply Mail ID: gkindianhynas@gmail.com

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Warangal, Karimnagar, Hyd. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+భోజనం+వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

Wanted Staff MNC International Company Hiring for new Candidates Only Female Edu: 10+2 (or) All Degree. Age: 18-30, Salary: 5K-15K, 9553655631.

Wanted Marketing Executives (M) & Telecallers (F) Attractive Salary & Incentives, Vodafone Store, Opp: Nirmala Mall, Wgl. Cont: 9966118668, 9392921234.

ప్రముఖ స్థిరాస్తి సంస్థ నందు పనిచేయుటకు మ్యాన్‌పవర్‌ను రిక్రూట్‌మెంట్ చేసుకొని, టీమ్‌లీడ్ చేయగలవారు కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు, ఇన్సూరెన్స్, చిట్‌ఫండ్స్, నాన్-బ్యాంకింగ్ సెక్టర్ నందు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. నెలకు రూ.15,000/- సంపాదించే అవకాశం. సంప్ర: 9949749618, 9912347723

జయశంకర్ (భూపాలపల్లి) జిల్లాలోని అన్ని మండలాలలో గవర్నమెంట్ ప్రాజెక్ట్ వర్క్స్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు వెంటనే కావలెను. 7660998282.

Sanvee RR Infra, రియల్ ఎస్టేట్ కంపెనీలో టెలికాలర్స్ / మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్. హంటర్‌రోడ్‌లో మా ఆఫీస్. 9010230303.

HNK బాలసముద్రంలోని సారీ మందిర్ నందు పనిచేయుటకు Sales Girls కావలెను. Work Time 10.30 Am to 9.00 Pm సం॥ 9966899992.

ఖమ్మం చింతలపూడిలో ప్రముఖ పౌల్ట్రీఫారంలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. భార్య, భర్త లకు జీతం: 10వేలు, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9542891249.

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. Ph: 7799893899.

FACULTY / TEACHERS

Wanted Teachers To Teach 6th-10th Classes All Subjects Teachers (E/M). (Vi) Mallampally, (M) Mulugu, Jayashankar Dist. Cell No: 9849118300, 7993759116, 9704862628.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, పళణి, 9 రో॥వ॥భో॥ 6300/- 3-1 & 22-1 ★ కాశి, గయ, ప్రయాగ, నైమిషారణ్యం, అయోధ్య వ॥భో॥ 6600/- 9 రో॥ 5-3 (నేపాల్ అదనం) సత్యసాయి టూరిజం 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

లొంగిపోయిన సీపీ బాట దళనాయకుడు రషీద్

మహబూబాబాద్ క్రైం, న్యూస్‌టుడే: సీపీఐ(ఎంఎల్)సీపీ బాట దళనాయకుడు ఎండీ రషీద్ అలియస్ వేణు లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ప్రకటించారు. మంగళవారం స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ మండలం నడివాడకు చెందిన రషీద్ న్యూడెమోక్రసీలోని పెద్ద చంద్రన్న వర్గం సాయుధ దళంలో మూడేళ్లు పని చేశాడన్నారు. 2014లో ఆ పార్టీలో చేరి పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయిగూడెం వద్ద అరెస్టయి మూడేళ్లు జైలు జీవితం గడిపాడని తెలిపారు. ఈ క్రమంలో మహబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లికి చెందిన 11 మందితో కలసి గత సంవత్సరం సెప్టెంబరు 9న సీపీఐ(ఎంఎల్)జనశక్తి మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి కూర రాజన్నను హైదరాబాద్‌లో కలిశారని తెలిపారు. ఆయన సీపీ బాట అనే పౌరసాయుధ దళాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడమే కాకుండా అందుకు కావాల్సిన ఆయుధాలు, శిక్షణ ఏర్పాటు చేయడానికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో కొంత కాలం వరకు లీగల్ కార్యక్రమాలు చేపట్టారు. మహబూబాబాద్ ప్రాంతానికి 27 ఆయుధాలు, మందు గుండు సామగ్రి పంపారు. రషీద్‌తో పాటు మధు, ఓంప్రకాశ్ 8ఎంఎం, 12బోర్ ఆయుధాలు తీసుకున్నారు. ఆ తరువాత వీరంతా ఐదు దళాలుగా ఏర్పడ్డారు. మహబూబాబాద్ ప్రాంతానికి రషీద్ అలియస్ వేణును నియమించినట్లు తెలిపారు. రషీద్, మధు దళ సభ్యుడు సమ్మయ్యను కలిసేందుకు గత నెల 12న గంగారం అటవీ ప్రాంతం వెళ్లినట్లు తెలిపారు. 14న నేలమడుగు వద్ద జరిగిన ఎన్‌కౌంటరు సంఘటనలో సీపీ బాట సభ్యులు తొమ్మిది మంది మరణించారన్నారు. ప్రజలు తమ దళానికి సహకరించడం లేదని తుపాకీ, రౌండ్లు సమ్మయ్యకు ఇచ్చి లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. సీపీ బాట మోకాళ్ల సమ్మయ్య స్వచ్ఛందంగా లొంగిపోవాలని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం రషీద్ మాట్లాడుతూ ప్రజలు తమకు సహకరించడం లేదని, కుటుంబ సభ్యుల దగ్గరకు రావాలనే లొంగిపోయినట్లు ఆయన వివరించారు. జిల్లాలో 144 సెక్షన్ కొనసాగుతుందని, సభలు సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

పీఆర్‌టీయూ రాష్ట్ర మహిళా సహ అధ్యక్షురాలు అనురాధ

కమలాపూర్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, విద్యా రంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పీఆర్‌టీయూ రాష్ట్ర మహిళా సహ అధ్యక్షురాలు కె.అనురాధ కోరారు. కమలాపూర్ మండల వనరుల కేంద్రం ఆవరణలో పీఆర్‌టీయూ 2018 కాలమానిని జడ్పీటీసీ సభ్యుడు మారెపెల్లి నవీన్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనురాధ మాట్లాడుతూ.. పాత పింఛన్ విధానం పునరుద్ధరించడంతోపాటు వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలన్నారు. కామన్ సర్వీస్ రూల్స్‌కు సంబంధించి ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. జడ్పీటీసీ సభ్యుడు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. వసతుల కల్పన, విద్యార్థుల సంఖ్య పెంపునకు పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంకిషన్‌రాజు, సర్పంచి సమ్మయ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శులు మల్లారెడ్డి, రత్నాకర్‌రావు, ఝాన్సీలక్ష్మి, దేవేందర్‌రెడ్డి, కుమారస్వామి, ఉమారాణి, జనార్దన్, జిల్లా బాధ్యులు సత్యం, కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దయాకర్‌రెడ్డి, హరిచంద్, నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రకాశ్‌బాబు, పావని, బలరాం, నాగబాబు, సదానందం పాల్గొన్నారు.



కమలాపూర్‌లో పీఆర్‌టీయూ కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

నేడు ఈ-ఐసీటీ అకాడమీలో ప్రయోగశాల ప్రారంభం

నిట్‌క్యాంపస్, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాసంస్థ(ఎన్ఐటీ)లో ఏర్పాటు చేసిన ఈ-ఐసీటీ అకాడమీలో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పరస్పర సంభాషణ తరగతి గది, ప్రయోగశాలను బుధవారం నిట్ సంచాలకుడు ఆచార్య ఎన్.వీ.రమణారావు ప్రారంభించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత, సాంకేతిక విద్యాసంస్థల్లో పని చేస్తున్న అధ్యాపకులకు బోధనలో ఐసీటీ వినియోగంపై శిక్షణ అందించేందుకు భారత ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ రూ.25 కోట్ల వ్యయంతో వరంగల్ ఎన్ఐటీలో ఈ-ఐసీటీ అకాడమీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అకాడమీ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, పాండిచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన అధ్యాపకులకు గత రెండున్నరేళ్లలో 170 బోధన అభివృద్ధి ప్రాజెక్టులపై శిక్షణ అందించినట్లు వివరించారు. ఈ-ఐసీటీ అకాడమీలో ఆధునిక పరస్పర సంభాషణ తరగతి గది, ప్రయోగశాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ప్రయోగశాల అందుబాటులోకి రావడం ద్వారా 250 మంది సెమినార్ హాల్‌లో కూర్చోవచ్చని తెలిపారు. ఐఐటీ, ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లోని అకాడమిక్ నిపుణులు ఈ-ఐసీటీ అకాడమీలో తమ సూచనలు అందిస్తామని చెప్పారు. వరంగల్ ఎన్ఐటీలో ఇలాంటి కేంద్రం ఏర్పాటు కావడం ఉపయుక్తంగా ఉందన్నారు. వరంగల్‌తోపాటు రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులు బోధనలో మెరుగు కావడానికి ఇలాంటి కేంద్రం ఉపయోగపడుతుందని నిట్ సంచాలకులు వివరించారు.

లక్ష్మీపురంలో గంజాయి ధ్వంసం

లక్ష్మీపురం (మహబూబాబాద్ రూరల్), న్యూస్‌టుడే: లక్ష్మీపురం గ్రామంలోని కొమ్ముగూడెంలో అంతరపంటలో సాగు చేసిన గంజాయి మొక్కలను ధ్వంసం చేసినట్లు రూరల్ ఎస్సై జితేందర్ తెలిపారు. అక్రమంగా గంజాయి సాగు చేసినట్లు వచ్చిన సమాచారంతో మంగళవారం ఆయన సిబ్బందితో పత్తి పంటలో తనిఖీలు చేయడంతో నలుగురు వ్యక్తులు పత్తిలో అంతర్‌పంటగా సాగు చేసినట్లు గుర్తించి ధ్వంసం చేశామన్నారు. సాగు చేసిన భానోత్ బీమా, గుగులోత్ బిక్కు, బానోత్ హలితో మరో వ్యక్తి ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'పల్లె ప్రగతికి' పట్టణ ప్రజల ఆదరణ

కోలాటాలు, బోనాలతో మహిళల ఘనస్వాగతం


సుదర్శన్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న చిన్నారి

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేటలో పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి రెండో విడతగా మంగళవారం జరిపిన పల్లె ప్రగతి కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి ఆదరణ కనిపించింది. పట్టణంలోని 5,6,7 వార్డులో పర్యటించిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆయా వార్డుల ప్రజలు తమ కష్టసుఖాలను వివరించారు. తనకు ఇల్లు లేదని ఓ ముసలవ్వ చెబితే స్పందించిన ఆయన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పథకంలో ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కొన్ని చోట్ల ఆసరా పింఛన్ వస్తుందా, రూపాయి కిలో బియ్యం వస్తున్నాయా అని అడిగితే మంచిగానే వస్తున్నాయని వారు సమాధానమిచ్చారు. ఇలా సాగిన పల్లె ప్రగతి కార్యక్రమంలో మహిళలు, యువజనులు, పార్టీ శ్రేణులు, నాయకులు, ఆయా వార్డుల ప్రజలు, కౌన్సిలర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.

పాకాల కూడలిలో మొదలై..

పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం రాత్రి ఆరో వార్డులోని పార్టీ నాయకుడు శీలం సత్యనారాయణ ఇంట్లో నిద్రించారు. మంగళవారం ఉదయం నగర పంచాయతీ వైస్ ఛైర్‌పర్సన్ మునిగాల పద్మ వెంకటరెడ్డి ఇంటికెళ్లి అక్కడి నుంచి పల్లె ప్రగతికి శ్రీకారం చుట్టారు. అక్కడి నుంచి పార్టీ నాయకులు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్.వెంకటనారాయణ, ఎం.వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్, కౌన్సిలర్లు రజిత, పద్మ, శ్రీనివాస్, నర్సయ్య, కిషన్, ఇందిరతో పాకాల కూడలికి చేరుకున్నారు. అప్పటికే అక్కడకు బతుకమ్మ, బోనాలతో అధిక సంఖ్యలో వచ్చిన మహిళలు, కోలాటాలు వేస్తున్న మహిళా కళాకారుల బృందాలు మంగళహారతులతో ఆయనకు స్వాగతం పలికారు. పెద్ది మహిళలతో కలిసి పెద్ద బతుకమ్మను నెత్తిన ఎత్తుకుని ప్రదర్శనలో పాల్గొన్నారు. కాలినడకన సుదర్శన్‌రెడ్డి, 5వ వార్డులోని వడ్డెర కాలనీ, సర్వాపురం ఇందిరమ్మ కాలనీ, పాకాల రోడ్డులోని ఎస్సీ కాలనీ, 6వ వార్డులోని ఎస్సీ, ముదిరాజ్ కాలనీ, ఏడో వార్డులో ప్రధాన రహదారిలోని వాడలను, 7వ వార్డు ఎస్సీ కాలనీ, పాత పెట్రోల్‌బంకు ప్రాంతాల్లో పర్యటించి ఆయా వాడల్లో నెలకొన్న సమస్యలు, చేయాల్సిన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ప్రతాప్‌రెడ్డి, రాజు, శ్రీధర్‌రెడ్డి, రమాదేవి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట, న్యూస్‌టుడే: పట్టణంలో 10వేల మంది మహిళలకు ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు కుటీర పరిశ్రమలు మంజూరు చేయించినట్లు పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ సందర్భంగా హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి స్వయం సహాయక సంఘాల మహిళలకు క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడోత్సవాల్లో విజేతలకు మంగళవారం రాత్రి బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక మహిళలు పరిశ్రమలను మంజూరు చేయించడమేగాక మొత్తం యూనిట్ విలువలో 25శాతం రాయితీని ఇప్పిస్తామన్నారు. మహిళలకు క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కబడ్డీ, పరుగు పందెం, తాడు లాగుట, కుర్చీలాటలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రమాదేవి, ఏసీడీపీవో సౌభాగ్యవతి, మూర్తి, ఖాజాబీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి సాగుకు పాకాల నీటి విడుదల ఎప్పుడో?


బావుల కింద పోసిన వరినారు

ఖానాపురం, న్యూస్‌టుడే: పాకాల ఆయకట్టులో యాసంగి సాగుకు నీటి విడుదల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు తైబందీ ఖరారులో జాప్యం చేశారని, కనీసం నీటిని విడుదల చేస్తే నార్లు పోసుకుంటామని రైతులు పేర్కొంటున్నారు. పాకాల వాగు, తుంగబంధం కాలువల వెంట, బావులు, ఇతర నీటి వనరులు ఉన్నచోట కొందరు రైతులు ఇప్పటికే నార్లు పోశారు. నీటి వనరులు లేని రైతులు ఆలస్యంగా నార్లు పోసి ఆలస్యంగా నాట్లు వేస్తే వేసవిలో అంటే మే మాసంలో అకాల వర్షాలు, వడగండ్ల వానలు, బలమైన గాలులతో నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. చెరువులో నీరున్నా, తైబందీ నిర్ణయించి 20 రోజులు దాటినా, అధికారులు నీటి విడుదలలో జాప్యం చేయడం సరికాదంటున్నారు. తైబందీ ఖరారు చేసిన సంగెం-2 కాలువ మధ్య పాయ, తుంగబంధం చివరి పాయల్లో కాలువ మరమ్మతులు చేసి త్వరగా నీటిని విడుదల చేయాలని తైబందీ రైతులు కోరుతున్నారు. కోతలు ముగిసి 45 రోజులు అవుతున్నా నీటివిడుదల జాప్యంతో సన్నరకాలను సాగు చేసుకునే సమయం దాటుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జనవరి వచ్చినా నీటి విడుదలపై అధికారులు దృష్టి సారించక పోవడంపై ఆక్షేపిస్తున్నారు. ఈ విషయమై ఐబీడీఈఈ సుదర్శన్‌రావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఒకటి రెండ్రోజుల్లో నీటి విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తైబందీ కాలువల్లో పూడిక తీత పనులు పూర్తిచేసి నీటిని విడుదల చేస్తామన్నారు.

పరిశీలక అధికారుల బృందం పర్యటన


సామూహిక మరుగుదొడ్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

నర్సంపేట, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ నర్సంపేట కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పరిశీలక అధికారుల బృందం మంగళవారం పట్టణంలోని వివిధ వార్డుల్లో తిరిగి మరుగుదొడ్లను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించినట్లు నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జునస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ అధికారి అవద్‌యాదవ్ నేతృత్వంలోని మొత్తం నలుగురు సభ్యుల అధికారుల బృందం ఓడీఎఫ్‌లో పట్టణంలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు, వేర్వేరు చోట్ల నిర్మించిన సామూహిక మరుగు దొడ్లు, ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారని తెలిపారు. అధికారుల బృందం ప్రధాన రోడ్డులోని ప్రాంతాలను లిట్టర్ ఫ్రీ జోన్లుగా ప్రకటించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీశ్, శానిటరీ ఇన్‌ఛార్జి ఇన్స్‌పెక్టర్ ఉదయ్, నగర పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరకాలకు బ్లడ్‌బ్యాంకు మంజూరు

త్వరలో వంద పడకల ఆసుపత్రికి నిధులు

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి


కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

పరకాల, న్యూస్‌టుడే: పరకాలకు బ్లడ్‌బ్యాంకు మంజూరైనట్లు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన పరకాల సీహెచ్‌సీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో కావాల్సిన రక్తం కోసం వరంగల్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పరకాలకు బ్లడ్ బ్యాంకు మంజూరు చేసిందన్నారు. ఇందుకు అవసరమైన భవన నిర్మాణ పనులకు రూ. 60 లక్షలు మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ఆవరణలోనే భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నాలుగైదు నెలల్లో భవన నిర్మాణ పనులను పూర్తిచేసి బ్లడ్‌బ్యాంకును ప్రారంభించనున్నట్లు చెప్పారు. వైద్య విధాన పరిషత్ కింద పనిచేసే ఇందులో డాక్టర్‌తోపాటు మరో ఐదారుగురు పనిచేస్తారన్నారు. పరకాల ఆసుపత్రిలో భవన వసతులు సరిగాలేవని, ఒకే మంచంపై ఇద్దరికి వైద్యసేవలు అందించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని గతంలోనే ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. రూ. 23 కోట్లతో కూడిన ప్రతిపాదనలు పంపామని, ఒకటి రెండు నెలల్లో వంద పడకల ఆసుపత్రికి కావల్సిన ఆ నిధులను మంజూరు చేయించనున్నట్లు ఎమ్మెల్యే ధర్మారెడ్డి వివరించారు. తొలుత రూ. 23 కోట్లు మంజూరయ్యాక ఆరు నెలల్లో సీటీ స్కాన్ వంటి ఆధునిక పరికరాల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసవ వార్డులో పర్యటించి బాలింతలతో మాట్లాడి ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. పలువురికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర పంచాయతీ ఛైర్మన్ ఎం.రాజభద్రయ్య, ఎంపీపీ ఎన్.సులోచన, జడ్పీటీసీ సభ్యురాలు పి.కల్పనాదేవి, కౌన్సిలర్ పి.జయమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బి.వినయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ పి.వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.సంజీవయ్య, తెరాస పట్టణ అధ్యక్షుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

నేడు రెడ్‌క్రాస్ ఛైర్మన్ పదవికి ఎన్నిక

సుబేదారి, న్యూస్‌టుడే: హన్మకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్, ఇతర పదవుల కోసం బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. మంగళవారం ఎన్నికల అధికారి ఆర్డీవో వెంకారెడ్డి రెడ్‌క్రాస్‌ను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం తలసేమియా కేంద్రాన్ని పరిశీలించారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ పదవి కోసం నామినేషన్‌పత్రాలు తీసుకున్న వారిలో ఎం.నాగయ్య, పెద్ది వెంకట నారాయణగౌడ్, డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్, కార్యదర్శి పదవుల కోసం నామినేషన్ పత్రాలు తీసుకున్న వారిలో డాక్టర్ టి.విజయలక్ష్మీ, ఈవీ శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

మహిళా సంఘాల పని తీరు భేష్

హిమాచల్‌ప్రదేశ్ ఎస్‌ఆర్‌ఎల్‌ఎం ప్రతినిధుల ప్రశంస


మహిళా సంఘాల సభ్యులతో సమావేశమైన హిమాచల్‌ప్రదేశ్ బృందం ప్రతినిధులు

ఎలుకుర్తిహవేలీ(గీసుకొండ), న్యూస్‌టుడే: గీసుకొండ మండలం ఎలుకుర్తిహవేలీలోని స్వయం సహాయక సంఘాల పని తీరును హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన స్టేట్ లెవల్ రూరల్ లైవ్‌లీహుడ్ మిషన్ (ఎస్‌ఆర్‌ఎల్‌ఎం) ప్రాజెక్టుకు చెందిన 24 మందితో కూడిన బృందం సభ్యులు సందర్శించారు. ఎస్‌ఆర్‌ఎల్‌ఎంలో డీపీఎం, ఏపీఎంలుగా పని చేస్తున్న ఈ బృందం సభ్యులు హైదరాబాద్‌లోని నిర్డ్‌లో శిక్షణ నిమిత్తం వచ్చారు. శిక్షణలో భాగంగా ఆదర్శంగా నడుస్తున్న ఎలుకుర్తిహవేలీలోని స్వయంసహాయక సంఘాల పని తీరును మంగళవారం వారు పరిశీలించారు. జీవనజ్యోతి, అంజలి గ్రామైక్య సంఘాల్లోని ముదిరాజ్, ధనలక్ష్మి స్వయంసహాయక సంఘాల మహిళలతో ఈ బృందం సభ్యులు సమావేశమయ్యారు. సంఘాలుగా ఏర్పడక మునుపు ఎలా ఉండేవారు సంఘాల్లో చేరిన తరువాత జీవన స్థితిగతులు ఎలా మారాయని వారు ప్రశ్నించారు. సంఘాలతోపాటు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను ఏవిధంగా చెల్లిస్తున్నారని వారు అడిగారు. సంఘాల్లో చేరిన తరువాతనే మహిళల్లో బాగా చైతన్యం వచ్చిందని గతంలో ప్రైవేటు అప్పులతోపాటు బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చుకుని అవసరాలు తీర్చుకోనేవారమని సంఘాల్లో చేరిన తరువాతనే బాధలు తీరాయని మహిళలు తెలిపారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడంవల్ల బ్యాంకులు ఒక్కో సంఘానికి అడిగినంత రుణం ఇస్తున్నారన్నారు. సరస్వతి చిన్న సంఘానికి చెందిన సూక్ష్మస్థాయి రుణ ప్రణాళికను వారు తెలుసుకున్నారు. ఇక్కడి సంఘాల పని తీరు చాలా బాగుందని వారి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని నిర్డ్ ప్రతినిధి ముస్తాఫా, ఓరుగల్లు మహా సమాఖ్య కోఆర్డినేటరు రేవతి, స్థానిక సర్పంచి బీమగాని సౌజన్య, ఐకేపీ ఏరియా కోర్డినేటర్ కోల శోభ, శిక్షకురాలు శోభారాణి, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు జ్యోతి, పద్మ, సీసీలు లలిత, స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

దేశాయితండా నుంచి దేశ రక్షణకు..



న్యాశాయంపేట, న్యూస్‌టుడే: భారతీయుడిగా పుట్టినందుకు.. దేశానికి సేవ చేయాలనే దృఢ సంకల్పం.. పట్టుదల క్రమశిక్షణే దేశ రక్షణ లెఫ్టినెంట్‌గా ఎదిగేలా చేసింది. దేశం తనకేమిచ్చిందని కాకుండా.. తాను దేశానికి ఏదో చేయాలనే సంకల్పం ఆయన మదిలో మెదిలేది. చిన్నతనం నుంచే విద్యలో ప్రథమ ర్యాంకర్‌గా రాణిస్తూ తన ప్రత్యేకతను చాటుకునేవాడు. విద్యార్థి దశ 7వ తరగతిలోనే నేషనల్ కెడెట్ కార్ప్ (ఎన్‌సీసీ)లో చేరాడు. చిన్నతనం నుంచే భారతదేశాన్ని శత్రువుల నుంచి కాపాడుకోవాలనే ఆత్మవిశ్వాసం ఆయన్ను నేడు దేశ రక్షణ అధికారిగా ఎదిగేందుకు దోహదపడింది.

చదువు కొనసాగింది ఇలా..

★ హన్మకొండ హంటర్‌రోడ్డులోని వరంగల్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి వరకు చదువుకున్నారు. చదువులో హరిచంద్‌నాయక్ ప్రతిభ కనబరిచి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయుల మన్ననలు పొందేవారు.

★ 7వ తరగతిలోనే ఎన్‌సీసీలో చేరారు. ఎన్‌సీసీ అధికారి ధరించిన స్టార్స్, దుస్తులు, టోపీలు ఆయన్ను ఆకట్టుకున్నాయి. వారిలా ఎదగాలనే ఆకాంక్షను మదిలో పెంచుకున్నారు.

★ తాను ఇంట్లో ఒక రోజు టీవీ చూస్తుండగా విజయనగరంలోని కోరుకొండ సైనిక్ స్కూల్లో ప్రవేశాల కోసం వార్త వచ్చింది. ఆ దిశగా ఆలోచించిన ఆయన వెంటనే తండ్రి యాదగిరిని సైనిక్ స్కూల్ చేర్పించాలని కోరారు. 9వ తరగతిలో ప్రవేశ పరీక్షల్లో ప్రతిభను చాటి మొదటి సీటు పొందారు.

★ 2008 నుంచి 2013 వరకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు పూర్తి చేశారు. 76 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

★ 2013లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ద్వారా నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్షకు హాజరై 224వ జాతీయ ర్యాంకును సాధించారు. 900 మార్కులుండే ఈ పరీక్షకు సుమారు 5 లక్షల మంది పోటీ పడ్డారు. కమిషన్ సభ్యులు అత్యధిక మార్కులు సాధించిన 8 వేల మందిని అర్హులుగా ప్రకటించారు. సర్వీస్ సెలక్షన్ బోర్డు అనంతరం ఇంటర్వ్యూ నిర్వహించి 300 మందిని ఎంపిక చేయగా అందులో హరిచంద్‌నాయక్ ఒకరు. పోటీ పరీక్షల్లో ఆయన సాధించిన మార్కుల ఆధారంగా రెండు అవకాశాలు (నేవీ, ఆర్మీకి వెళ్లేందుకు) వచ్చాయి. ఆయన ఆర్మీని ఎంచుకున్నారు.

నేపథ్యం..

జనగామ జిల్లా దేశాయితండా మారుమూల గ్రామంలో భూక్య యాదగిరి అమల దంపతులకు 1995లో హరిచంద్‌నాయక్ జన్మించారు. తండ్రి యాదగిరి ములుగు రోడ్డులోని ఐటీఐలో డిప్యూటీ టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, హన్మకొండ హంటర్‌రోడ్డులోని నందిహిల్స్ కాలనీలో స్థిరపడ్డారు. రిజర్వేషన్ పొందే అవకాశమున్నా.. ఎక్కడా దీనిని ఉపయోగించుకోలేదు. ఓపెన్ విభాగంలో రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. జిమ్నాస్టిక్స్, వాలీబాల్, పుట్‌బాల్, గుర్రపు స్వారీ తదితర క్రీడల్లో ప్రావీణ్యముంది.



ప్రముఖుల చేతుల మీదుగా..

డిసెంబరు 9న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా లెఫ్టినెంట్ అధికారిగా సర్టిఫికెట్ అందుకున్నారు. దేశ రక్షణలో సుశిక్షితులైన లెఫ్టినెంట్ కమిషన్ ఆఫీసర్‌గా విధులను నిర్వహించే ముందు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీలో ఆయన భుజంపై తల్లిదండ్రులు నక్షత్రాలను ధరింపజేశారు. లెఫ్టినెంట్ అధికారి హోదాలో ఆయన మొదటి సర్వీస్ సెల్యూట్‌ను తల్లిదండ్రులకు చేశారు. భారతదేశ ప్రసిద్ధమైన ఆర్టీలరీలో అధికారిగా కొనసాగనున్నారు. 2015 డిసెంబరులో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో హరిచంద్‌నాయక్‌ను సన్మానించి రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి భుజం తట్టి ప్రోత్సహించారు.

దేశ రక్షణ శిక్షణలో..

పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీలో 2013 నుంచి 2016 వరకు మూడేళ్లపాటు ఆర్మీనేవి ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్స్ సంస్థలో శిక్షణ పొందారు. అనంతరం 2017 జనవరి నుంచి డిసెంబరు వరకు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలటరీ అకాడమీలో ఏడాదిపాటు ప్రీ కమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇక్కడ ప్రతి రోజు ఉదయం 4:30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు దేశ రక్షణ కోసం అవసరమైన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శత్రు మూకలపై విరుచుకుపడే విధానాలను నేర్చుకున్నారు.



శిక్షణ పొందిన లెఫ్టినెంట్లతో హరిచంద్‌నాయక్ ఎడమ నుంచి మూడో వ్యక్తి (పాత చిత్రం)

ఉన్నత విద్యకు ముల్కనూర్ 'సహకారం'





- చదువు 'కొనలేని' వారికి చేయూత
- కొలువులు సాధించిన రైతు బిడ్డలు

– న్యూస్‌టుడే, భీమదేవరపల్లి

దేశ రక్షణకు సైనికుడు ఎంత ప్రధానమో.. దేశానికి అన్నం పెట్టే రైతన్న కూడా అంతే ముఖ్యం. ఆరుగాలం కష్టపడి పంట పండించే అన్నదాతల కష్టాలు ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోకపోయినా ముల్కనూర్ సహకార సంఘం అండగా నిలుస్తోంది. రైతుకు పంట రుణాలు అందజేస్తున్న విషయం విధితమే. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య ఆర్థిక భారంగా మారిన సమయంలో వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు రైతు బిడ్డలకు రుణాలు అందిస్తోంది. ఆ రుణాలతో చదువులు పూర్తి చేయడంతోపాటు ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు బాసటగా నిలిచారు. రైతు సహకారంలో మరో మైలు రాయిగా నిలిచిన సహకార బ్యాంకు రుణం పొంది ఉద్యోగాలు సాధించిన రైతు బిడ్డలపై 'న్యూస్‌టుడే' కథనం.

సాధారణంగా ఇతర బ్యాంకుల్లో ఉన్నత చదువు కోసం రుణం కావాలని వెళ్తే అనేక కొర్రీలు పెడుతుంటాయి. దీంతో వారికి రుణ సహాయం అందడంలేదు. విద్య వ్యాపారంగా మారిన నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదవాలంటే పేద, మధ్య తరగతి విద్యార్థులకు భారంగా మారింది. ఫీజులు, పుస్తకాలు, వసతి ఇతరత్రా ఖర్చులు అధికమయ్యాయి. నిరుపేద రైతు కుటుంబాల విద్యార్థుల చదువులు ఆగిపోకుండా ఉండేందుకు వారి పిల్లల ఉన్నత చదువులకు రుణాలు అందించి ప్రోత్సాహం అందిస్తుంది. చదువుకొనలేని వారికి ముల్కనూరు సహకార బ్యాంకు రుణాలు మంజూరు చేస్తూ కల్పతరువుగా మారింది. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సహకార బ్యాంకు, సంఘంలోని సభ్యుల పిల్లల్లో ఇంజినీర్, ఫార్మసీ, వైద్యం, వ్యవసాయం తదితర విద్యనభ్యసించే వారికి ప్రోత్సహకాలు అందజేస్తుంది.

సంవత్సరం	ఉన్నత విద్య చదివిన విద్యార్థులు	మంజూరు చేసిన రుణాలు రూ.లక్షల్లో
2011	72	30
2012	64	28
2013	73	35
2014	77	45
2015	75	50
2016	73	60

ఏటా లక్షల్లో రుణాలు..

సహకార బ్యాంకు పరిధిలో 14 గ్రామాల్లో ఏటా 80 నుంచి 100 మంది రైతు బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. వారికి ఏటా రూ.30 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు రుణాలు అందజేసి అండగా ఉంటోంది. సహకార బ్యాంకు పరిధిలో 7400 మంది సభ్యులు ఉన్నారు. పదేళ్లలో సభ్యుల పిల్లలు 699 మంది ఉన్నత విద్యను అభ్యసించారు. అందులో 555 మంది ఇంజినీర్, 35 మంది ఎంబీబీఎస్, 72 మంది ఫార్మసీ, 37 మంది వ్యవసాయ బీఎస్సీ కోర్సులు చదివారు. అందులో 100 మందికిపైగా యువత ప్రభుత్వ కొలువులు సాధించగా మరో 200 మంది ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగం చేస్తుండటం గమనార్హం. కొలువులు సాధించిన వారు రైతు కుటుంబాలకు ఆసరాగా నిలువడంతో అన్నదాతలు ప్రగతి బాట పడుతున్నారు. 2017లో సుమారు 70 మంది వరకు రుణ సహాయం చేశారు. దీనిపై స్పష్టమైన రికార్డులు చేయాల్సి ఉంది. బ్యాంకు రుణాలు మేలు చేస్తున్నాయని సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అమ్మానాన్నల కష్టాలు చూడలేక..

కొర్ర నరేష్, బ్యాంకు ఉద్యోగి, ముస్తఫాపూర్



మాది మండలంలోని ముస్తఫాపూర్ గ్రామం. అమ్మానాన్నలు కొర్ర గోపాల్-ప్రమీల వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించారు. నీటి ఎద్దడి ప్రాంతంలో పంటలు సరిగా రాక నాన్న ఇబ్బందిపడేవారు. సహకార బ్యాంకు సహకారంతో రుణాలు తెచ్చి సోదరుడు రాజునాయక్‌ను, నన్ను చదివించారు. నా ఉన్నత చదువులకు రూ.1 లక్ష రుణం తీసుకున్నారు. కళాశాల ఫీజు, వసతి, తదితర ఫీజుల ఆధారంగా రుణాలు మంజూరు చేయడంతో ఉన్నత చదువులు పూర్తి చేశాం. అమ్మానాన్న కష్టాలు దగ్గరి నుంచి పరిశీలించాక ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యంగా చేసుకున్నాను. సోదరుడు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. నేను పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమై బ్యాంకు ఉద్యోగం సాధించాను. కర్ణాటక రాష్ట్రంలోని బేల్గం జిల్లా కేంద్రంలోని సిండికేట్ బ్యాంకు సహాయ మేనేజర్ ఉద్యోగం చేస్తున్నాను. బ్యాంకు సేవలు మరిచిపోలేను.

పేదరికాన్ని జయించి.. ఉద్యోగం సాధించాను..

భూక్య రమేష్, పిల్లల వైద్యుడు, కొత్తకొండ



ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు సభ్యుడైన మా నాన్న భూక్య భీక్యా పేదరికంతో బాధపడేవారు. సాగులో పెద్దగా ఆదాయం లేకపోయినా కష్టపడి సాగు చేసి వచ్చిన పంట దిగుబడులను బ్యాంకులో రుణం కింద విక్రయించి తిరిగి రుణం పొందేవారు. చదువుపై ఆసక్తితో గురుకులం ప్రవేశ పరీక్ష ద్వారా పెద్దపూర్ గురుకులంలో చేరి పదో తరగతి పూర్తి చేశాను. నిమ్మకూర్‌లో ఇంటర్ పూర్తి చేశాను. ఎంబీబీఎస్ చదవాలనే ఆకాంక్షతో బ్యాంకు అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి వద్దకు వెళ్లి రుణం కావాలని కోరగా లాంగ్‌టర్మ్‌కు రూ.50 వేలు రుణం మంజూరు చేశారు. బ్యాంకు రుణంతో చదివి ఎంసెట్‌లో ర్యాంకు పొంది రాజమండ్రిలో ఎంబీబీఎస్ పూర్తి చేశాను. పిల్లల వైద్యుడిగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో చదివాను. ఎస్టీ విభాగంలో సీటు సాధించి ఎండీ పిల్లల వైద్యుడిగా చదువు పూర్తి చేశారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో పిల్లల వైద్యుడిగా పని చేస్తున్నాను.

భవితకు భరోసా..!

- ఇంటర్‌తోపాటు పోటీ పరీక్షలకు శిక్షణ
- సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ వినూత్న కార్యక్రమం

– విద్యానగర్, న్యూస్‌టుడే

నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను అత్యుత్తమ స్థాయిలో తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇంటర్మీడియెట్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఇంటర్ సిలబస్‌తోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరొందిన పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. ఇందుకోసం రాష్ట్రంలో 13 సంస్థలను ఎంపిక చేసింది. ఇందులో ప్రవేశం కోసం ఈ సంస్థ ప్రత్యేక ప్రవేశ పరీక్ష ఈనెల 28న నిర్వహించనుంది. ఈ పరీక్షకు సంబంధించిన వివరాలు, శిక్షణ విశేషాలు తెలుపుతూ 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.



ఏయే పోటీ పరీక్షలకు అంటే...

విద్యావ్యవస్థలో ఇంటర్ దశకు ప్రాధాన్యం ఉంటుంది. ఇక్కడ చూపించే ప్రతిభా పాటవాలు భవిష్యత్తు ఉన్నత చదువులకు కీలకంగా మారుతుంది. అందుకే పేద విద్యార్థులకు అత్యున్నత స్థాయిలో అవకాశాలు రావాలనే లక్ష్యంతో 2018-2019 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌తోపాటు వివిధ పోటీ పరీక్షలకు విషయ నిపుణులతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనుంది. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ కోర్సుతోపాటు ఎంపీసీ గ్రూప్ తీసుకున్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఐటీ, ఎన్ఐటీలో ప్రవేశం కోసం నిర్వహించే ఐఐటీ-జేఈఈ ప్రవేశ పరీక్షతోపాటు ఎంసెట్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. బైపీసీ విద్యార్థులకు వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్‌కు శిక్షణ ఇస్తారు. ఇక ఎంఈసీ, సీఈసీ విద్యార్థులకు సీఏ సీపీటీతోపాటు జాతీయ స్థాయి లా కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించే క్లాట్ పరీక్షకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళికను రూపొందిస్తున్నారు.

అర్హులు ఎవరంటే..

పదో తరగతి వార్షిక పరీక్షలను వచ్చే మార్చిలో రాసే విద్యార్థులతోపాటు గతేడాది సెప్టెంబరు, అక్టోబరులో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించరాదు. అలాగే విద్యార్థుల వయసు 31 ఆగస్టు 2018 నాటికి 17 ఏళ్లు దాటరాదు. అర్హులైన విద్యార్థులు ఈనెల 7వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి పరీక్ష రుసుం చెల్లించాల్సిన అవసరంలేదు.

ఈనెల 28న ప్రవేశ పరీక్ష

దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 28న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఈ ప్రవేశ పరీక్ష మొత్తం 160 మార్కులకు జరుగుతుంది. ఎంపీసీ గ్రూప్ తీసుకునే వారికి ఆంగ్లం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, గణితం సిలబస్‌కు సంబంధించిన అంశాల్లో పరీక్ష ఉంటుంది. బైపీసీ విభాగం వారికి ఆంగ్లం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రానికి సంబంధించి ఇక ఎంఈసీ, సీఈసీ గ్రూప్ తీసుకునే వారికి ఆంగ్లం, జీకే, వర్తమాన అంశాలు, సాంఘికశాస్త్రం, గణితంకు సంబందించిన ప్రశ్నలు ఉంటాయి. ఈ పరీక్ష రెండు దశలో ఉంటుంది.

మడికొండ గురుకుల విద్యాసంస్థతోపాటు..

ఈ ప్రతిష్ఠాత్మకమైన శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 13 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో ఇవ్వనున్నారు. ఇందులో వరంగల్ అర్బన్ జిల్లాలోని మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ ఒకటి. ఈ 13 విద్యాసంస్థల్లో మొత్తం బాలబాలికలకు కలిపి 1520 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఎస్సీలకు 75 శాతం సీట్లు, బీసీ సీ వారికి 2 శాతం (ఎస్సీ నుంచి క్రిస్టియన్‌గా మారిన వారు), ఎస్టీలకు 6 శాతం, బీసీలకు 12 శాతం, మైనార్టీలకు 3 శాతం, ఇతరులకు 2 శాతం సీట్లను కేటాయిస్తారు.

అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

ఎం.రమాదేవి, ప్రాంతీయ సమన్వయ అధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు, వరంగల్ రీజియన్



పేద విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా ఇంటర్ కోర్సుతోపాటు వివిధ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. ఈ కోర్సుకు ఎంపికైన వారికి అత్యుత్తమ బోధన లభిస్తుంది. భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుంది. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి.

పరిశోధనలతో కాలుష్యంపై పోరాటం!

మరిన్ని ప్రయోగాలకు విదేశాలకు వెళ్లిన నిట్ విద్యార్థులు



ఈనాడు, వరంగల్


నేడు ప్రపంచవ్యాప్తంగా ఏ చిన్న పట్టణంలో చూసినా, మహానగరాలను పరిశీలించినా అంతటా కాలుష్యం కోరలు చాస్తోంది. ఆందోళన కలిగించే రీతిలో కాలుష్యం పెరిగిపోతూ అది భూతాపానికి దారితీస్తోంది. ఫలితంగా మానవాళి మనుగడే ప్రశ్నార్థకంగా మారే దుస్థితి నెలకొంది. మరి ఆ కాలుష్యాన్ని అరికట్టాలంటే ఏం చేయాలి? ఊరికే బాధపడుతూ కూర్చుంటే సమస్యకు పరిష్కారం లభించదూ కదా! అందుకే ఇద్దరు యువకులు తమ పరిశోధనలతో కాలుష్య భూతాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తున్నారు వరంగల్ జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఎన్.ఐ.టి)లో కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న డి.నరేశ్‌యాదవ్, మేకా శరత్‌కుమార్. దుస్తుల పరిశ్రమల నుంచి వెలువడే ప్రాణాంతకమైన రసాయనాల్లో కాలుష్య కారకాలను ఏ మేరకు తగ్గించవచ్చనే అంశంపై లోతైన పరిశోధన కొనసాగిస్తున్నారు. వీరికి గైడ్‌గా వ్యవహరిస్తూ తగిన సూచనలిచ్చి, పరిశోధనను ముందుకు తీసుకెళుతున్నారు కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.ఆనంద్ కిశోర్. వీరి పరిశోధనలపై 'న్యూస్‌టుడే' కథనం.

ఇద్దరూ ఇద్దరే..

శరత్, నరేశ్‌యాదవ్‌లు పరిశోధనల్లో ప్రతిభ చూపుతున్నారు. వీరు చేసిన పరిశోధనలు సఫలీకృతమవుతున్నాయి. అందుకే విదేశాల్లో ఫెలోషిప్ చేయడానికి వీరికి అవకాశం దక్కింది.

ప్రయోజనం ఇలా..

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో అనేక చోట్ల పెద్ద, చిన్న పరిశ్రమల నుంచి వెలువడిన వ్యర్థాలు సమీపంలోని జలాశయాల్లో కలవడంతో కలుషితమవుతున్నాయి. అందులో జీవులు మరణిస్తున్నాయి. చుట్టూపక్కల ప్రాంతాల వారు అనారోగ్య పాలవుతున్నారు. పరిసర ప్రాంతాల్లో పంటలు కూడా పండటంలేదు. భూములు బీడు బారుతున్నాయి. వీళ్ల పరిశోధనలతో వాటికి అడ్డుకట్ట పడుతుంది. దుస్తుల పరిశ్రమల నుంచి వెలువడే జల వ్యర్థాలను తిరిగి వాడుకోవచ్చు. నీరు వృథాను అరికట్టనట్లు అవుతుంది. దీంతోపాటు ప్రాణాంతకమైన రసాయనాలతో కూడుకున్న జలం బయటకు వెళ్లకుండా ఉంటుంది. ప్రస్తుతం వరంగల్ రూరల్ జిల్లాలో మెగాజౌళి పార్కులో రీసైక్లింగ్ వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.



మేకా శరత్‌ది గుంటూరు జిల్లా అమృతలూరు మండలం వామనగుంట పాలెం. పశ్చిమబంగలోని దుర్గాపూర్‌లో ఎంటెక్ పూర్తి చేశారు. ఎన్ఐటీలో పీహెచ్‌డీ చేస్తున్నారు. పరిశోధనల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో పోర్చుగల్‌లోని యూనివర్సిటీ ఆఫ్ పోర్టోలో మరింత మెరుగైన పరిశోధనలు చేయడానికి ఈ ఏడాది జనవరి 1న బయలుదేరి వెళ్లారు. అక్కడ నెలకు మన భారతీయ కరెన్సీ ప్రకారం రూ.1.2 లక్షల ఉపకార వేతనం ఆరునెలలపాటు అందుకోనున్నారు. శరత్, నరేశ్ ఇద్దరి పరిశోధనల అంతిమ లక్ష్యం ఒకటే అయినా, చేసే విధానంలో మాత్రం తేడా ఉంది. శరత్ మెంబ్రేన్ పరిజ్ఞానానికి ఫెన్‌టోన్ రీఏజెంటును కలిపి పరిశోధన సాగిస్తున్నారు. ఈయన కూడా దుస్తుల పరిశ్రమల నుంచి వెలువడే నమూనాలను సేకరించి తెచ్చి ప్రయోగశాలలో వాటిలోని కాలుష్యకారకాలను తొలగించారు. దీంతో నీటిలో 98 శాతం తొలగిపోయింది. నల్లగా ఉన్న నీరంతా మళ్లీ పూర్వ స్థితికి వచ్చాయి.



నరేశ్ యాదవ్‌కు న్యూటన్‌బాబా ఫెలోషిప్ వచ్చింది. వచ్చే జూన్‌లో మెరుగైన పరిశోధనలు సాగించడానికి యూకేలోని విశ్వవిద్యాలయం ఆఫ్ సుర్రేకు వెళుతున్నారు. అక్టోబరు వరకు అక్కడే ఉండి లోతుగా ప్రయోగాలు చేయనున్నారు. నరేశ్ సొంతూరు నల్గొండ. పీహెచ్‌డీ 6వ సెమిస్టర్ చేస్తున్నారు. దుస్తుల పరిశ్రమ నుంచి వెలువడే వర్థపు నీరు ప్రస్తుతం నేరుగా చెరువుల్లోకి, నదుల్లోకి వదులుతున్నారు. దీని వల్ల పర్యావరణానికి, మానవాళికి ఎంతో హాని కల్గుతోంది. నీరు శుద్ధి చేయకుండా బయటకు వదలడంతో వాటిలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉండి తీవ్ర హాని కల్గిస్తాయి. ప్రస్తుతం అక్కడక్కడ కొన్ని పరిశ్రమల్లో శుద్ధి జరుగుతున్నా, అది సంప్రదాయ పద్ధతుల్లోనే సాగుతోంది. కానీ నరేశ్ మెంబ్రేన్ టెక్నాలజీకి ఫొటో కెటలిసిస్ కలిపి మురుగునీరుపై పరిశోధన చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న పలు వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాల నమూనాలను సేకరించి, ఎన్ఐటీలోని ప్రయోగశాలలో నరేశ్ ఈ ప్రయోగాన్ని చేస్తున్నారు. అందులో కాలుష్య కారకాలు ఏమేం కలిశాయో గ్రహించి, మళ్లీ ఇక్కడే కృత్రిమంగా వాటిని తయారు చేసి ప్రయోగాలకు ఉపయోగిస్తున్నారు. ఇలా ఇప్పటి వరకు మంచి ఫలితాలు సాధించారు.



టీజీసీటీఏ మానుకోట జిల్లా కార్యవర్గ ఎన్నిక


రవి


రాంబాబు

మానుకోట, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం (టీజీసీటీఏ) మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో సంఘ బాధ్యులు పేర్కొన్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రమావత్ రవి, డాక్టర్ ఎం. రాంబాబు, మహిళా కార్యదర్శిగా హడసరాణి (గార్ల డిగ్రీ కళాశాల), కోశాధికారిగా డాక్టర్ జి. వాల్యా (మరిపెడ డిగ్రీ కళాశాల) ఎన్నికయ్యారు. కాగా మంగళవారం సంఘ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్. ఓదెలకుమార్, డాక్టర్ పూర్ణచందర్‌రావు, సభ్యులు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ విష్ణుకుమార్ జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి, రాంబాబుకు అభినందనలు తెలిపారు.

నేడు 'ఎల్టా' ఆధ్వర్యంలో వృత్త్యంతర శిక్షణ

మానుకోట, న్యూస్‌టుడే: ఆంగ్లభాషా ఉపాధ్యాయుల సంఘం(ఎల్టా) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఫాతిమా హైస్కూల్‌లో జిల్లాలోని ఆంగ్ల ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణ (ఓరియెంటేషన్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎల్టా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, బి. రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆంగ్ల సబ్జెక్టుకు సంబంధించి 'ఐ- పాస్ మాడ్యుల్'పై ఈ కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లాలోని ఆంగ్ల ఉపాధ్యాయులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆదివాసీ మానుకోట జిల్లా ఐకాస ఏర్పాటు

మానుకోట టౌన్, న్యూస్‌టుడే: మానుకోట జిల్లా ఆదివాసీ ఐకాస ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఐకాస ఛైర్మన్ నాగేశ్వర్ తెలిపారు. పట్టణంలో మంగళవారం జరిగిన సమావేశంలో వివరాలు తెలిపారు. ఛైర్మన్‌గా కొటెం ముఖర్జీ, కన్వీనర్లుగా ఎం. క్రిష్ణ, రామకృష్ణ, వి. వెంకటేశ్వర్లు, పి. శ్రీనును నియమించినట్లు తెలిపారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న గూడూరులో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. 17న ఆదివాసీ తెగల సమ్మేళనం, మేడారంలో 22న జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్", చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గె, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకొ చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి. యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్ల పైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినపుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

సారలమ్మ వచ్చే దారికి మోక్షం...

రహదారి అభివృద్ధికి రూ.15 లక్షలు



రహదారి అభివృద్ధికి కొలతలు వేస్తున్న అధికారులు

మేడారం, న్యూస్‌టుడే: కొట్లాది మంది భక్తుల ఇలవేల్పు సారలమ్మ దేవత నడియాడే మార్గం అభివృద్ధికి ఎట్టకేలకు మోక్షం లభించింది. కన్నెపల్లి నుంచి మేడారం వెళ్లే ఈ రహదారి అధ్వానంగా ఉంది. కాలినడకన వచ్చే బాటసారులకే ఇబ్బందిగా మారింది. 2012, 2014 మహాజాతరల సందర్భంగా రూ. 1.20కోట్లతో 1.20కిలోమీటర్ల పొడవుతో సిమెంటు రోడ్డును నిర్మించారు. నిర్మాణ సమయంలో గుత్తేదారులు హడావుడి చేయడం, క్యూరింగ్ చేయకపోవడం వంటి కారణాల వల్ల కొద్దిరోజులకే ధ్వంసమైంది. ఉత్సవం ప్రారంభం రోజున దేవతను తీసుకువచ్చేందుకు సుమారు 100మందికిపైగా పూజారులు, వారి ఆడపడుచులు, బంధువులు ఈ మార్గంలోనే కాలినడకన మేడారానికి వచ్చిపోతుంటారు. అమ్మవారిని తీసుకు వచ్చే సమయంలో తమ కాళ్లకు ఏం జరుగుతుందో గమనించుకునే స్థితిలో ఉండరు. ఎంతో ప్రాముఖ్యమున్న ఈ దారి అభివృద్ధికి ఈసారి నిధులు కేటాయించలేదు. గతంలో వేసిన రోడ్డు దెబ్బతిన్న విషయాన్ని తెలియజేస్తూ 'ఈనాడు' గత అక్టోబరు 4న 'నిధులు రోడ్ల పాలు' అనే శీర్షికన కథనాన్ని ప్రచురించింది. అప్పట్లో ఈ సమస్యను అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. ఇటీవల మేడారం పర్యటనకు వచ్చిన జయశంకర్ జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు పరిస్థితిని గమనించారు. ఈ రహదారికి మరమ్మతులు చేయాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా గుర్తించారు. వెంటనే కలెక్టర్ రూ. 15లక్షలు మంజూరు చేశారు. స్థానిక డీఈఈ శంకరయ్య, ఏఈఈ సత్యనారాయణస్వామిలు రహదారిని కొలిచారు. కన్నెపల్లి నుంచి ఊరట్టం క్రాస్‌రోడ్డు వరకు ఉన్న 1320 మీటర్ల మార్గాన్ని తారు రోడ్డుగా మార్చనున్నట్లు డీఈఈ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. దీనివల్ల జాతర సమయంలో నిత్యం కాలినడకన వచ్చిపోయే పూజారులు, వారి ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.



ప్రస్తుత రహదారి



నిధులు రోడ్ల పాలు

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

15లోగా పనులన్నీ పూర్తి చేయాలి

జయశంకర్ జిల్లా కలెక్టర్ మురళి



మేడారం, న్యూస్‌టుడే: మేడారం మహా జాతర పనులన్నీ ఈనెల 15లోపు పూర్తిచేయాలని జయశంకర్ జిల్లా కలెక్టర్ మురళి అధికారులను ఆదేశించారు. మహాజాతర ఏర్పాట్లపై మంగళవారం మేడారంలోని ప్రభుత్వం అతిథిగృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు, ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్, డీఎఫ్‌వో రవికిరణ్, సీపీవో కొమురయ్య, డీపీవో చంద్రమౌళి, దేవాదాయశాఖ కమిషనర్ రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కాక లింగయ్య హాజరయ్యారు. జాతర ప్రారంభానికి ఇంకా 28 రోజుల వ్యవధి మాత్రమే ఉన్న విషయాన్ని అధికారులందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికే భక్తుల రాక పెరిగిందన్నారు. నీటిపారుదల, ఎన్పీడీసీఎల్, పంచాయతీరాజ్, గిరిజనసంక్షేశాఖ, ఆర్టీసీ, దేవాదాయశాఖల పనులు పురోగతిలో ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి పనులతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. పోలీసు, అటవీశాఖాధికారులు సంయుక్తంగా పని చేసి భక్తులకు ఉపయోగపడేలా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు విడిది చేస్తున్న ప్రాంతాలలో నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. మేడారం పరిసరాలలో అధిక వెలుగులు ఇచ్చే దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్నానఘట్టాలపై షవర్లు ఎక్కువ సంఖ్యలో పెట్టాలన్నారు. ప్రత్యేక రోజుల్లో బస్సు సర్వీసులు పెంచాలన్నారు. గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ వస్తున్న క్రమంలో పూర్తిదశలో ఉన్న పనులకు తది మెరుగులు దిద్దాలన్నారు. జాతర పరిసరాలను శుభ్రంగా మార్చాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ అధికారుల కేలండర్లను ఆవిష్కరించారు. నూతనసంవత్సరం కేకు కోసి అధికారులందరికీ పంచి పెట్టారు. సమావేశంలో సర్పంచి గడ్డం సంధ్యారాణి, ఈఈలు నిర్మల, సత్యనారాయణ, కోటిరెడ్డి, కృష్ణకుమార్, డీఎంహెచ్‌వో అప్పయ్య, ఎక్సైజ్ సూపర్‌టెండెంట్ శశీధర్‌రెడ్డి, డీఈఈలు భాస్కర్, శంకర్, మధుకర్, డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, సీఐ బాలాజీ, ఎస్సై కర్ణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

మేడారం, న్యూస్‌టుడే: జాతరకు వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది స్నానఘట్టాల వద్దకు వస్తుంటారని, ఇక్కడి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జయశంకర్ డీపీవో చంద్రమౌళి అన్నారు. స్థానిక పంచాయతీ అధికారి సుభాన్ ఇతర సిబ్బందితో కలిసి జంపన్నవాగు పరిసరాలను ఆయన పరిశీలించారు. జంపన్నవాగు వెంబడి ఉన్న స్నానఘట్టాలపై ఎక్కడ కూడా మట్టి, చెత్త, తలనీలాలు, కొబ్బరి చిప్పలు, చినిగిన గుడ్డలు, మద్యం సీసాలు ఉండకుండా చూడాలన్నారు. మెట్లను స్వీపర్లతో ఊడిపించి, నీటితో కడగించాలన్నారు. నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. దీనివల్ల నీరసంగా ఉన్న భక్తులు కొద్దిసేపు మెట్లపైనే విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. స్నానఘట్టాల వెంబడి ఎక్కువ మంది కూలీలు, పర్యవేక్షణ సిబ్బంది, అధికారులను నియమిస్తామన్నారు.



స్నానఘట్టాలను పరిశీలిస్తున్న అధికారులు

కొనసాగుతున్న భక్తులరాక

మేడారం,న్యూస్‌టుడే: మేడారం సమ్మక్క,సారలమ్మ దేవతలను దర్శించుకునేందకు మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జాతర సమయంలో ఉండే రద్దీని తట్టుకోలేని భక్తులు ముందస్తుగా మేడారం వస్తున్నారు. వచ్చిన భక్తులందరూ జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి చిన్నారుల తలనీలాలర్పించారు. గద్దెల వద్దకు వచ్చి ఎత్తుబెల్లం, ఒడిబియ్యం, పూలు పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



నిత్యసాధనతో క్రీడాకారులుగా ఎదగాలి

జయశంకర్ జిల్లా ఎస్పీ భాస్కరన్

కాటారం,న్యూస్‌టుడే: ఉజ్వల భవిష్యత్తు కోసం చదువులో మంచి ప్రతిభ కనబరచాలన్నా. .నిత్య జీవితంలో ఉత్సాహంగా ఉండడంతోపాటు ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని గడిపేందుకు ఆటలు ఊపిరి పోస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆర్.భాస్కరన్ పేర్కొన్నారు. కాటారం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మేడిపల్లిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ (బాలికలు) పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రి, దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన, పాఠ్యపుస్తకాల్లో పొందుపరిచిన విషయాలు మాత్రమే తెలుసుకోగలుగుతామని, మంచి ఆలోచనా శక్తితోపాటు మానసిక సామర్థ్యం, శారీరక సమతుల్యం, సమన్వయం, పోటీతత్వం, జట్టు స్ఫూర్తి మాత్రం ఆటల్లోనే లభిస్తాయన్నారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు ఆస్వాదించడంతోపాటు ఆనందించాలన్నారు. ఇందుకోసం ప్రతి విద్యార్థి బాల్యదశ నుంచే చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల ద్వారా మేధా సంపత్తితోపాటు మానసిక పరిపక్వత, ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు. దీంతో రెండు గంటల్లో నేర్చుకునే విషయాలను క్రీడల సాధన ద్వారా కేవలం గంటలోనే తెలుసుకునే వీలుంటుందన్నారు. దొరికిన ఏ కొద్ది సమయాన్ని వృధా చేయకుండా నిత్య సాధనతో భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతోపాటు సమాజంలో నేర్చుకోవాల్సిన పలు అంశాలపై బాలికలు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం ఇక్కడి పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు సామాజిక అంశాలపై బాలికలకు తర్ఫీదునివ్వడం అభినందనీయమన్నారు. కార్పోరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సాధించలేని ఘనత, ఈ ప్రాంతంలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులు, విదార్థినులు సాధిస్తున్నారని కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాదరావు అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని నిరుపేద యువతీ, యువకులను ప్రోత్సహించేందుకు యువత 'మేలుకో.! ఓ యువత మేలుకో..!!' అన్న నినాదంతో 'యువ సమ్మేళనము-2018' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఇటీవల నిర్వహించిన మండల, జోనల్, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన బాలికలకు క్రీడా దుస్తులతో పాటు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కరన్ తోపాటు డీఎస్పీ కేఆర్‌కే ప్రసాదరావును పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. కార్యక్రమంలో కాటారం, మహదేవపూర్ సీఐలు శంకర్‌రెడ్డి, రమేశ్, జడ్పీటీసీ సభ్యుడు నారాయణ రెడ్డి, ఎస్సై జహీర్‌ఖాన్, ప్రధానాచార్యులు రవిశంకర్, హేమంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కరన్

రైలులో గుండెపోటుతో బాపట్ల వాసి మృతి

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: గూడూరు-సికింద్రాబాద్ సింహపురి ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మరుగుదొడ్డిలోకి వెళ్లి అక్కడే కుప్పకూలి మృతిచెందిన హృదయ విదారక సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వరంగల్ జీఆర్పీ సీఐ వెంకటరత్నం కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా బాపట్లలోని మహాత్మాజీపురానికి చెందిన కోట కృష్ణారెడ్డి (72) సికింద్రాబాద్ బోడుప్పల్‌లో ఉంటున్న చిన్న కుమారుడు సూరిబాబు ఇంట్లో అయ్యప్ప పడిపూజకు హాజరవ్వాలని సోమవారం రాత్రి గూడూరులో సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో జనరల్ బోగీ ఎక్కారు. రైలు మంగళవారం తెల్లవారుజామున ఖమ్మం స్టేషన్ దాటిన తర్వాత మరుగుదొడ్డిలోకి వెళ్లిన కృష్ణారెడ్డి అక్కడే కుప్పకూలిపోయి మృతిచెందారు. తోటి ప్రయాణికులు చూసి రైల్లోని గార్డుకు సమాచారం ఇవ్వగా ఆయన వరంగల్ స్టేషన్ డిప్యూటీ ఎస్ఎస్‌కు ఈ విషయాన్ని చేరవేశారు. ఈ మేరకు జీఆర్పీ ఏఎస్సై పరుశురాములు, ఆర్పీఎఫ్ ఏఎస్సై అశోక్‌సింగ్ రైలు వరంగల్‌కు రాగానే జనరల్ బోగీ మరుగుదొడ్డిలోని కృష్ణారెడ్డి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రికి తరలించి బాపట్లలోని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వరంగల్‌కు కుటుంబ సభ్యులు వచ్చాక శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని అప్పగించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



రైల్లోని మరుగుదొడ్డిలో మృతిచెందిన కృష్ణారెడ్డి

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగ మని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది
- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి


నరేశ్ మృతదేహం

కడిపికొండ(కాజీపేట రూరల్), న్యూస్‌టుడే: వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ చెరువు కట్ట సమీపంలో అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కథనం ప్రకారం... కడిపికొండ బార్‌లో వెయిటర్‌గా పనిచేసే బదావత్ నరేశ్(18) సోమవారం రాంపూర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం కడిపికొండలోని చెరువు కట్టపై పడి ఉండగా సంపత్‌రెడ్డి అనే వ్యక్తి చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు విషయాన్ని మృతుడి కుటుంబసభ్యులకు తెలియజేశారు. మద్యం మత్తులో శ్వాస ఆడక మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్..

మడికొండ, న్యూస్‌టుడే: లారీ కిందపడి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్ సోమవారం రాత్రి మృతిచెందాడు. వరంగల్ అర్బన్ జిల్లా మడికొండ పోలీసుల కథనం ప్రకారం.. గత నెల 31న రాత్రి 8.30 గంటలకు కడిపికొండ వంతెనపై నుంచి ఖమ్మం వెళ్తున్న లారీ.. మరమ్మతులకు గురైంది. దీంతో రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్ బాబు(36) కిందకు దిగి, మరమ్మతులు చేస్తున్న క్రమంలో లారీ ముందుకు కదిలి బాబు కాళ్లపై నుంచి వెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ అతడిని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి..

మహమ్మదాపురం(దుగ్గొండి), న్యూస్‌టుడే: తండ్రి మందలించాడనే కోపంతో మహమ్మదాపురం గ్రామానికి చెందిన మిట్టగడపల ప్రశాంత్ (24) అనే యువకుడు ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, తీవ్రగాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎస్సై భాస్కర్‌రెడ్డి కథనం ప్రకారం... ఏపని చేయడం లేదని మందలించడంతో మనస్తాపం చెందిన ప్రశాంత్ తన తండ్రిని బెదిరించేందుకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఫ్లెక్సీ ధ్వంసంపై కేసు నమోదు

తిమ్మంపేట(దుగ్గొండి),న్యూస్‌టుడే: తిమ్మంపేటలో పల్లెప్రగతి యాత్ర సందర్భంగా దండు మురళీ మోహన్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని అదే గ్రామానికి చెందిన పాలబోయిన శివలు చించి, ధ్వంసం చేశారని ఫిర్యాదు చేయడంతో బాధ్యులైన తెప్ప రాజు, శివలపై కేసునమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు.

జనగామలో దొంగనోట్ల కలకలం!

☛ వారం రోజుల క్రితం వ్యాపారికి ఇచ్చిన మహిళ

☛ పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు?

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జిల్లా కేంద్రంలో దొంగ నోట్లు చెలామణి వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. దొంగ నోట్ల తయారీ, చెలామణికి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అయితే విచారణ పూర్తయ్యే వరకు వివరాలు వెల్లడించడానికి పోలీసులు ఇష్టపడటం లేదు. జనగామ పట్టణం పోస్టాఫీస్ రహదారి వైపున గ్రంథాలయం పక్కన ఉన్న ఓ గాజుల విక్రయ దుకాణానికి డిసెంబర్ 28న కారులో వచ్చిన ఓ మహిళ రూ.100 విలువ చేసే గాజులు కొనుగోలు చేసి, రూ.2వేల నోటు ఇచ్చి మిగతా చిల్లర తీసుకుని వెళ్లింది. తర్వాత వ్యాపారి ఆ నోటు నకిలీదని గుర్తించి ఆందోళన చెందాడు. ఈ విషయం స్థానిక పోలీసులకు తెలియజేశారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలించి, కారులో వచ్చిన మహిళను నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో దొంగనోట్లు చెలామణిలో ప్రమేయం ఉన్న పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులను సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. వారి నుంచి ఒక ప్రింటర్, స్కానర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పత్తి తూకంలో మోసం

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: వరంగల్ ఎనుమాముల పత్తియార్డు తూకాల్లో మోసం వెలుగుచూసింది. ఓ దడువాయి కార్మికుడు చేతివాటం ప్రదర్శించడంతో 10 కిలోల పత్తి వజనులో తేడా బయటపడింది. గొర్రెకుంటకు చెందిన ఓ జిన్నింగ్ మిల్లు యాజమాని కొనుగోలుచేసిన పత్తిని తూచే క్రమంలో దడువాయి కార్మికుడు తప్పుడు మార్గంలో వెళ్లాడు. ఈ విషయం వెలుగుచూడడంతో పత్తి యార్డు పర్యవేక్షకులు మార్కెట్ కార్యదర్శి పాలెపాక నిర్మల దృష్టికి తీసుకెళ్లారు. సదరు దడువాయిపై చర్యలకు పత్తియార్డు పర్యవేక్షకులు సిఫారసు చేసినట్లు తెలిసింది. దీంతో దడువాయి లైసెన్సును వారం రోజుల పాటు సస్పెండ్ చేసేందుకు మార్కెట్ అధికార యంత్రాంగం సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.

కాసుల కోసం కాల యములై..!

☛ వృద్ధులను కడతేర్చిన వైనం

☛ కలకలం రేపిన దంపతుల హత్య


ఎల్లయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీసీపీ వెంకటరెడ్డి, ఏసీపీ, ఇన్‌స్పెక్టర్

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: ఆశ అందలం ఎక్కాలని చూస్తే.. బుద్ధి బురదలో కాలు వేయాలని చూస్తుందని అంటారు పెద్దలు. సరిగ్గా అలాంటి ఆశతోనే విచక్షణ మరిచి వృద్ధ దంపతులను హత్యచేశారు. క్రూర మృగాలు సైతం తమవారికి అపాయం ఎదురైతే ప్రాణాలొడ్డి పోరాడి కాపాడుకుంటాయి. ఎందుకంటే వాటికి ఆశ ఉండదు. మమకారం ఉంటుంది. ఆలోచించడానికి మనిషికి విచక్షణ ఇస్తే.. ఆశ మనసులేనివాడిని చేస్తోంది. ఫలితంగా మానవత్వం మంటగలిచిపోతుంది. సమాజంలో మాయని మచ్చలా చోటు చేసుకున్న సంఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట మండలం సోమిడిలో వృద్ధ దంపతుల హత్య కలకలం రేపింది. ఎదురించే శక్తి, ధైర్యం ఉందని బంధువులు చెబుతున్నారు. ఇంట్లో పెంపుడు కుక్క కూడా ఉంది. ఇది దారిన ఎవరైనా వెళ్తేనే అరిచి రాద్ధాంతం చేస్తుంది. అలాంటిది ఇంట్లోకి ఇతరులు వచ్చి హత్య చేస్తుంటే ఊరుకుంటుందా?.. కచ్చితంగా తెలిసిన వారు, ఆ ఇంటితో అనుబంధం ఉన్నవారే ఈ ఘటనకు పాల్పడ్డారనడానికి నిదర్శనంగా నిలుస్తుంది. డబ్బుల, ఆస్తి కోసమే వృద్ధులను నిర్దాక్షిణ్యంగా చంపేశారని సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు అభిప్రాయపడ్డారు. గత నాలుగు రోజులుగా మృతుడి రెండో కుమారుని ఇంట్లో డబ్బుల విషయమై గొడవలు కూడా చోటు చేసుకున్నాయని సమాచారం.

కాసుల కోసమే..

సోమిడికి చెందిన సుంచు ఎల్లయ్య డీజిల్‌షెడ్‌లో రైల్వే ఉద్యోగిగా పని చేసి పదేళ్ల కిందట ఉద్యోగ విరమణ చేశారు. ఇతని మొదటి భార్య మరణించగా, తోడు కోసం పూలమ్మను రెండో వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు సుంచు రమేష్, శ్రీనివాస్, తిరుపతి ముగ్గురు కుమారులు. రెండో భార్యకు సంతానం లేదు. అందరికీ వివాహమై వేర్వేరుగా ఉంటున్నారు. పెద్ద కుమారుడు ఆర్టీసీలో తాత్కాలిక ఉద్యోగిగా, రెండో కుమారుడు శ్రీనివాస్ తాత్కాలిక ఆర్టీసీ డ్రైవరుగా, మూడో కుమారుడు తిరుపతి చిన్న చితక పనులు చేస్తూ బతుకుతున్నారు. వీరందరికీ తండ్రి పెద్ద ఇల్లు కట్టించి అందులో వేర్వేరు గదులను కేటాయించగా, అందులో ఉంటున్నారు. మృతుడు ఎల్లయ్యకు అన్నదమ్ముల వారసత్వంగా వచ్చిన ఎకరం భూమి ఉంది. ప్రస్తుతం ఎల్లయ్య, పూలమ్మ సొంతంగా నిర్మించుకున్న ఇంట్లోనే ఉంటున్నారు. ఇటీవల ఒక భూమికి సంబంధించిన డబ్బులు ఎల్లయ్య ఇంట్లో ఉన్నట్లు తెలిసింది. స్వతహాగా వాగ్దాటి, కస్సీ పోటీదారుడైన ఎల్లయ్య వృద్ధాప్యంలో సైతం ఇద్దరిని

పథకం ప్రకారమే..?

డబ్బుల విషయమై కొన్ని రోజులుగా కుటుంబంలో సాగుతున్న అంతర్గత గొడవలే హత్యకు దారితీసినట్లు తెలుస్తుంది. వృద్ధుల్ని లక్ష్యంగా చేసుకొని పథకం పన్నినట్లు సంఘటన తీరు వెల్లడిస్తుంది. సాక్ష్యం లేకుండా చేయడం కోసం అతని భార్య పూలమ్మను కూడా హతమార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు అరవకుండా దిండులు పెట్టి కత్తితో విచక్షణ రహితంగా పొడిచారు. వృద్ధురాలిని పొడిచి చంపితే ప్రాణాలు కాపాడుకోవడానికి బయటకు వెళ్లగా ఇటుకతో కొట్టి మరి చంపారు. తల, పొట్ట, మెడ భాగంలో కత్తిపోట్లు ఇద్దరికి ఐదు నుంచి పది వరకు ఉన్నాయి. తీవ్ర రక్తస్రావంలో దంపతులు ఇద్దరు శ్వాస విడిచినట్లు తెలుస్తుంది. హత్య జరిగిన దంపతుల ఇల్లు, కుమారుల ఇంటికి దగ్గరగా ఉంది. గేటు, నేలపై రక్తపు మరకలు పడి ఉన్నాయి. పోలీస్ డాగ్ స్క్వాడ్ సైతం నేరుగా రెండో కుమారుడి ఇంటికి వెళ్లింది. వేలి ముద్రలు, ఇతర ఆధారాలు పోలీసులు సేకరించారు. హత్యకు ముందు సెల్‌ఫోన్‌లో వచ్చిన కాల్స్‌ను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.

రెండో కుమారుడు, మనుమడిపై ఫిర్యాదు

సుంచు ఎల్లయ్య రెండో కుమారుడు శ్రీనివాస్, మనవడు అఖిల్‌పై మృతురాలి సోదరుడు సారయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బుల కోసమే దారుణ హత్యకు పాల్పడినట్లు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆస్తి, కుటుంబ తగాదాలతోనే హత్య చేసినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు డీసీపీ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అన్ని కోణాల్లో దర్యాప్తును చేపట్టినట్లు ఆయన వివరించారు. సంఘటనా స్థలాన్ని కాజీపేట ఏసీపీ సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ అజయ్, సంతోష్ సందర్శించి హత్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించారు. ఇంకా కొంతమందిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. నిందితులు ఎవరనేది ఒకటి, రెండు రోజుల్లో వెల్లడించే అవకాశమున్నట్లు పోలీసులు తెలిపారు.


రెండో కుమారుడు శ్రీనివాస్ ఇంటికి తీసుకెళ్లిన పోలీస్ డాగ్

రోడ్డు ప్రమాదంలో గృహిణి మృతి

☛ బైకును ఢీకొన్న లారీ

☛ భార్య దుర్మరణం.. భర్తకు గాయాలు


మృతిచెందిన రమను లేపేందుకు ప్రయత్నిస్తున్న భర్త


రమ మృతదేహం

కార్పొరేషన్ రోడ్డు (మట్టెవాడ), న్యూస్‌టుడే: వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన రహదారిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గృహిణి దుర్మరణం చెందగా ఆమె భర్తకు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోబుట్టువు చూడడానికి భర్తతో కలిసి వెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఆమె సంఘటన స్థలంలో మృతి చెందింది. మట్టెవాడ పోలీసుల కథనం మేరకు వరంగల్ హంటర్‌రోడ్డులోని బృందావనకాలనీకి చెందిన శ్రీరామోజు మధుసూదన్, రమ (44) దంపతులు ద్విచక్ర వాహనంపై ఎంజీఎం ఆసుపత్రికి వెళ్తున్నారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న అక్కను చూడాలని రమ భర్తతో కలిసి వెళ్తున్న క్రమంలో మహా నగరపాలక సంస్థ ప్రధాన రహదారిలో ములుగురోడ్డు వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో తలకు బలమైన గాయమవడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. గాయాలైన భర్త ఫిర్యాదుమేరకు ప్రమాదానికి కారణమైన నల్గొండ జిల్లాకు చెందిన లారీడ్రైవర్ సోమారం నర్సింహపై కేసు నమోదుచేసినట్లు సీఐ చెప్పారు.

అరచేతిలో ప్రాణాలు..

హంటర్‌రోడ్డు నుంచి పోతనరోడ్డు, జెమిని థియేటర్, కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం మార్గాల్లో ప్రయాణం గాలిలో దీపంగా మారుతోంది. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో లారీలు అతివేగంతో దూసుకెళ్తుండటంతో ప్రయాణికులు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకొని వెళ్లాల్సివస్తోంది. భద్రతాపరమైన చర్యలు లోపించడం, ట్రాఫిక్ పోలీసుల సూచనలను భారీ వాహనదారులు పట్టించుకోకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

యువతిని వేధించిన కానిస్టేబుల్‌పై కేసు

కొత్తగూడ, న్యూస్‌టుడే: కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన ఓ యువతిని లైంగికంగా వేధించిన కానిస్టేబుల్ ఆలూరి కుమారస్వామిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాధిరెడ్డిపల్లికి చెందిన కుమారస్వామి సత్తుపల్లిలోని గిరిజన బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఇదే మండలం గోపాలపురం గ్రామానికి చెందిన యువతిని లైంగికంగా వేధింపులకు గురిచేయడంతో ఆమె కుటుంబసభ్యులు కానిస్టేబుల్‌పై కొత్తగూడ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కుమారస్వామిపై లైంగిక వేధింపుల కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ట్రాక్టరు కింద పడి బాలిక మృతి

లక్ష్మీపురం(మహబూబాబాద్ క్రైం), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ట్రాక్టర్ కింద పడి మూడేళ్ల బాలిక దుర్మరణం చెందింది. రూరల్ ఎస్సై జితేందర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణ అనే వ్యక్తి కూతురు అక్షిత(3) మంగళవారం సాయంత్రం ట్రాక్టరు ముందు ఆడుకుంటోంది. విష్ణు అనే ఐదేళ్ల బాలుడు టూల్‌బాక్స్‌లో ఉన్న ట్రాక్టరు తాళం తీసి ఇంజను స్టార్ట్ చేశాడు. గేర్‌లో ఉండటంతో ఒక్కసారిగా ట్రాక్టర్ ముందుకు వెళ్లింది. ఇక్కడ ఆడుకుంటున్న అక్షిత అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసినట్లు ఎస్సై జితేందర్ తెలిపారు.

BANK EXAMS

GENERAL AWARENESS

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?

★ Bank of Maduhra Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

పొగమంచు కాదు మిత్రమా..
ప్రమాదంలో పడతావు సుమా

వరంగల్‌లోని లేబర్‌కాలనీ నుంచి ఎనుమాములకు వెళ్లే రహదారిలో చురకత్తుల్లా తేలిన కంకరరాళ్లు ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. పాదచారులతో పాటు ద్విచక్ర వాహనదారుల ప్రయాణం నరకప్రాయంగా మారింది. గతంలో గుంతలను పూడ్చేందుకు మట్టిని పోయడంతో వాహనాల రాకపోకలతో అది కాస్త రోడ్డుకు ఇరువైపులా చేరి దుమ్ములా లేస్తోంది. చుట్టుపక్కలవారికి శాపంగా మారింది. ఈ మార్గాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి రూ.20 కోట్లు కేటాయిస్తున్నట్లు మేయర్ గత ఏడాది నవంబరులో ప్రకటించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై నిధులున్నా పనుల ప్రారంభంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. ఫలితంగా స్థానికులకు ఇబ్బందులు తప్పడంలేదు.


సాయిగణేశ్ కాలనీలో రేగుతున్న దుమ్ములో ముక్కు మూసుకుంటున్న స్థానికుడు

చిత్రాలు: ఆవుల సంపత్


వివేకానందకాలనీలో లారీ వెనుకంతా దుమ్మే..


ఎస్సార్‌నగర్‌లో కంకరతేలిన రోడ్డు

82 మంది హాకర్ల అరెస్టు

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: వరంగల్ రైల్వేస్టేషన్ ఆవరణతో పాటు వివిధ రైళ్లలో తినుబండారాలను అనధికారికంగా విక్రయిస్తున్న 82 మంది హాకర్లను వరంగల్ ఆర్పీఎఫ్ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. 'రైల్వేస్టేషన్‌లో ఆకలి కేకలు' శీర్షికన మంగళవారం 'ఈనాడు' నగర పత్రిక 16వ పేజీలో ప్రచురించిన కథనంతో అధికారులు స్పందించారు. ఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పలు రైళ్లతో పాటు ప్లాట్‌ఫాంపై ఆహార పదార్థాలను విక్రయిస్తున్న దాదాపు 82 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని కాజీపేటలోని రైల్వే కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా రూ. 24,600 జరిమానా విధించినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: దిల్లీ, చెన్నై మార్గంలో ప్రయాణించే పలు రైళ్లు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రావాల్సిన పుదుచ్చేరి-దిల్లీ పాండిచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు 18 గంటలు ఆలస్యంగా నడిస్తూ మంగళవారం ఉదయం వెళ్లింది. సోమవారం రాత్రి 8.30 గంటలకు వరంగల్ రావాల్సిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ మంగళవారం ఉదయం 9 గంటలకు వచ్చి వెళ్లింది. దిల్లీ-త్రివేండ్రం కేరళ ఎక్స్‌ప్రెస్ వరంగల్‌కు ఉదయం 11 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 4.40 గంటలకు వచ్చింది. దిల్లీ-విశాఖపట్నం ఏపీ ఏసీ ఎక్స్‌ప్రెస్ వరంగల్ స్టేషన్‌కు ఉదయం 7.30 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 12.50 గంటలకు వచ్చింది. ఇలా ఈ మార్గంలో పలు రైళ్లు గంటలకొద్దీ ఆలస్యంగా నడుస్తున్నాయి. దిల్లీ, చెన్నై మార్గంలో ప్రయాణించే రైళ్లకు పొగమంచు కారణంగా సిగ్నళ్లు సరిగా కనిపించక ఆలస్యంగా నడుస్తున్నట్లు స్థానిక రైల్వేస్టేషన్ అధికారులు తెలిపారు. ఆయా రైళ్ల కోసం వచ్చిన ప్రయాణికులతో పాటు శబరిమల వెళ్లే అయ్యప్పస్వాములు రైల్వేస్టేషన్‌లో పడిగాపులు పడుతున్నారు.

డీఎంహెచ్‌వోలో రాష్ట్ర బృందం తనిఖీలు

శివనగర్, న్యూస్‌టుడే: అర్బన్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాయంలో జాతీయ ఆరోగ్య మండలి నిధుల వ్యయంపై మంగళవారం హైదరాబాద్ నుంచి వచ్చిన ఎన్‌హెచ్‌ఆర్ఎం సభ్యులు రికార్డులు తనిఖీచేశారు. బృంద సభ్యులు శ్రీధర్, సూర్య రికార్డులను పరిశీలించి వివిధ ఆరోగ్య పథకాలకు వచ్చిన నిధులను అనుకున్న విధంగా ఖర్చుచేస్తున్నారా, ఆయా వివరాలను సక్రమంగా రికార్డు చేస్తున్నారా అని ఆరాతీశారు. సక్రమంగా లేని వాటిని పరిశీలించి సరిచేసుకోవాలని సూచించారు. ఇవి సాధారణ తనిఖీలేనని అధికారులు చెబుతున్నారు. కాగా బుధవారం కూడా తనిఖీలు కొనసాగుతాయని కార్యాలయ ఉద్యోగులు తెలిపారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

ఆర్టీఏలో కార్డుల ముద్రణ ప్రారంభం

రంగశాయిపేట, న్యూస్‌టుడే: వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో వాహనాలను నడిపేందుకు అవసరమైన లైసెన్సులు, రిజిస్ట్రేషన్ కార్డుల ముద్రణ ప్రారంభమైంది. గత నెల 19న 'ఈనాడు'లో 'ఆర్టీఏలో నిలిచిన కార్డుల జారీ' శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. కార్డుల ముద్రణ నిలిచిపోవడంతో సకాలంలో వాహనదారుల అందడంలేదని కథనంలో వివరించడంతో ఉన్నతాధికారులు కదిలారు. మంగళవారం ముద్రణ సామగ్రి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. కార్యాలయంలో 20 రోజులుగా కార్డుల ముద్రణ, జారీ ప్రక్రియ నిలిచిపోవడంతో పెద్ద సంఖ్యలో లైసెన్సులు, రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, యాజమాన్య హక్కు పేరు మార్పిడులు చేసుకొన్న వాహనదారులకు కార్డుల పంపిణీ నిలిచిపోయింది. మంగళవారం ముద్రణ ప్రారంభించిన సిబ్బంది వాహనదారులకు త్వరితగతిన వాటిని జారీచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

నర్సంపేట

తెరపై ఈనాడు

నర్సంపేట, న్యూస్‌టుడే:
రామ్‌రాజ్‌: **2 కంట్రీస్**
జయశ్రీ: **MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)** అరవింద: **హలో!**

చోరీ యత్నంపై కేసు నమోదు

మగ్ధుంపురం(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: మగ్ధుంపురం గ్రామంలోని జాతీయ పురుషుల పొదుపు సంఘం కార్యాలయంలో సోమవారం రాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నించినట్లు ఎస్సై కె. జగదీశ్ తెలిపారు. దీనిపై సంఘం అధ్యక్షుడు కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గ్యాస్ సరఫరా



నర్సంపేట, న్యూస్‌టుడే: సర్వాపురంలోని ప్రీతి(భారత్) గ్యాస్ ఏజెన్సీ పరిధిలో జనవరి 1వ తేదీ వరకు నమోదు చేసుకున్న వారికి జనవరి 3న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. నమోదు కోసం 9515537583, 08718-297091 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో 9440156785 కాల్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. కొత్త కనెక్షన్లు, రెండో సిలిండరు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

★ నల్లబెల్లి మండల కేంద్రంలోని జ్యోతి(భారత్) గ్యాస్ ఏజెన్సీ పరిధిలో జనవరి 1వ తేదీ వరకు నమోదు చేసుకున్న వారికి జనవరి 3న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ మేనేజర్ శౌరెడ్డి చెప్పారు. నమోదు కోసం 08718-329049 నంబరులో సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో 9440156789 నంబరుకు కాల్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. కొత్త కనెక్షన్లు, రెండో సిలిండరు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

పట్టణ సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం

పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతున్నట్లు పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 5,6,7 వార్డుల్లో మంగళవారం పల్లెప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం సర్వాపురంలో నిర్వహించిన సభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పట్టణంలో మూడు వార్డులు చాలా వెనకబడి ఉన్నాయని కొన్ని వీధుల్లో సీసీ రహదారులున్నా ఇంకా 75శాతం అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రూ. కోటి రూపాయల నిధులు మంజూరు చేయించి ఆరు నెలల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించిన పైపులైన్ల పనులు, ట్యాంకు నిర్మాణాల పనులు పట్టణంలో చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ ఛైర్మన్ వెంకటనారాయణ, వైస్ ఛైర్‌పర్సన్ మునిగాల పద్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు రజిత, శ్రీనివాస్, రమాదేవి, అరుణ, రమేశ్‌ల తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు దర్జీలు వారి సమస్యలపై పెద్ది సుదర్శన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

నర్సంపేట, న్యూస్‌టుడే: కొత్త ఏడాదిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పరుస్తానని పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేటలో మంగళవారం పల్లెప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సర్వాపురంలో యువ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్‌ను కోసి నూతన సంవత్సర వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను యువజనులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మహేశ్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

యువత సన్మార్గంలో నడవాలి



మాట్లాడుతున్న ఎస్సై జగదీశ్

లింగగిరి(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: యువత సన్మార్గంలో నడవాలని చెన్నారావుపేట ఎస్సై కూచిపూడి జగదీశ్ అన్నారు. చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో సిద్దార్థ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ లేని జీవితం దారంలేని గాలిపటం లాంటిదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరితో స్నేహభావం పెంపొందించుకోవాలని కోరారు. ఈ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇవి సమాజాన్ని అవగతం చేసుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. చదువుతో పాటు చుట్టూ ఉండే సమాజంలో ఏం జరుగుతుందో, ప్రజల జీవన విధానం ఎలా ఉంటుందో తెలుస్తుందన్నారు. గ్రామాల్లో గుర్తుండే పనులు చేపట్టాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, సాక్షరభారత్ కోఆర్డినేటర్ నిజాముద్దీన్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు రామోహన్‌చారీ, గౌతమ్, రాజేశ్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వాయుపుత్ర ఆటో సంఘం అధ్యక్షుడిగా సోమ్లా

నర్సంపేట, న్యూస్‌టుడే: రెండు పడక గదుల ఇళ్ల పథకంలో అర్హులైన ఆటో డ్రైవర్లకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వాయుపుత్ర ఆటో సంఘం నూతన అధ్యక్షుడు గుగులోతు సోమ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నర్సంపేట బస్టాండ్ అడ్డాలోని వాయుపుత్ర ఆటో సంఘం ఎన్నిక మంగళవారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా సోమ్లా, ఉపాధ్యక్షుడిగా ఎల్లాగౌడ్, కార్యదర్శిగా సుమన్, కోశాధికారిగా రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా వెంకన్నతో పాటు మరో తొమ్మిది మందిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు చెప్పారు.

తెరాస గ్రామ కమిటీ ఎన్నిక

మంగళవారిపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: తెరాస గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ఇన్‌ఛార్జులు వల్లెపు శ్రీను, మేడిద మల్లయ్య తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మేకల కేశవులు, ప్రధాన కార్యదర్శిగా లింగయ్య, ఉపాధ్యక్షుడిగా బాబు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచి మంజుల, నేతలు పూల్యానాయక్, ఉపసర్పంచి దూడయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నెక్కొండ, న్యూస్‌టుడే: మండల మోటార్ రీవైండింగ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నూతన సంవత్సర కాలమానిని మంగళవారం ఎస్సై నవీన్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్సైని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మెకానిక్ వర్కర్లకు ప్రభుత్వం ఈఎస్ఐ కార్డులను అందించి, ఆర్థికాభివృద్ధికి రుణ సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జయరాం, వెంకటేశ్వర్లు, సారంగం, వివిధ గ్రామాల మెకానిక్ కార్మికులు పాల్గొన్నారు.

నాజీతండాలో పెద్ది పల్లె ప్రగతి నిద్ర

మంగళవారిపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: గ్రామ పరిధిలోని నాజీతండాలో మంగళవారం రాత్రి పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి పల్లెప్రగతి నిద్ర చేశారు. బుధవారం మంగళవారిపేట, బుధరావుపేట, మనుబోతులగడ్డల్లో పల్లె ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భరత్‌రెడ్డి, తెరాస మండలాధ్యక్షుడు ప్రకాశ్‌రావు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్టు అందజేత

దుగ్గొండి, న్యూస్‌టుడే: గర్భిణులు సుఖ ప్రసవాలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి కొమురయ్య సూచించారు. దుగ్గొండి పీహెచ్‌సీలో వెంకటాపురం గ్రామానికి చెందిన బాలింత మంద ప్రవళికకు కేసీఆర్ కిట్టు అందజేశారు. ఈసందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారి కొమురయ్య మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకున్న బాలింతకు కేసీఆర్ కిట్టుతో పాటు రెండు దఫాలుగా నగదు ప్రోత్సాహకం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టు వెంకట రమణ. ఏఎన్ఎం రత్నకళ, స్టాఫ్ నర్సులు సబిత, రాణి తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

జల్లి(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: మండలంలోని జల్లి గ్రామానికి చెందిన వాణి విద్యానికేతన్ విద్యార్థులు నర్సంపేటలోని శ్రీ రాజరాజేశ్వరీ అనాథాశ్రయం పిల్లలకు ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థులు తమ ఇరుగు పొరుగు వారి వద్ద నుంచి వసూలు చేసిన రూ. 6,516ను అనాథాశ్రయం నిర్వాహకులకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే దయాగుణాన్ని, తోటి వారికి సహాయపడే లక్షణం అలవరుచుకోవాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, డైరెక్టర్లు వీరస్వామి, భిక్షపతి ఉపాధ్యాయులు శ్రీనివాస్, రియాజ్, సంతోష్, రఘు, ప్రవీణ్, శోభారాణి, సాగరిక, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీఈఈ విజయ్

నర్సంపేట, న్యూస్‌టుడే: రైతులకు, ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పాటుపడాలని ఎన్‌పీడీసీఎల్ నర్సంపేట డీఈఈ విజయ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 1 నుంచి రైతులకు 24గంటల విద్యుత్తు సరఫరాకు కృషి చేసిన డిస్కం(విద్యుత్తు) ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంటు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నర్సంపేటలో తెరాసకావి ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు మంగళవారం సీఎం కేసీఆర్, ఎంపీ, కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీఈఈ విజయ్ మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్తు సరఫరా విషయంలో చిన్న సమస్య కూడా రాకుండా పని చేయాలన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రాంరెడ్డి, వీరప్రసాద్, నవీన్‌కుమార్, వెంకన్న, లియాకత్‌అలీ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ విశ్వనాథరావు మృతి తీరని లోటు

నర్సంపేట, న్యూస్‌టుడే: అధ్యాత్మిక, సామాజిక సేవాతత్పరులు డాక్టర్ విశ్వనాథరావు మృతి తీరని లోటు అని బ్రాహ్మణ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు, న్యాయవాది పింగిళి మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ విశ్వనాథరావు సామాజిక సంబంధిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. ఆయన మృతికి తమ సంఘం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

నర్సంపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటుకు పార్లమెంటులో మంగళవారం బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నర్సంపేటలో ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రైవేటు వైద్యులు ఆసుపత్రుల్లో ఓపీ సేవలను నిలిపేసి నిరసన వ్యక్తంచేసినట్లు నర్సంపేట ఐఎంఏ శాఖా బాధ్యులు డాక్టర్ రాజేశ్వర్‌రావు, కార్యదర్శి డాక్టర్ రామకృష్ణారెడ్డి, కోశాధికారి డాక్టర్ వీఎం జయుడు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జాతీయ వైద్య కమిషన్ వైద్యుల వ్యక్తిగత పరువును తీసే విధంగా ఉందన్నారు. పేద రోగులకు కూడా ఈ బిల్లు నష్టాన్ని కలిగించేలా ఉందంటూ దీనిపై పునరాలోచన చేస్తే మంచిదన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

దుగ్గొండి, న్యూస్‌టుడే: ఈ-పాస్ యంత్రాలతో ఎరువులు విక్రయించకుంటే దుకాణదారుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని మండల వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. దుగ్గొండిలోని పరమేశ్వర ఎరువుల దుకాణంలో ఈ-పాస్ యంత్రాన్ని వ్యవసాయాధికారి దయాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జనవరి 1 నుంచి ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో ఈ-పాస్ యంత్రాలతో విక్రయాలు ప్రారంభించారు. దుకాణాల్లో అమర్చిన యంత్రాల పనితీరును తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి చందన, ఏఈవోలు ఊర్మిళ, విశ్వశాంతి తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలోని ఈ-పాస్ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఏవో

వినతిపత్రం అందజేత

అశోక్‌నగర్(ఖానాపురం), న్యూస్‌టుడే: గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులు సోమవారం గురుకులాల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్, ఉపాధ్యాయులు రాజు, వీరన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు.

మళ్లీ పాత గణాంకాలేనా?

శిస్తు పేరిట రూ. లక్షల మాయాజాలం!



పాకాల ఆయకట్టులోని పంట పొలాలు

ఖానాపురం, న్యూస్‌టుడే: పాకాల ఆయకట్టులో నీటి తీరువా వసూలు అధికారులకు కొంగు బంగారంగా మారింది. ఎప్పుడో 45 ఏళ్ల క్రితం నిర్వహించిన గణాంకాలకే రెవెన్యూ అధికారులు నీటితీరువా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో నీటి పారుదల అధికారుల లెక్కల ప్రకారం 18100 ఎకరాల సాగు విస్తీర్ణానికి నీటిని అందిస్తున్నట్లు చెబుతున్నారు. రెవెన్యూ గణాంకాల్లో 13500 ఎకరాలు మాత్రమే ఉన్నట్లుగా రికార్డులు చూపుతున్నాయి. రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారుల గణాంకాలతో వ్యవసాయ శాఖ ఇస్తున్న రాయితీలు, పథకాలు, ఎరువులతో ఇన్నాళ్లు నెట్టుకొచ్చారు.

గణాంకాల్లో భారీ వ్యత్యాసం: ఐబీ, రెవెన్యూ అధికారుల గణాంకాల ప్రకారంగా సుమారుగా 5400 ఎకరాలు అధికారికంగానే వ్యాత్యాసం ఉంది. కానీ పాకాల నీటి వినియోగం ప్రకారంగా అధికారిక, అనధికారిక ఆయకట్టుకు కలిపి 30వేల ఎకరాలకు నీరు అందుతుందని నీటి పారుదల అధికారులు చెబుతున్నారు. అధికారికంగా ఉన్న 18100 ఎకరాలతో పాటు మిగతా పూర్తి ఆయకట్టుకు నీరు అందిస్తున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు నీటితీరువాను 13500 ఎకరాలకే అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఈ తీరువానే ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారు. ఏటా ఖరీఫ్‌లో ఎకరాకు రూ.200, యాసంగిలో రూ.150 వసూలు చేస్తున్నారు. దీంతో వాస్తవ ఆయకట్టుకు, అధికారిక ఆయకట్టుకు ఉన్న తేడాతో లక్షల రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరకుండా పోతుంది. ఇవన్నీ అధికారుల వ్యక్తిగత ఖాతాలోకి చేరుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వసూళ్లు ఇలా: పాకాల ఆయకట్టులోని నీరు పారిన ప్రతి ఎకరాకు రెవెన్యూ సిబ్బంది నీటి తీరువా వసూలు చేస్తారు. పాకాల ఆయకట్టులో పట్టేదారు పాసు పుస్తకాలు, 1బీ రికార్డులున్న పొలాలకు నీటితీరువా వసూలు చేయాలన్న రెవెన్యూ నిబంధనలను తుంగలో తొక్కి నీరు పారే ప్రతి సెంటు భూమికీ రైతుల నుంచి నీటితీరువా వసూలు చేస్తున్నారు. అసైన్డ్ భూములు, పోడుభూములు, లావాణీ పట్టా ఇలా ఎన్నిరకాల భూములున్నాయో అన్నింటికీ రైతులు నీటితీరువా చెల్లిస్తున్నారు.

నిధుల మాయాజాలం ఇలా: నీటితీరువా చెల్లించిన రైతుకు అసలు రశీదు ప్రతిని ఇస్తారు. అచ్చుకాగితం పెట్టి తీసుకున్న ప్రతి నగదును ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి. కానీ అనధికార ఆయకట్టు రైతులు చెల్లించే నగదుకు రశీదు కింద అచ్చు కాగితం పెట్టకుండా జాగ్రత్త పడతారు. రైతు మాత్రం చెల్లించిన నగదుకు రశీదు ఇచ్చారని సంతృప్తి చెందుతారు. కానీ ఆ రైతు కట్టిన నగదు ప్రభుత్వ ఖాతాకు జమ కాదు. ఇలా నిధుల మాయాజాలం జరుగుతోంది.

ఉన్నతాధికారులు చేస్తున్నదేమిటంటే:

ప్రతి వీఆర్వోకు ఏటా కొంత శిస్తు వసూలూ చేయాలని(అధికారిక ఆయకట్టు) ఖరీఫ్‌లో లక్ష్యం విధిస్తారు. సదరు వీఆర్వో వసూలు చేసి పనితనాన్ని పక్కాగా నిరూపించుకుంటారు. వీఆర్వోకు తన రెవెన్యూ పరిధిలో నీరు పారిన ప్రతి ఎకరాకు వసూలు చేస్తున్న సంగతి తెలుసా, తెలియదా అన్నది సమాధానంలేని ప్రశ్న. అయితే కొందరు అధికారులకు తెలుసుననే వాదన వినిపిస్తుంది. అందుకు ప్రతిగా ఉన్నతాధికారులు వచ్చినప్పుడు, రెవెన్యూ సభలు, సమావేశాలు జరిగినప్పుడు అయ్యే వ్యయాన్ని సదరు వీఆర్వోలు భరిస్తున్నారని అందుకే ఉన్నతాధికారులు సైతం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే పలువురు ఆరోపిస్తున్నారు.



అసైన్‌భూమికి నీటితీరువా తీసుకున్న రశీదు

పూర్తిస్థాయిలో వసూలేది?

ఏటా నిబంధనల ప్రకారంగా శిస్తు వసూలు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో వసూలు కావడంలేదు. మొత్తంగా ఎప్పుడో ఒకప్పుడు రైతు నుంచి తప్పకుండా బకాయిలు లేకుండా వసూలు చేయడం తప్పదని ఓ రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. పాకాల శిస్తు మాయజాలంలో అంతా అందరికీ తెలుసునని ఇవాళ కొత్తగా జరుగుతుందా అని ఓ అధికారి పేర్కొన్నాడు. గణాంకాలు ఏక రీతిగా ఉంటే వసూళ్లు కూడా అలాగే ఉంటాయనేది నిజం.

నూతన గణాంకాల వివరాలు అందలేదు: మర్కల రజని, తహసీల్దారు, ఖానాపురం



ఇప్పటి దాకా ఉన్న గణాంకాల ప్రకారమే శిస్తు వసూలు చేశాం. నీటితీరువాలో కొన్ని లొసుగులు ఉన్నట్లు తెలుస్తుంది. సమావేశాన్ని ఏర్పాటు చేసి తీరుతెన్నులు తెలుసుకుంటా. ఇటీవల ప్రభుత్వం నూతనంగా సర్వే చేపట్టారని తెలిసింది. కానీ ఆ వివరాలు అందలేదు. ఆ వివరాలు అందితే వాటి ప్రకారమే నీటితీరువా వసూలు చేస్తాం. రైతులకు ఇచ్చే రశీదులతో పాటు వీఆర్వోల వద్ద ఉండే వాటిని నిశితంగా పరిశీలిస్తాను. నిర్ణీత ఆయకట్టుకే శిస్తు వసూలు చేస్తాం.

నిధులు మాయమవుతున్నాయ్:

రెవెన్యూ లెక్కలు: 13500 ఎకరాలు	ఐబీ గణాంకాలు: 18100 ఎకరాలు
ఖరీఫ్‌లో వసూళ్లు: రూ.27లక్షలు	రూ. 36,20,000
యాసంగిలో గతేడాది సాగు 1100ఎకరాలు	1100ఎకరాలు
వసూళ్లు: రూ. 16.65లక్షలు	రూ. 16.65లక్షలు

- అధికారిక+అనధికారిక ఆయకట్టు: 30 వేల ఎకరాలు
- 30వేల ఎకరాలకు ఖరీఫ్ శిస్తు: రూ. 60లక్షలు
- మొత్తం వసూలు చేస్తున్న శిస్తు :రూ. 60లక్షలు
- అధికారికంగా ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నది: రూ. 27లక్షలు

ప్రజలతో స్నేహంగా మెలగాలి



పోలీసులకు సూచనలిస్తున్న సీఐ

నెక్కొండ, న్యూస్‌టుడే: పోలీసులు ప్రజల పట్ల స్నేహభావంతో మెలగాలని సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసులు మారాలన్నారు. ప్రజలకు పోలీసుల పట్ల భరోసా కల్పించేలా ఉండాలన్నారు. గ్రామాల్లో నేరాల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సీఐతో పాటుగా ఎస్సై నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 30 వేల పరిహారం అందించాలి

నల్లబెల్లి, న్యూస్‌టుడే: నష్టపోయిన పత్తి రైతుకు ఎకరాకు ముప్పై వేల చొప్పున పరిహారం చెల్లించాలని రైతు ఐకాస రాష్ట్ర కో-కన్వీనర్ మోర్తాల చందర్‌రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి పంటలకు గులాబీ రంగు పురుగు సోకి పూర్తిగా నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను, జాతీయ సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, నాగంపెల్లి వీరన్న, పెంతల కొంరారెడ్డి, పరికి కోర్నెల్, మనుగొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక

నల్లబెల్లి, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఏటా అందించే రాష్ట్ర స్థాయి అవార్డుకు నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉడుత రాజేందర్ ఎంపికయ్యారు. ఈ మేరకు సంబంధిత ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాల కన్వీనర్ వక్కల కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రాజేందర్ రుద్రగూడెం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారు. గత పదహారేళ్లుగా విద్యార్థులకు బోధనతో పాటు విద్యార్థుల నమోదు పెంచడం, మౌలిక వసతుల కల్పనతో పాటు మొక్కల పెంపకం వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. నేడు హన్మకొండలోని అంబేడ్కర్ భవన్‌లో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు చేతులమీదుగా అవార్డు, ధ్రువీకరణ పత్రం అందించనున్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై కళాకారుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కోలాట కళాకారులు

దుగ్గొండి, న్యూస్‌టుడే: ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించి వినియోగించుకోవాలని కోరుతూ దుగ్గొండిలో మహిళా కోలాట కళాకారులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో ఇంటింటికీ మరుగుదొడ్డి, ఇంకుడుగుంత నిర్మించి పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని కళాకారులు పాటలు పాడుతూ ప్రధాన రహదారుల గుండా రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి మరుగుదొడ్డి, ఇంకుడుగుంత నిర్మించుకోవాలని గ్రామస్థుల్లో అవగాహన కల్పించారు. సర్పంచి చందన, ఉపసర్పంచి అనసూయ, ఈవోపీఆర్డీ ఖాజామైనొద్దీన్, వ్యవసాయాధికారి దయాకర్, కోలాట బృంద నాయకులు మల్లమ్మ, స్వరూప, అయిలమ్మలు పాల్గొన్నారు.

దాతలకు సన్మానం

కోలాట కళాకారులకు ఏకరూప దుస్తులు, కోలలు, గజ్జెలు ఇతర సామగ్రి అందజేసిన దాతలు సర్పంచి ఆరెల్లి చందన, నరేందర్, ఉపసర్పంచి బొట్కె అనసూయ, సంజీవ దంపతులు, మాజీ సర్పంచి ఎరెల్ల బాబుకు జన్ను మల్లమ్మ కోలాట కళాకారుల బృందం శాలువాలు కప్పి సన్మానం చేశారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎంపీపీ అజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని సమస్త గ్రామాల షెడ్యూల్డ్ కులాల రుణాల లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 2016-2017 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్‌కు రూ.80,000 చొప్పున మంజూరు కాగా ఇందులో 10 మందికి వివిధ బ్యాంకుల ద్వారా లభించిన యూనిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాహితి మిత్ర, ఈవోపీఆర్డీ శంకర్, వైస్ ఎంపీపీ సారంగపాణి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మందపల్లి(దుగ్గొండి), న్యూస్‌టుడే: మందపల్లిలోని నిరుపేద బోదకాలు వ్యాధి గ్రస్తులకు యంగ్ ఇండియా రన్‌ఫర్ ఇండియా అధ్యక్షుడు బానోతు రేవంత్ మంగళవారం రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన జంపయ్య గత కొంతకాలంగా బోదకాలు వ్యాధితో పాటు పక్షవాతంతో మంచం పట్టారు. ఆయన భార్య అయిలమ్మ కూడా బోదకాలు వ్యాధితో ఇబ్బంది పడుతోంది. దీంతో వీరు ఏ పని చేయలేని స్థితిలో ఉండటంతో రేవంత్ స్పందించి ఆర్థికసాయం అందించారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి రమేశ్, యంగ్ ఇండియా రన్‌ఫర్ ఇండియా ప్రతినిధులు సాయి, వెంకన్న, రాకేశ్, యాకూబ్, వీరన్న, బాలవికాస ప్రతినిధి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

డప్పు, చెప్పు కళాకారులకు పింఛన్ ఇవ్వాలి

ఖానాపురం, న్యూస్‌టుడే: డప్పు చెప్పు కళాకారులకు నెలకు రూ. 2వేల పింఛన్ ఇవ్వాలని ఆ సంఘం మండల ఇన్‌చార్జి తడుగుల రాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 3న జిల్లా పాలనాధికారి కార్యాలయాల్లో నిర్వహించే ధర్నాకు డప్పు చెప్పు కళాకారులు హాజరై విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రెడ్లవాడ(నెక్కొండ), న్యూస్‌టుడే: మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంద మల్లయ్య(80) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అయన కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి, హరిప్రసాద్, అశోక్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధిలో ముందుంచాలి

ఖానాపురం, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేసి మండలాన్ని అభివృద్ధిలో ముందుంచాలని ఎంపీపీ రవీందర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అధికారులతో కలిసి నూతన సంవత్సర కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఏడాదిలోనూ సమష్టిగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బందితో, అశోక్‌నగర్‌లోని కస్తూర్బా విద్యాలయంలో జరిగిన వేడుకల్లోనూ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ శంకరీ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: రామకృష్ణ కళామందిర్: MCA మిడిల్ క్లాస్ అబ్బాయి
అశ్విని కళామందిర్: ఒక్క క్షణం, వెంకటేశ్వర కళామందిర్: 2 కంట్రీస్
పాలకుర్తి: తిరుమల పిక్చర్ ప్యాలెస్: MCA మిడిల్ క్లాస్ అబ్బాయి

పాలకుర్తి

గ్యాస్ సమాచారం

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరులోని తిరుమల భారత్‌గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 30వ తేదీవరకు బుక్‌చేసుకున్న వారికి ఏజెన్సీ పరిధిలోని తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ, కేసముద్రం, పాలకుర్తి మండలాల వినియోగదారులకు బుధవారం సిలిండర్లను సరఫరా చేస్తామని గ్యాస్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

పకడ్బందీగా రాయితీ విత్తన విక్రయాలు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంస్కరణలు చేపడుతోంది. పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా, ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం తదితర పనులు చేపడుతోంది. రైతులకు రాయితీ విత్తనాల విక్రయంలో అక్రమాలను అరికట్టేందుకు ఆన్‌లైన్ కూపన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. యాసంగి సీజన్‌లో రైతు సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాల్లో విత్తన విక్రయాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దుకాణదారులు రైతుల పేరిట క్వింటాళ్ల కొద్దీ రాయితీ విత్తనాలను పక్కదారి పట్టిస్తున్నారు. నూతన విధానంతో దీనికి అడ్డుకట్ట పడనుంది. ఇప్పటి వరకు వ్యవసాయాధికారులు జారీచేసిన కూపన్లతో ఆగ్రోస్, రైతు సహకార సంఘాల్లో రైతులు రాయితీ విత్తనాలను కొనుగోలు చేసేవారు. ఇకపై వారి పరిధిలోని క్లస్టర్ కేంద్రాల్లో గోదాముల వద్ద నేరుగా విత్తనాలను అందజేయనున్నారు. ఈ విధానంపై ప్రభుత్వం ఇప్పటికే సంబంధిత అధికారులకు శిక్షణ ఇచ్చింది.



ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తున్న ఆగ్రోస్ విక్రేత

అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు

ఆగ్రోస్, పీఏసీఎస్ ద్వారా విత్తనాల పంపిణీ

ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఆగ్రోస్, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా రాయితీ విత్తనాలను విక్రయిస్తున్నారు. గతంలో రైతులు ఏవో కార్యాలయంలో కూపన్లు తీసుకునేవారు. ఈ విధానంలో మండలానికి దూరంగా ఉన్న గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. రైతులు కార్యాలయానికి వచ్చిన సమయంలో వ్యవసాయాధికారి లేకపోవడంతో కూపన్లు పొందడానికి రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొనేది. రాయితీ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలను తీసుకెళ్లాలి. వ్యవసాయాధికారి వాటిని పరిశీలించి ప్రత్యేకంగా రూపొందించిన కిసాన్ వెబ్‌సైట్‌లో రైతుల పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంక్ ఖాతా వివరాలను నమోదు చేస్తారు. దీంతో రైతులకు సంబంధించిన సమగ్ర వివరాలు వెల్లడవుతాయి. రైతులకు ఉన్న భూమి, ఆయనకు అందజేసే విత్తనాల వివరాలను నమోదు చేయడంతో కూపన్ జారీ అవుతుంది. దీంతో పాటు రైతు చరవాణికి కూపన్ సంఖ్య వస్తుంది. ఆ సంఖ్యను విత్తన కేంద్రంలో చూపించి రాయితీని మినహాయించి ధర చెల్లిస్తే విత్తనాలు అందజేస్తారు. అయితే ఏ రోజు కూపన్ తీసుకుంటారో అదే రోజు విత్తనాలను తీసుకోవాలి. మరుసటి రోజు విత్తనాలను పొందాలంటే అది చెల్లుబాటు కాదు. ఒకసారి కూపన్లు పొంది విత్తనాలు తీసుకున్న రైతులు తిరిగి కూపన్లు, విత్తనాలు పొందేందుకు సాఫ్ట్‌వేర్ అనుమతించదు. ఈ విధానంతో ఏరోజు ఎంత మంది విత్తనాలు పొందారు, ఇంకా ఎంత నిల్వ ఉందనే వివరాలు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు తెలుసుకునే వీలుంటుంది.



తొర్రూరులోని ఆగ్రోస్ విత్తన కేంద్రం

ఆన్‌లైన్ కూపన్లతో రైతులకు మేలు

బానోతు వెంకన్న, మండల వ్యవసాయాధికారి



రాయితీ విత్తనాలను విక్రయించేందుకు ప్రభుత్వం ఈ యాసంగి నుంచి ఆన్‌లైన్ కూపన్లను ప్రవేశపెట్టింది. ఈ విధానంతో రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. మండల వ్యవసాయాధికారులకు ప్రభుత్వం యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను అందజేసింది. విత్తనాలు కావాల్సిన రైతుల వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే అది విత్తన విక్రయదారులకు చేరుతుంది. ఒక రైతుకు 5 ఎకరాల వరకు రాయితీ లభిస్తుంది. ఈ యాసంగి సీజన్‌లో వేరుసెనగ, పెసర్లు, కంది, వరి తదితర విత్తనాలను కూపన్లతో పంపిణీ చేశాం. అవసరమైన రైతులు పట్టాదార్ పాసు పుస్తకాలను తీసుకురావాలి.

లచ్చానాయక్ సేవలు మరువలేనివి



నివాళి అర్పిస్తున్న జంగా రాఘవరెడ్డి

రామన్నగూడెం(కొడకండ్ల), న్యూస్‌టుడే: రామన్నగూడెం పంచాయతీ ప్రథమ సర్పంచిగా లచ్చానాయక్ అందించిన సేవలు మరువలేనివని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లచ్చానాయక్ మృతదేహాన్ని మంగళవారం ఆయన సందర్శించి నివాళి అర్పించారు. మొండ్రాయిలో మృతి చెందిన బానోత్ రాములమ్మ, ఏడునూతులలో అంకటి వెంకన్న, టి.రామచారి, కె.అంజయ్యల కుటుంబాలను జంగా రాఘవరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

రేగుల(కొడకండ్ల), న్యూస్‌టుడే: పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని మండల తెరాస అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. రేగులలో రూ.7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. సర్పంచి ఎం.సోమయ్య, ఎంపీటీసీ సభ్యురాలు వి.రేణుక, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామోజీ, మండల తెరాస నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఫత్తేపురం(తొర్రూరు), న్యూస్‌టుడే: రైతులకు నిరంతర విద్యుత్తును సరఫరా చేయడాన్ని హర్షిస్తూ మంగళవారం ఫత్తేపురంలో మండల రైతు సమన్వయ సమితి సభ్యుడు ఇట్టె శ్యాంసుందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సదస్సులో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో తొర్రూరు పీఏసీఎస్ మండల ఉపాధ్యక్షుడు ప్రకాష్‌గౌడ్, రైతులు వాసుదేవరెడ్డి, నర్సయ్య, బక్కయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: దేవరుప్పులలో మంగళవారం జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడపంగి సైదులు.. మండల ఇంఛార్జిగా పడమటింటి దుర్గరాజును నియమించినట్లు మాదిగ విద్యార్థి సమాఖ్య మండల ఇంఛార్జి ఇటికాల మహేష్ తెలిపారు. దుర్గరాజు మాట్లాడుతూ చెప్పునకు, డప్పునకు ప్రభుత్వం రూ.2000 భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ, జోగు సుదర్శన్, చంత చిరంజీవి, చంత అనీల్, అంజయ్య పాల్గొన్నారు.

కుక్కలదాడిలో దూడల మృతి

పాలకుర్తి, న్యూస్‌టుడే: పాలకుర్తిలో మంగళవారం రైతు కొంగరి సమ్మయ్యకు చెందిన రెండు లేగ దూడలపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందాయి. దీనిపై సర్పంచిని వివరణ కోరగా కుక్కలు పట్టేవారికి సమాచారమిచ్చామన్నారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా చైతన్యవంతం కావాలి



మాట్లాడుతున్న ప్రకాశ్

పాలకుర్తి, న్యూస్‌టుడే: ముదిరాజ్‌లు రాజకీయంగా చైతన్యవంతం కావాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ అన్నారు. పాలకుర్తిలోని పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో మంగళవారం ముదిరాజ్ సంఘాల నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ప్రకాశ్ మాట్లాడుతూ రూ.10 కోట్లతో మత్స్యకారుల సంక్షేమ భవన నిర్మాణానికి త్వరలోనే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షుడు అశోక్, జిల్లా అధ్యక్షుడు గట్టయ్య, ప్రధాన కార్యదర్శి సదానందం, మండలాధ్యక్షుడు మాచెర్ల ఎల్లయ్య, నియోజకవర్గ ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు తరాల చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

ఏకేతండ(రాయపర్తి), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో నోముల రంగయ్య అన్నారు. ఏకేతండా లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కలకొట్ల చిరంజీవి మంగళవారం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి మూడు సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ప్రభాకర్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ పాల్గొన్నారు.



క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంఈవో రంగయ్య

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: దేవరుప్పులలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఎంఈవోగా అక్షయ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా శ్రావ్య, ఉపాధ్యాయులుగా శృతి, శిరీష, సాయిశ్రీజ, భవాని, శారద, అఖిల, చందు, ఉదయ్, వంశీ, సన్నీ, శ్రీకాంత్, నితిన్ వ్యవహరించారు. ఎంఈవో మేకల రవికుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, నర్సింహనాయక్, రజిత పాల్గొన్నారు.

వేతనంతో కూడిన సెలవులివ్వాలి

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: మన్‌పహాడ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీపీటీఎఫ్ మండల స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు రాపాక లక్ష్మణ్ తెలిపారు. 2016 వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, వేసవిలో పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని, లాంగ్వేజ్ పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ రావు, ఉపాధ్యక్షుడు పోకల రమేందర్, కార్యదర్శులు నర్సింహ నాయక్, రాజేందర్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: సింగరాజుపల్లిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. భూక్య రమేష్(24) మహబూబాబాద్ నుంచి హైదరాబాద్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా సింగరాజుపల్లి సమీపంలో వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. స్వల్ప గాయాలైన రమేష్‌ను 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గాంధీనాయక్ జన్మదిన వేడుకలు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ గాంధీనాయక్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో లంబాడా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి పంపిణీ చేశారు. రాజేందర్‌నాయక్, కాశీరాంనాయక్, శంకర్‌నాయక్, నరేష్‌నాయక్, విజయ్‌నాయక్ పాల్గొన్నారు.

పాలకుర్తి

రైతులకు అందుబాటులో జింక్

కొడకండ్ల,న్యూస్‌టుడే: రైతులకు పంపిణీ చేసేందుకు వ్యవసాయాధికారి కార్యాలయంలో రెండు టన్నుల జింక్ అందుబాటులో ఉందని వ్యవసాయాధికారిణి ఎస్‌.ప్రియదర్శిని తెలిపారు. జింక్ కావాల్సిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం, 1బి రికార్డు, బ్యాంకు ఖాతా నకలుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉపాధి పనుల్లో మరింత పారదర్శకత

శిలాఫలకాల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

కొడకండ్ల,న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పథకం పనుల్లో మరింత పారదర్శకత ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పని చేసిన ప్రదేశంలో పనుల వివరాలతో కూడిన శిలాఫలకాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీలు, జియోట్యాగింగ్ వంటి ఎన్ని సంస్కరణలు చేపట్టినా అక్రమాలకు అడ్డుకట్ట పడడం లేదు. అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టింది.

జిల్లాలోని 222 గ్రామాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పథకంలో 309368 మందికి జాబ్‌కార్డులు అందజేశారు. వీరు 10758 శ్రమశక్తి సంఘాలుగా వివిధ పనుల్లో పాల్గొంటున్నారు. ఇంకుడుగుంతలు, చెరువుల్లో పూడిక తీత, నీటితొట్టెలు, చెట్లపొదల తొలగింపు, హరితహారం, శ్మశానవాటికలు, సీసీ రోడ్ల నిర్మాణం తదితర పనులు చేస్తున్నారు. కొన్ని ప్రదేశాల్లో చేసిన పనులనే మళ్లీ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. కొన్ని చోట్ల పనుల్లో చోటు చేసుకున్న నాణ్యతా లోపాలు సామాజిక తనిఖీల్లో వెల్లడవుతున్నాయి. ఈ క్రమంలో ఉపాధిహామీ పనుల్లో మరింత పారదర్శకత కోసం పనులు జరిగే ప్రదేశాల్లో శిలాఫలకాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఫలకాలపై పనిపేరు, గుర్తింపు సంఖ్య, చేపట్టిన తేదీ, ఖర్చు మొత్తం, కూలీల సంఖ్య, పనిదినాల సంఖ్య, సామగ్రి ఖర్చు తదితరల వివరాలను పెయింట్‌తో నమోదు చేయాల్సి ఉంటుంది. రూ. 350తో శిలా ఫలకాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ఫలకాలతో పాటు గతంలో పంచాయతీ కార్యాలయాల వద్ద, గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసి నిరుపయోగంగా ఉన్న గోడ ఫలకాలను ఉపయోగంలోకి తీసుకురానున్నారు. వాటిపై ఏడాదిలో ఆ గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల సంఖ్య, ఖర్చు మొత్తం, కూలీల వివరాలు, పనిదినాల వివరాలను నమోదు చేయనున్నారు.


పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలు


సిద్ధంగా ఉన్న శిలా ఫలకాలు

ఏడు రికార్డుల నిర్వహణ

ఏపీవో కుమారస్వామి



క్షేత్రసహాయకులకు ఏడు రికార్డుల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. ఇప్పటి వరకు వీరు కేవలం పనుల గుర్తింపు, కూలీల సంఖ్య నమోదుకు మాత్రమే పరిమితమయ్యేవారు. ప్రస్తుతం కూలీలు, తీర్మానాలు, గ్రామసభలు, పనుల ప్రతిపాదనలు, పనుల గుర్తింపు, ఖర్చు, వేతనాల చెల్లింపులు, ఫిర్యాదులపై ఏడు రికార్డులను నిర్వహించాల్సి ఉంటుంది. వీటి పర్యవేక్షణ బాధ్యతలను ఎంపీడీవో, గ్రామ కార్యదర్శులకు అప్పగించారు. ఉన్నతాధికారులు ఉపాధిహామీ పథకం పనులను పర్యవేక్షించిన సమయంలో శిలాఫలకాలను కూడా పరిశీలించాలని సూచించారు. దీంతో మండల కేంద్రాల్లో శిలాఫలకాలను సిద్ధం చేశారు. ఇకపై గ్రామాల్లో ఉపాధి పనులు జరిగిన ప్రదేశాల్లో శిలాఫలకాలు కనిపించనున్నాయి.

ముందుకు సాగని శ్మశానవాటికల నిర్మాణం

నిధులు మంజూరైనా .. పనుల్లో జాప్యం


రాయపర్తిలో దహన సంస్కారాలకు ఉపయోగిస్తున్న చెరువు స్థలం

రాయపర్తి, న్యూస్‌టుడే: రాయపర్తి మండలంలోని పలు గ్రామాల్లో శ్మశానవాటికలు లేకపోవడంతో చనిపోయిన వారికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల స్థలాల కొరత, మరి కొన్ని చోట్ల ఉన్నా శ్మశానవాటికల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. అన్ని గ్రామాల్లో శ్మశానవాటికల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరయ్యాయి. ఒక్కో శ్మశానవాటిక నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసింది. మండలంలో 23 గ్రామాలుండగా 17 గ్రామాలకు నిధులు మంజూరయ్యాయి. సన్నూరు, పోతిరెడ్డిపల్లి, కేశవాపురం, గట్టికల్లు, మహబూబ్‌నగర్, కొత్తూరు, పెర్కవేడు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో నిధులను మంజూరు చేయలేదు. నిధులు మంజూరైన గ్రామాల్లో ఇప్పటి వరకు శ్మశానవాటికల నిర్మాణ పనులను ప్రారంభించలేదు. కేవలం కొలన్‌పల్లి, బురహాన్‌పల్లి, సూర్యతండా, గన్నారం, మొరిపిరాల గ్రామాల్లో మాత్రమే నిర్మాణ పనులను ప్రారంభించారు. శ్మశానవాటికలు లేని గ్రామాల్లో చెరువు ప్రాంతాలు, వ్యవసాయ భూములు, ఇతర ఖాళీ ప్రదేశాల్లో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. వర్షం కురిసినప్పుడు మరిన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొన్ని చోట్ల నీటి సౌకర్యం లేకపోవడంతో మృతుల సంబంధీకులు నీటి ట్యాంకుల వద్దకు వెళ్లి స్నానం చేస్తున్నారు. రూ.10 లక్షలతో శ్మశానవాటికల్లో.. మృతదేహాలను దహనం చేసేందుకు రెండు ఫ్లాట్‌ఫాంలు, రెండు స్నానపు గదులు, ఒక గది, ఒక వెయిటింగ్ హాల్‌ను నిర్మించనున్నారు. స్నానపు గదుల్లోనే మూత్రశాలలు, మరుగుదొడ్డి సౌకర్యం ఉంటుంది. శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ నిర్మించి గేట్ ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ స్థలాలు లేని గ్రామాల్లో దాతల సహకారంతో స్థలాన్ని సమకూర్చుకుంటే శ్మశానవాటికలను నిర్మించే అవకాశం ఉంది. కొన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో వీటి నిర్మాణంలో జాప్యం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉపాధిహామీ పథకం ఏపీవో ఫాతిమామేరిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా మంజూరైన గ్రామాల్లో నిర్మాణాలను వెంటనే పూర్తి చేసేలా కృషి చేస్తున్నామన్నారు. కొన్ని గ్రామాల్లో స్థలం కొరత సమస్యతో నిధులు మంజూరు కాలేదన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

పెద్దవంగర, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మార్సీ భవనంలో మంగళవారం పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సతీష్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య, విజయ్‌కుమార్, కళాధర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: స్థానిక అతిథిగృహం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద మంగళవారం కౌండిన్య సహకార పరపతి సంఘానికి చెందిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. గోపా జిల్లా ప్రధానకార్యదర్శి కుర్ర శ్రీనివాసగౌడ్ మాట్లాడారు. ప్రతి గ్రామంలో తాటి, ఈత వనాలను పెంచడానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించాలన్నారు. తాటిచెట్టుపై నుంచి పడి మరణించిన గీత కార్మికులకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఐలయ్యగౌడ్, వెంకన్నగౌడ్, యాకయ్యగౌడ్, రమేష్ గౌడ్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పీఆర్టీయూ (టీఎస్) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శులు పురుషోత్తంరెడ్డి, నాగరాజు మాట్లాడుతూ నూతన వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవరెడ్డి, సంఘం ప్రతినిధులు శ్రీధర్‌రెడ్డి, విప్లవ్‌రెడ్డి, శోభారాణి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెద్దవంగరలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొడకండ్ల,న్యూస్‌టుడే: కొడకండ్లలో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర కాలమానిని సర్పంచి విజయమ్మ, ఎంఈవో వీరేశలింగం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు వెంకటాద్రి, జిల్లా కార్యదర్శి మొయినొద్దిన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కేలు వర్తింపజేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని చేయాలని డిమాండ్ చేశారు.

పాలకుర్తి, న్యూస్‌టుడే: స్థానిక విద్యావనరుల కేంద్రంలో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ నేతలు కాలమానిని ఆవిష్కరించారు. ఎంఈవో బుస్సారి రఘూజీ, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల బాబయ్య, చిక్కుడు శ్రీనివాస్, పి.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సర్పంచి విజయమ్మ

పట్టణ అభివృద్ధికి శాయశక్తులా కృషి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఓడీఎఫ్ పట్టణాల జాబితాలో జనగామ పట్టణం ఉండటం గర్వకారణంగా ఉందని స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ప్రకటించిన ఏడు ఓడీఎఫ్ పట్టణాల్లో జనగామకు ఉండడం.. పట్టణ ప్రజలు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, అధికారుల సమష్టి కృషికి నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఈశ్వరయ్య, వైస్ ఛైర్మన్ నాగారపు వెంకట్, ఫ్లోర్ లీడర్లు ఎండీ అన్వర్, జనార్ధన్‌రెడ్డి, బొట్ల సుగుణ, శోభనబోయిన అనురాధ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

భూపాలపల్లి

తెరపై ఈనాడు

భూపాలపల్లి: ఊర్వశి- MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్
ఆనంద్ - 2 కంట్రీస్
గణపురం: లక్ష్మి శ్రీనివాస - MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్

గ్యాస్ సమాచారం

భూపాలపల్లి, న్యూస్‌టుడే: సింగరేణి సూపర్‌బజారులో గత నెల 31 తేదీ లోపు నమోదు చేసుకున్న వారికి బుధవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవా గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 1 లోపు నమోదు చేసుకున్న వారికి కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకుడు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో పింఛన్‌కు వెళ్లి వస్తూ మృతి చెందిన గంగుల రమణయ్య కుటుంబాన్ని మంగళవారం తెరాస నేత గండ్ర సత్యనారాయణరావు, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి పరామర్శించారు. అలాగే కొప్పుల గ్రామంలో వేముల్లపల్లి పాపయ్య, పిట్టల నర్సయ్య, పుచ్చ లక్ష్మి కుటుంబాలను భాజపా నేతలు పరామర్శించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, రాజిరెడ్డి, రవీందర్, మార్కండేయ, కాంగ్రెస్ నాయకులు మెతుకు తిరుపతిరెడ్డి, దుంపల రంగారెడ్డి, భాజపా నాయకులు గిద్దెమారి సురేష్, నిషిధర్‌రెడ్డి, బాబురావు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ అధ్యక్షుడిగా కృష్ణంరాజు

చెల్పూరు(గణపురం),న్యూస్‌టుడే: చెల్పూరులో వాసవీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా ఏ.కృష్ణంరాజు, ప్రధానకార్యదర్శిగా జి.వేణు, కోశాధికారిగా దిలీప్ ఎన్నికయ్యారు. వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వేణుగోపాల్, రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: కుటుంబ భారం భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై చల్లా రాజు కథనం ప్రకారం.. చిట్యాల మండలానికి చెందిన శ్రీరామ వనిత(33)తో మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన పైడికి 11 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. ఇద్దరు కుమారులు. కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏడాదిగా పనులు దొరక్క పోవడంతో ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి. కుటుంబాన్ని పోషించలేక వనిత సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎంపిక

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: వేములపల్లి నుంచి మాతరాశి శ్రీధర్, రంగాపురం నుంచి చిలుకమారి సదానందం, ఆరెపల్లి నుంచి పోలు నాగరాజులు అనే ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుందని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలే బావుల్లో నీళ్లు లేవు, ఈ తరుణంలో 24 గంటల విద్యుత్తు ఇచ్చి ఉపయోగం ఏమిటన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించకుండా కరెంటు పేరుతో కుట్రలు పన్నుతున్నారన్నారు. గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాల్సిన స్పీకర్ పల్లె నిద్రల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోల్నేని రాజేశ్వర్‌రావు, నాయకులు శివాజీ, గోపాల్‌రావు, ముడుపు రవి, దేవునూరి కుమారస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట.. సమస్యల మయం

అధ్వానంగా అంతర్గత రోడ్లు ● అభివృద్ధిని విస్మరించిన పాలకులు



శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనం

జగ్గయ్యపేట(రేగొండ), న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రేగొండ మండలంలోని జగ్గయ్యపేట గ్రామం సకల సమస్యలకు నిలయంగా మారింది. గ్రామంలో చెప్పుకోదగిన అభివృద్ధి పని కనీసం ఒక్కటి కూడా లేదు. అంతర్గత రోడ్లు, మురుగు కాల్వలు లేవు. తాగునీటి సరఫరా అంతంత మాత్రమే. పాఠశాలల్లో సరిపడా గదులు లేవు.

సీసీ రోడ్లకు నోచుకోని కాలనీలు

గ్రామంలో 9 కాలనీలు ఉన్నాయి. దేనికి పూర్తిస్థాయిలో సీసీరోడ్డు లేదు. ఒక్క కాలనీకి సుమారు 70 మీటర్ల దూరం వరకు చక్కటి సీసీరోడ్డు వేశారు. మిగతా కాలనీల్లో లేకపోవడంతో వర్షాకాలంలో అధ్వానంగా మారుతున్నాయి. బురదమయంగా మారి నడవలేని దుస్థితి ఉంటుంది. మురుగు కాలువలంటే తెలియని దుస్థితి. మురుగు వీధుల్లో పారుతుంది. ఉన్న డ్రైనేజీలో పడిన చెత్తాచెదారం తొలగించకపోవటంతో పూడుకుపోయింది. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఇళ్లకు తాగునీరు సరఫరా అంతంత మాత్రమే. నాలుగు బావులు, మూడు బోర్లు ఉండగా ఒక్కటే వాటర్ ట్యాంకు ఉంది. అన్ని కాలనీలకు ట్యాంక్‌తో నీటిని సరఫరా చేయటం వీలుకావడం లేదు. కేవలం రెండు కాలనీలకే ట్యాంక్‌తో సరఫరా చేస్తున్నారు. మిగిలిన కాలనీలకు నేరుగా బోర్ల నుంచే సరఫరా చేస్తున్నారు. విద్యుత్తు సరఫరా లేకపోతే ఆ రోజు గ్రామానికి తాగు నీటి సరఫరా ఉండదు.

మరమ్మతులకు నోచుకోని కుంటలు

వ్యవసాయ భూములకు కుంటలే పెద్ద దిక్కు. గ్రామంలో 11 కుంటలు ఉన్నాయి. వీటిల్లో మిషన్‌కాకతీయ కింద కేవలం మూడు కుంటలకే మరమ్మతులు చేశారు. మిగిలిన కుంటలకు కూడా నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేస్తే సాగుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులు చెబుతున్నారు.

శిథిలావస్థలో ఆలయాలు

హనుమాన్, పోచమ్మ ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవటంతో ఉన్న రెండు ఆలయాలు కూడా మరమ్మతులకు నోచుకోవటం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు.

జనాభా: 2996
ఓటర్లు:1947
అంగన్‌వాడీ కేంద్రాలు -4:
చేతి పంపులు 32:
పనిచేయనివి ll
కుంటలు ll:
వ్యవసాయ భూములు: 1956 ఎకరాలు
మరుగుదొడ్లు మంజూరైనవి488..
పూర్తి అయినవి 240

గదుల కొరత

గ్రామంలో మూడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో ఉన్నత పాఠశాల సక్సెస్ పాఠశాల కావటంతో ఆరు నుంచి పది వరకు తెలుగు,ఆంగ్ల మీడియం తరగతులు నిర్వహిస్తున్నారు. సరిపడా తరగతి గదులు లేవు. అదే బాటలో అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. నాలుగు కేంద్రాలు ఉండగా ఒక్క దానికి శాశ్వత భవనం లేదు. అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. గ్రామ పంచాయతీ భవనం కూడా శిథిలావస్థకు చేరుకుంది.


చెత్తాచెదారంతో నిండిపోయిన మురుగు కాలువ


రామగుండాలపల్లిలోని మట్టిరోడ్డు


గుంతలుగా మారిన అంతర్గత రోడ్

కేలండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

శాయంపేట, న్యూస్‌టుడే: కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శాయంపేటలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం కేలండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేస్తామని ఆశలు చూపిన ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ పథకం పేరిట అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పీఏసీఎస్ ఛైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, నాయకులు రాంశెట్టి లక్ష్మారెడ్డి, దుంపల రంగారెడ్డి, మారపెల్లి నందం, వినుకొండ శ్రీనివాస్, దైనంపెల్లి హరీష్, కుతాటి రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గణపురం: పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పి.సతీష్ నేతృత్వంలో మంగళవారం కేలండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో హరిప్రసాద్, మంజుల, సుదర్శన్, అర్జున్, నరసింహాచారి, శ్రీనివాసరెడ్డి, రాజేందర్, శ్యాం, శ్రీధర్‌బాబు తదితరులున్నారు.

బాగా చదువుకోవాలి


ఎంఈవో రవీందర్‌రావు


విద్యార్థులకు పుస్తకాలు ప్రదానం చేస్తున్న ఎంఈవో

రేగొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు బాగా చదువుకొని.. పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఎంఈవో పి.రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విశ్రాంతి ఉపాధ్యాయుడు సూర రాములు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈవోతో పాటు తెరాస మండల అధ్యక్షులు మోడెం ఉమేశ్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం చదవాలన్నారు. రోజూ ఎనిమిది గంటల పాటు ఇష్టంతో చదివితే పదికి పది పాయింట్లు సాధించటం పెద్ద కష్టం కాదన్నారు. అనంతరం 50 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరికృష్ణ, ఉపాధ్యాయులు అంజయ్య, భద్రయ్య, అనిల్, మిత్రాదేవి, వసీం సుల్తానా, అనసూర్య, పద్మ, మహిపాల్, కోటేశ్వర్, సందీప్, విశ్రాంతి ఉపాధ్యాయుడు రాజకొంరయ్య పాల్గొన్నారు.

ఎరుకల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

శాయంపేట, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రదేశ్ మండల ఎరుకల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాయంపేటలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో రూరల్ జిల్లా ఇన్‌ఛార్జులు రాయపూరి రాజు, పల్లకొండ కుమార్, స్వామి పాల్గొని కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మేరుగుత్తి కర్ణాకర్, ప్రధాన కార్యదర్శిగా మానుపాటి భిక్షపతి, ఉపాధ్యక్షులుగా అంబాల చిన్న మల్లయ్య, ఎల్లా స్వామి, సారయ్య, మహేందర్, కార్యదర్శులుగా పాలకుర్తి శ్రీనివాస్, అంబాల సారయ్య, సురేందర్, పులిచేరు నరేందర్, కోశాధికారిగా పాలకుర్తి తిరుపతి, సలహాదారులుగా పాలకుర్తి సమ్మయ్య, చిన్న సమ్మయ్య, అంబాల సమ్మయ్య, పాలకుర్తి తిరుపతి, కమిటీ సభ్యులుగా పాలకుర్తి సాంబయ్య, శ్రీనివాస్, సందీప్, అనిల్‌ను ఎనుకున్నట్లు తెలిపారు.


నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

భూపాలపల్లి

నేడు స్పీకర్ రాక

రేగొండ, న్యూస్‌టుడే: రేగొండ మండలానికి బుధవారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి వస్తున్నట్లు తెరాస మండల అధ్యక్షులు మోడెం ఉమేశ్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో నిర్మించిన సహకార సొసైటీ కార్యాలయం, ఐకేపీ కార్యాలయ భవనాలకు ప్రారంభిస్తారని చెప్పారు. కొడవటంచలో జరిగిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు.

లబ్ధిదారుల ఆందోళన

చిట్యాల, న్యూస్‌టుడే: జూకల్ గ్రామానికి చెందిన గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన 130 మందికి 1999లో అప్పటి ప్రభుత్వం పక్కా ఇళ్ల కోసం 7 ఎకరాల 10 గుంటల భూమిని పంపిణీ చేసింది. ఈ భూమిలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టాని చదును చేస్తున్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ లబ్ధిదారులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పసరకొండ మహేందర్, మండల కార్యదర్శి వేమునూరి సదానందం, బోట్ల ఎలిశ, లబ్ధిదారులు ముడతనపల్లి భద్రమ్మ, సరోజన, శెట్టి విజయ, పోశంపల్లి సుగుణ, ముప్కె బొందమ్మ తదితరులు పాల్గొన్నారు.

చల్లగరిగలో...

చల్లగరిగలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు అడ్డుకున్నారు. గ్రామ శివారులో 108 మందికి గతంలో ప్రభుత్వం పట్టాలు అందించింది. అందులో నిర్మాణాలు ప్రారంభించగా.. మంగళవారం పట్టాదారులు అడ్డు కున్నారు. కార్యక్రమంలో రాజయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

సెల్ టవరెక్కిన వ్యక్తి

టేకుమట్ల, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓ వ్యక్తి సోమవారం అర్ధరాత్రి సెల్ టవర్ ఎక్కి నిద్రించాడు. ఈ సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మేకల సంపత్, తూర్పాటి పైడి కలిసి సోమవారం రాత్రి మద్యం తాగారు. ఇద్దరు సెల్‌టవర్ వద్దకు వెళ్లారు. సంపత్‌ను టవర్ ఎక్కమని చెప్పి పైడి ఇంటికి వెళ్లాడు. దీంతో ఆయన టవరెక్కి పడుకున్నాడు. మంగళవారం ఉదయం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి.. సంపత్‌ను దింపారు. అనంతరం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

మంచినీటి పైప్‌లైను లీకేజీ



శాయంపేట ప్రభుత్వ బాలికల పాఠశాల వెనుకాల తాగునీటి పైప్‌లైను లీకైంది. నీరు వృథాగా పోతుంది. లీకేజీ వల్ల నీరు కలుషితమయ్యే పరిస్థితి ఉందని, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, శాయంపేట

డైనందినిల ఆవిష్కరణ



డైరీలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

టేకుమట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం టేకుమట్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయూ డైరీ, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాన్ని మండల విద్యాశాఖాధికారి ఉప్పు సదాశివరావు మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, మండలాధ్యక్షుడు బుచ్చిరాములు, వేణుగోపాల్, గణేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

6న మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

భూపాలపల్లి టౌన్, న్యూస్‌టుడే: భూపాలపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లుగా ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ నెల 5 లోగా అందజేయాలని ఆదేశించారు. సభకు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

మండల కమిటీ ఎన్నిక

చిట్యాల, న్యూస్‌టుడే: భారతీయ కిసాన్ సంఘ్ చిట్యాల మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా ఉధ్యక్షుడు పున్నం రాజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షుడిగా ఎలేటి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బొమ్మ శరత్, కార్యదర్శిగా కంచర్ల కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా నర్ర కోటేశ్వర్‌రావు, యువ ప్రముఖ్‌గా రాయిని శ్రీనివాస్, సేంద్రియ వ్యవసాయ ప్రముఖ్‌గా బిల్ల సత్యనారాయణరెడ్డిను ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు.

నాణ్యమైన పనిముట్లు, రక్షణ పరికరాలు ఇవ్వాలి

కోల్‌బెల్ట్, న్యూస్‌టుడే: భూపాలపల్లి సింగరేణి ఏరియాలో పనిచేసే కార్మికులకు యాజమాన్యం నాణ్యమైన పనిముట్లు, రక్షణ పరికరాలు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి కోరారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని పలు బొగ్గు గనులను సందర్శించి కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఓసీపీ గనిలో కంప్యూటర్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇన్, ఔట్ మస్టర్లు ఆలస్యంగా వేస్తున్నారని, కార్మికులకు చాలా సమయం వృథా అవుతుందన్నారు. జేఎస్‌సీ కంపెనీకి చెందిన బూట్లు నాణ్యతగా లేనందున 2 ఏళ్లకే చినిగిపోయాయని, నాణ్యమైనవి అందించాలన్నారు. చలికి తట్టుకునే విధంగా రాత్రివేళల్లో క్యాంటీన్ తెరిపించి టీ ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎస్‌కె.హుస్సేన్, రాజయ్య, శంకర్, రఫీ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల దీక్షలు

భూపాలపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం కేసీఆర్ అఖిలపక్ష కమిటీని దిల్లీకి పంపించాలనే డిమాండ్‌తో మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపవాస దీక్ష చేపట్టారు. ఎన్నికలకు ముందు మాదిగలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని జిల్లా నాయకుడు రేణుకుంట్ల కొంరయ్య విమర్శించారు. దీక్షలో నోముల శ్రీనివాస్, సుమన్, రవి, చందర్, సత్యనారాయణ, అశోక్, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మొగిలి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లి పట్టణ డీసీఎం, టాటాఏస్ వాహన ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా భూక్య మొగిలిని మంగళవారం సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చిప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా మేదరి రఘుపతి, కార్యదర్శిగా భూక్య సమ్మయ్య, కోశాధికారిగా తనుకు ధనుంజయ్య, కార్యవర్గ సభ్యులుగా కట్టస్వామి, సురేష్, మల్లేష్, శ్రీనివాస్‌లను నియమించినట్లు అధ్యక్షుడు తెలిపారు.

గోడ పత్రికల ఆవిష్కరణ

భూపాలపల్లి , న్యూస్‌టుడే: భూపాలపల్లిలోని ఏఐటీయూసీ బ్రాంచి కార్యాలయంలో ఈ నెల 6,7 తేదీలలో కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించే ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమావేశాలకు సంబంధించిన గోడపత్రికలను మంగళవారం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, అజయ్, సతీష్, సుమన్, నితిన్, తిరుపతి, శేఖర్, సుమన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌కు పంచాయతీ పన్నులకు లింక్

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఆసరా పింఛన్‌లకు ఇంటి, నల్లా పన్నులకు లింక్ పెడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం వసూళ్లు చేపట్టారు. గత రెండు రోజులుగా శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో డిసెంబరులో ఇవ్వాల్సిన ఆసరా పింఛన్లు ఇస్తున్నారు. పన్నులు పేరుకుపోవడంతో సిబ్బంది పింఛన్‌దారుల నుంచి వసూళ్లు మొదలు పెట్టారు. పోస్టాఫీసుకు చెందిన సిబ్బంది.. పింఛన్ ఇవ్వగానే పక్కనే కూర్చున్న పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ ఇంటి, నల్లా పన్నుల బిల్లులకు సంబంధించి రశీదులు చేతులో పెడుతున్నారు. దీంతో పింఛన్‌దారులు ఇదేక్కడి న్యాయమంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేయాల్సిన సిబ్బంది పింఛన్‌ల నుంచి కోత విధించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కార్యదర్శి మధుసూదన్‌ను వివరణ కోరగా.. పన్నులు పేరుకుపోవడంతో పింఛన్‌దారులను అడిగి రూ.200 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నామన్నారు.



ఇంటి పన్ను రశీదులను చూపిస్తున్న మహిళ



పన్నులు వసూలు చేస్తున్న కార్యదర్శి మధుసూదన్

వర్ధన్నపేట

గ్యాస్ సరఫరా

భీమారం, న్యూస్‌టుడే: భీమారం ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో మంగళవారం బుక్ చేసుకున్న వారికి జనవరి 8లోగా సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0870-2564090 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

నేడు విద్యార్థినులకు కిట్ల పంపిణీ

పర్వతగిరి, న్యూస్‌టుడే: పర్వతగిరి కస్తూర్బా విద్యాలయంలో నేడు విద్యార్థినులకు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పరిశుభ్రత కిట్లను పంపిణీ చేయనున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీదేవి తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు.

వరి సాగుకే అన్నదాత మొగ్గు

ఐనవోలు, న్యూస్‌టుడే: వ్యవసాయాధికారులు ఆరుతడి పంటలు సాగు చేయాలని చెబుతున్నప్పటికీ, రైతులు వరి సాగుకే ఆసక్తి చూపుతున్నారు. బోరు బావులు, ఇతర వనరుల ఆధారంగా నార్లు పోసిన రైతులు ప్రస్తుతం నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. గతంలో ఆరుతడి పంటలు సాగు చేసినప్పటికీ, మంచి దిగుబడులు రాకపోవడంతో పాటు కూలీల సమస్య, కోతుల బెడద, తదితర కారణాలతో 90 శాతానికి పైగా రైతులు వరి సాగుకే మొగ్గు చూపుతున్నారు. ఖరీఫ్‌లో వరి, పత్తి పంటలకు దోమ పోటు, గులాబీ పురుగు ఆశించడంతో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో పూర్తిగా నష్టపోయిన రైతులంతా ప్రస్తుత రబీ సాగుపై ఆశలు పెంచుకుంటున్నారు. ఐనవోలు మండలంలోని 16 గ్రామాల్లో వెంకటాపురం, నందనం, కొండపర్తి గ్రామాలు మినహా అన్ని గ్రామాల చెరువుల్లోకి దేవాదుల నీరు చేరింది. దీంతో సమీప బావులు, బోర్లలోనూ భూగర్భ జల మట్టాలు పెరిగాయి. ఇప్పుడు ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరా సైతం చేస్తుండడంతో రైతులు వరిసాగు చేపట్టేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే ప్రస్తుతం నీటి కొరత లేకపోయినప్పటకీ, ఎండలు పెరిగితే సాగు మధ్యలో నీటి ఎద్దడి తలెత్తి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు.


ఐనవోలులో నాట్లు వేస్తున్న మహిళలు

వరి పైనే ఆశలన్నీ..

ఒరంగంటి రాములు, రైతు



ఖరీఫ్‌లో దోమపోటుతో వరి తీవ్రంగా నష్టపోయింది. ఆరుతడి పంటలు సాగు చేద్దామంటే కోతుల బెడద తీవ్రంగా ఉంది. దీంతో వరి సాగు చేస్తున్నా. ప్రస్తుతం నీటి సమస్య లేదు. వరి సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, తెగుళ్లు సోకకుండా చూసుకుందామనుకుంటున్నా.

నీరు పుష్కలం

కోల సమ్మయ్య, రైతు



వ్యవసాయాధికారులు ఆరుతడి పంటలు సాగు చేయాలని చెబుతున్నారు. కానీ కూలీల కొరత తీవ్రంగా ఉంది. ప్రస్తుతం చెరువులో నీరు పుష్కలంగా ఉంది. మా కుటుంబసభ్యులంతా కలిసి పనులు చేసుకోగలం. బోరుబావి ఉండడంతో వరిసాగు చేస్తున్నాం.

ప్రత్యేక దృష్టి సారించాలి

రవీందర్, వ్యవసాయాధికారి, ఐనవోలు

పంటల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి. నీరు వసతి ఉంటే వరిసాగుకు వచ్చిన ఇబ్బందేమీ లేదు. తెగుళ్లు సోకకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల ఉపయోగాలకంటే నష్టాలే ఎక్కువ. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే, మంచి దిగుబడులు సాధించవచ్చు.

నగదు యంత్రం ప్రారంభం


మహిళతో ఏటీఎంను ప్రారంభింపజేస్తున్న ఛైర్మన్ నరసిరెడ్డి

మండిబజార్ (మట్టెవాడ), న్యూస్‌టుడే: ఖాతాదారులకు సులభమైన బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) ఛైర్మన్ వి.నరసిరెడ్డి చెప్పారు. వరంగల్ మండిబజార్‌లోని బ్యాంక్ శాఖలో ఏర్పాటుచేసిన నగదు యంత్రం (ఏటీఎం)ను మంగళవారం ఖాతాదారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాతాదారుల సమావేశంలో మాట్లాడారు. మొట్టమొదటిసారిగా మండిబజార్‌లోని శాఖలో ఏటీఎంను ఏర్పాటుచేశామన్నారు. దీని పనితీరు ఆధారంగా ఇతర ప్రాంతాల్లోని బ్యాంకు శాఖల్లో వందకు పైగా మినీ ఏటీఎంలను అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మడికొండ, న్యూస్‌టుడే: కాజీపేట మండలం కడిపికొండలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐ ఎల్.రమేశ్‌కుమార్ కథనం ప్రకారం.. హన్మకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన తొమ్మిది వ్యక్తులు కాజీపేట మండలం కడిపికొండలో పేకాట ఆడుతున్నారు. పక్కా సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి రూ.75,670 నగదు, తొమ్మిది సెల్‌ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న చందుపట్ల సురేశ్, ముష్క వినయ్‌రెడ్డి, సురవరం నరసింహారెడ్డి, సమరతి లక్ష్మణాచారి, కొమ్మ కృష్ణ, బోనాల ప్రభాకర్, సతరసి సుధాకర్, గొట్టిముక్కల రమణారెడ్డి, జాటోతు విజయ్ నాయక్‌లను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. దాడుల్లో మడికొండ సీఐ సంతోశ్, సిబ్బంది పాల్గొన్నారు.


పేకాట శిబిరంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

రైతులకు భరోసా!

పండ్ల సాగుకు, పాడి రైతులకు రాయితీ రుణాలు

పర్వతగిరి, న్యూస్‌టుడే: నీటి సౌకర్యం లేక వర్షాధార పంటలు సాగుచేస్తున్న రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం రాయితీపై రుణాలను అందజేసి భరోసాగా నిలవనుంది. పాడి, పండ్ల తోటల సాగు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం(ఆర్‌ఏడీ) కింద పర్వతగిరి మండలంలోని తురుకల సోమారం గ్రామం ఎంపికైంది. ఈ గ్రామంలో లబ్ధిదారులను సంఘంగా ఏర్పాటు చేసి పాడి పశువుల కొనుగోలుతో పాటు పండ్ల తోటల సాగుకు అన్నదాతలకు రాయితీ రుణాలు అందజేయనున్నారు. ఈ పథకం చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగకరమని వ్యవసాయాధికారులు చెబుతునానరు. పాడి పశువులను 50శాతం రాయితీపై ఒక యూనిట్ (రెండు పాడిపశువులు), ఒక హెక్టార్‌ను ఒక యూనిట్ చొప్పున పంట్ల తోటలకు రూ.25వేల రాయితీ అందజేయనున్నారు. గ్రామసభ ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక చేయనున్నారు. గ్రామానికి 32 యూనిట్ల పాడి పశువులకు రూ.11.20 లక్షలు, 12 యూనిట్ల పండ్ల తోటలకు రూ.3లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ నిర్వహించనున్నారు. ఎంపికైన లబ్ధిదారులతో అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇలా ఎన్నికైన అధ్యక్షుడు, మండల వ్యవసాయ శాఖాధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా బ్యాంకు ఖాతా తెరుస్తారు. ముందుగా ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఉమ్మడి ఖాతాలో జమ చేస్తారు. అనంతరం వాటితో లబ్ధిదారులకు పాడి పశువులను కొనుగోలు చేసి ఇచ్చారు. పండ్ల తోటలు సాగు చేస్తున్న రైతులు కానీ, సాగు చేయబోయే రైతులను ఈ పథకం కింద లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు. గ్రామానికి వచ్చిన 12 యూనిట్లకు ఎంపిక చేసిన రైతులకు రూ.25వేల చొప్పున రాయితీలు అందజేస్తారు. పంట్ల తోటలు సాగు చేపడుతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ కొంత ఆసరాగా నిలుస్తుంది.

గ్రామ సభల ద్వారా ఎంపిక:

ఉషాదయాళ్, జేడీఏ



ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ఆర్‌ఏడీ పథకంలో లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేస్తాం. ఈ పథకానికి రైతులంతా అర్హులే. ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యం ఇస్తాం. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలి.

శ్వేతార్కలో చిత్రాన్నపూజ

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: కాజీపేట విష్ణుపురిలోని స్వయంభూ శ్వేతార్క మూల గణపతి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో చిత్రాన్నపూజను నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు ఐనవోలు అనంత మల్లయ్య సిద్ధాంతి భక్తులు తీసుకువచ్చిన 2,865 కిలోల పులిహోరను స్వామి ఎదుట ఉంచి ప్రత్యేక పూజలు చేపట్టారు. అన్నపూర్ణదేవి కరుణ కటాక్షాలు ప్రజలపై ఉండాలని అకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాజీపేట పట్టణ ప్రాంతం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలొచ్చి పూజల్లో పాల్గొన్నారు.


చిత్రాన్నపూజ నిర్వహిస్తున్న అర్చకులు

బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

నయీంనగర్, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెరాస ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. నగరంలో 44వ డివిజన్ ఉప ఎన్నిక సందర్భంగా మంగళవారం కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్‌రావు, సిరంగి సునిల్‌కుమార్ అధ్వర్యంలో ప్రేమ్‌నగర్‌కాలనీ, శ్రీనగర్‌కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ దివంగత కార్పొరేటర్ అనిశెట్టి మురళి డివిజన్‌లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలతో పాటు అర్హులైన వారందరికీ పింఛన్లు అందించేందుకు కృషి చేశారన్నారు. తెరాస ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందజేస్తున్న క్రమంలో స్వార్థపరుల చేతుల్లో హత్యకు గురయ్యారన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం తెరాస అభ్యర్థి అనిశెట్టి సరితను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వికలాంగ సంస్థ ఛైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ హైదరాభాద్ తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. రాష్ట్ర మహిళా ఆర్థికాభివృద్ధి ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, కూడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ.అజీజ్‌ఖాన్, నగర పాలక సంస్థ కార్పొరేటర్లు దాస్యం విజయ్‌భాస్కర్, వీరగంటి రవీందర్, తాడిశెట్టి విద్యాసాగర్, డివిజన్ ఇన్‌ఛార్జి సతీశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 44వ డివిజన్ శ్రీనగర్‌కాలనీ, ప్రేమ్‌నగర్ కాలనీలకు చెందిన సుమారు 100 మంది ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ సమక్షంలో తెరాసలో చేరారు.


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, తెరాస నాయకులు

వర్ధన్నపేట

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

అన్నారం షరీఫ్, రావూర్(పర్వతగిరి), న్యూస్‌టుడే: పశువులకు ఇస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి పశువైద్యాధికారి డాక్టర్ నరేశ్ సూచించారు. అన్నారం షరీఫ్, రావూర్ గ్రామాల్లో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. సర్పంచులు పద్మ, విజయ్, ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

వామ్మో! కోతులు



వరంగల్ మండలం పైడిపల్లిలో కోతులు నానా భీభత్సం సృష్టిస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇళ్లలోకి వచ్చి ఆహారపదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. కోతుల భయంతో ఉదయం వేళల్లో కూడా తలుపులు మూసే ఉంచాల్సి వస్తుంది. సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించిన చర్యలు లేవు.

- రాజు, పైడిపల్లి

సమాధానం: కోతుల సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడుతాం.

- వీర భిక్షపతి, ఒకటో డివిజన్ కార్పొరేటర్

మీరూ స్పందించండి..!

భీమారం, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో వేర్వేరు ప్రాంతాల సమస్య చిత్రాలను పలువురు పాఠకులు వాట్సాప్ రూపంలో 'ఈనాడు'కు పంపించారు. వచ్చిన చిత్రాలను పరిశీలించి ఇక్కడ ప్రచురిస్తున్నాం. మీ ప్రాంతాల్లోనూ ఈ విధమైన సమస్యలతో బాధ పడుతున్నారా? సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదా? ఇంకెందుకు ఆలస్యం? వెంటనే స్పందించండి? సమస్యను తెలియజేసేలా తీసిన చిత్రాన్ని వాట్సాప్ ద్వారా ఈక్రింది నంబర్లకు పంపించండి. మీ పేరు, చిరునామా తప్పక రాయండి.

భీమారం : 99492 87150

మడికొండ: 98857 00583

హసన్‌పర్తి: 80083 48454

కుక్కల బెడద



హసన్‌పర్తి మండలం భీమారం సదానంద కాలనీలో కుక్కలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పలువురిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కుక్కల భయంతో ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే జనం భయపడుతున్నారు. పలుమార్లు సమస్యను వరంగల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

- నాగేశ్వర్‌రావు, భీమారం

సమాధానం: కుక్కల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం.

- జక్కుల వెంకటేశ్వర్లు, 57వ డివిజన్ కార్పొరేటర్

చెత్తను తొలగించరూ?



హసన్‌పర్తి మండలం భీమారంలో పలుచోట్ల చెత్త కుండీలు చెత్తతో నిండిపోయాయి. అయినా కార్పొరేషన్ సానిటేషన్ సిబ్బంది స్పందించటం లేదు. వారం రోజులుగా చెత్త కుండీలను శుభ్రం చేయకపోవటంతో దుర్వాసన వస్తుంది. సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు లేవు.

- శ్రావణి, భీమారం

సమాధానం: కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసి చెత్త కుండీలను శుభ్రం చేయిస్తాం.

- కుమారస్వామి, సానిటరీ ఇన్‌స్పెక్టర్

కాల్వ నిర్మించాలి



హసన్‌పర్తి మండలం చింతగట్టులో అనేక చోట్ల కాల్వల జాడే లేదు. మురుగు రోడ్డు మీదే పారుతుండటంతో పారిశుద్ధ్యం సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పందులు, దోమల బెడద అధికమైంది. కాల్వ నిర్మాణం పనులు చేపట్టి, సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు.

- శ్రీను, చింతగట్టు

సమాధానం: కాల్వ పనుల కోసం వరంగల్ కార్పొరేషన్ అధికారులకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే సమస్య తీరుతుంది.

- కాయిత.సర్వోత్తంరెడ్డి, 55వ డివిజన్ కార్పొరేటర్

ఆకేరు వాగు పరిశీలన

నందనం(ఐనవోలు), న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నేపథ్యంలో నందనంలోని ఆకేరు వాగును మంగళవారం వరంగల్ అర్బన్ జిల్లా ఆర్డీవో వెంకారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే రెవన్యూ అధికారులు తరుచూ తనిఖీలు చేపట్టి, అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇటీవలే గ్రామస్థుల ఫిర్యాదు మేరకు ఆకేరు వాగును తనిఖీ చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

కళాజాత ప్రదర్శన

కొండపర్తి(ఐనవోలు), న్యూస్‌టుడే: గుడుంబాకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై అశోక్‌కుమార్ సూచించారు. కొండపర్తిలో మంగళవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ గుడుంబా పచ్చని జీవితాల్లో చిచ్చు పెడుతుందన్నారు. మత్తుకు బానిసలైతే జీవితం నాశమైనట్లేనని అన్నారు. మూఢ నమ్మకాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. జాగృతి కళాబృందం సభ్యులు ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

భీమారం, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బాలవికాస సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ అన్నమేరీ అన్నారు. హసన్‌పర్తి మండలం జయగిరిలో బాల వికాస సంస్థ ఆదర్శ గ్రామ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం బాలవికాస ప్రతినిధులు, స్థానికులు కలిసి స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఎస్సీ కాలనీలో రోడ్లను శుభ్రం చేశారు. ఆదర్శ గ్రామ కమిటీ నాయకులు గడ్డం రాజమౌళి, శోభ, జ్యోతి, రమాదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలి

ఐనవోలు, న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని పర్వతగిరి మండలం ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి సదానందం అన్నారు. ఏనుగల్లులో మంగళవారం పంచాయతీ అధికారులతో పాటు ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు ఇంటింటా తిరిగి ప్రజలకు మరుగదొడ్ల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సదానందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. పలువురు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

భీమారం, న్యూస్‌టుడే: హన్మకొండ వడ్డేపల్లిలోని పింగిలి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దేవన్నపేట, కోమటిపల్లిల్లో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం కొనసాగుతుంది. దేవన్నపేటలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, కోమటిపల్లిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జూలపల్లి గీత, గంగారపు రమేశ్, అధ్యాపకులు నాగేశ్వర్, మొగిలి, వలంటీర్లు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

కడిపికొండ(కాజీపేట రూరల్), న్యూస్‌టుడే: తాడి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలపాలైన ఘటన కడిపికొండలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. కడిపికొండకు చెందిన రంగు మల్లయ్య రోజువారిలాగే కల్లు గీసేందుకు తాటివనానికి వెళ్లారు. చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

అవగాహన సదస్సు

నల్లబెల్లి(వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఎన్ఐపీహెచ్ఎం శాస్త్రవేత్త నర్సిరెడ్డి అన్నారు. నల్లబెల్లిలో మంగళవారం వరి నారుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి, ఆత్మ డైరెక్టర్ మార్గం భిక్షపతి మాట్లాడుతూ వరి నారుకు తెగుళ్లు సోకకుండా రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రైతులకు పలు రకాల ఎరువులను ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచి సంపత్, రాంచందర్, ఏఈవో సలాఉద్దీన్, రైతులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం


పర్వతగిరి, న్యూస్‌టుడే: పర్వతగిరి మండలం కల్లెడలో నేడు స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగిలి యాకయ్య, మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీకాంత్‌లు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డాక్టర్ విశ్వనాథరావుకు నివాళి

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: కిట్స్ వరంగల్ ఇంజినీరింగ్ కళాశాల గవర్నింగ్ బాడీ మెంబర్, ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ మెంబర్ డాక్టర్ వి.విశ్వనాథరావు అమెరికాలో మృతిచెందిన విషయం తెలిసిందే. కళాశాలలో మంగళవారం కిట్స్ వరంగల్ ఏకశిల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పి.గంగారెడ్డి, వైస్ ప్రసిడెంట్ డాక్టర్ మూర్తిరాజు, తదితరులు నివాళులు అర్పించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వై.మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులు కె.మోహన్‌రావు, కిట్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, ట్రెజరర్ పి.నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.సాయిరెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు

ఐనవోలు, న్యూస్‌టుడే: లక్షలాదిగా భక్తులు తరలి వచ్చే ఐనవోలు మల్లికార్జునస్వామి జారతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు మామునూర్ ఏసీపీ శోభన్‌కుమార్ అన్నారు. త్వరలో జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం ఆయన స్థానికంగా పర్యటించారు. భక్తులు వచ్చే ప్రాంతాలు, క్యూలైన్ల ఏర్పాటు, సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించారు. జాతరలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా చూస్తామన్నారు. నిఘా నేత్రాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతామన్నారు. ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, సీఐ శ్రీధర్‌రావు, ఎస్సై అశోక్‌కుమార్, సర్పంచి పల్లకొండ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ఆవరణలో పరిశీలిస్తున్న ఏసీపీ శోభన్‌కుమార్

ఆశ కార్యకర్తల సమావేశం

ఐనవోలు, న్యూస్‌టుడే: వాధ్యుల విషయంలో ప్రజలను అప్రమత్తం చేయడంలో ఆశ కార్యకర్తలు కీలకమని ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ ముందుగా నూతన సంవత్సర సందర్భంగా కేక్ కోశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వ్యాధులకు గురికాకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సర్పంచి పల్లకొండ సురేశ్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రజిత, పీహెచ్ఎన్ స్వరూపరాణి, హెచ్ఈవో రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

భీమారం, న్యూస్‌టుడే: పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన 2018 కాలమానిని, దైనందినిని హసన్‌పర్తిలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం అధికారులు, ఉపాధ్యాయ సంఘం నేతలు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమారాణి, ఎంఈవో రవీందర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీఆర్ రాజు, మండల అధ్యక్షుడు సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి విజేందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు ప్రేమానందరెడ్డి, సుధాకర్, కుమార్, ఓదెలు పాల్గొన్నారు.